




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 180, పేజీలు : 12 వెల : 8.00










న్యూఢిల్లీలోని భారత మండపంవద్ద శనివారం అఖిలభారతీయ శిక్షా సమాగమం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోదీ

# ఇక రహదారుల విస్తరణ

≫విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సివుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులను చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయాంలో మందకొడిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్ల మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు.. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టివిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరశాఖలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు, రాజమండ్రి – రంపచోడవరం– కొయ్యూరు,–అరకు– బొడారా– విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ఠ తదితరశాఖలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, బీటీటీ(టోల్–నిర్వాహణ–బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీటీటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలోమీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటీ వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్ల మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరం శాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.



శనివారం మేఘాలయ అసెంబ్లీలో నిర్వహించిన కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ 20వ వార్షిక సదస్సుకు హాజరైన స్పీకర్ ఓంబిర్లా, తదితరులు

# ఉగ్ర గోదారి

≫ తమ్మిలేరు, కొండేపూడి, జీడిగుప్ప, శ్రీరామగిరి, ఒడ్డుగూడెం గ్రామంతో పాటు శబరి నది ఒడ్డును ఆనుకొని ఉన్న పత్తిపాక, చింతరేవుపల్లి, చొప్పల్లి, రామవరం, సోమల గూడెం తృప్తివారిగూడెం, గుండువారిగూడెం గ్రామాల్లో దాదాపు ఇండ్లన్నీ నీటమునిగాయి. వి.ఆర్.పురం మండల కేంద్రంలో కొంతమేర వరద చుట్టుముట్టగా ఒడ్డుగూడెం పూర్తిగా మునిగిపోయింది. దాంతో ప్రజలు కొండలపై, గుట్టలపై తలదాచుకుంటున్నారు. వర్షం లేకపోవటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ఇక కూనవరం మండలంలో శబరికూనగూడెం, కూనవరం, కొనరాజుపేట, బోజ్జరాయిగూడెం గ్రామాలు నీటమునిగాయి. ఎటపాక మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ఇళ్లు నీటమునగా గోదావరి మరింత పెరిగితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం. చింతూరు మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు నీటమునగాయి. మండలంలోని ఎజీ కోడేరు, కుమ్మూరు, మల్లేతోట తదితర గ్రామాల్లో చాలా ఇళ్లు నీటమునగా అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఒక వైపు పోలవరం కారణంగా బ్యాక్‌వాటర్, మరో వైపు గోదావరి, శబరి నదులు ఉగ్రరూపంతో వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా వందలాది ఇళ్లు నీటమునిగాయి. దాదాపు 11 రోజులుగా వరద ఉధృతి రెండు నదుల్లో కొనసాగుతుండగా భద్రాచలంవద్ద గోదావరి 56 అడుగులు, చింతూరు వద్ద శబరినది 42 అడుగులు దాటటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అనేక గ్రామాల్లో ప్రజలు నిత్యవసర సరుకులు, కూరగాయలు దొరికే పరిస్థితి లేక అల్లాడుతున్నారు. కొన్ని గ్రామాలకు చింతూరు నుండి లాంచీల్లో, మత్యకారుల పడవల్లో కూరగాయలు, నిత్యవసర సరుకులను తరలిస్తున్నారు. ఇప్పటికే విఆర్.పురం–కూనవరం మండలాల మధ్య శబరి నదిపై నిర్మించిన వంతెన నీట మునిగింది. కూనవరం వద్ద గోదావరి 54అడుగులు దాటి ప్రవహిస్తుంది. ఇప్పటి వరకు ప్రాథమిక అంచనా ప్రకారం నాలుగు మండలాల్లో మొత్తం 16వేల కుటుంబాలు ముంపునకు గురైనట్లు అధికారులు అంచనావేస్తున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అనేక గ్రామాల్లో వరదనీరు వచ్చి చేరుతుండటంతో వరద భాధితులను ఎగువ ప్రాంతాలకు తరలించటానికి దాదపు 20 వరకు మరబోట్లను ఉపయోగిస్తున్నారు. ఇదే పరిస్థితి మరో రెండురోజుల వరకు కొనసాగవచ్చని సమాచారం. దాంతో వరద చుట్టుముడుతున్న గ్రామాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

# నా మాటలు మార్చేశారు

● సిబిఐపై అజయ్ కల్లం ఆరోపణలు ● హైకోర్టులో పిటిషన్ ● వివేకా హత్య కేసు

హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసును విచారిస్తున్న సిబిఐపై ఏపి మాజీ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం తెలంగాణ హైకోర్టులో శనివారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో తన వాంగ్మూలాలు తీసుకున్న సమయంలో తాను చెప్పిన విషయాలను కాదని సిబిఐ అధికారులు ఏవేవో అంశాలను తమ ఛార్జి షీట్‌లో పేర్కొన్నారని అజయ్ కల్లం తన పిటిషన్‌లో వెల్లడించారు. 2023 ఏప్రిల్ 23వ తేదీన సిబిఐ అధికారులు తన వాంగ్మూలం నమోదు చేసింది, వివేకా హత్య జరిగిన రోజున ఏం జరిగిందనే దానిపై తనకు తెలిసిన విషయం లను వివరించానని ఆయన తెలిపారు. 2019 మార్చి 15వ తేదీన ఉదయం జగన్ నివాసంలో మ్యానిఫెస్టో సమావేశం ప్రారంభం య్యిందని, ఈ సమావేశం మొదలైన గంట్నర తరువాత అటెండర్ వచ్చి డోర్ కొ ట్టారని అజయ్ కల్లం తెలిపారు. దీంతో జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి బయటకు వెళ్లి, తిరిగివచ్చి జగన్‌కు ఏదో చెప్పారని అజయ్ కల్లం తెలిపారు. ఆ తరువాత జగన్ షాక్‌కు గురైనట్లుగా లేచి చిన్నాన చనిపోయారని చెప్పారని అజయ్ కల్లం హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వివరించారు. ఇదే విషయాన్ని తాను సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించానని, అంతకుమించి మరేమీ చెప్పలేదని ఆయన వెల్లడించారు. జగన్ భార్య భారతి ప్రస్తావన కానీ, ఇతర అంశాలను కానీ తాను సిబిఐ వె ల్లడించలేదని, కనీసం వాటి ప్రస్తావన కూడా తేలేదని ఆయన తెలిపారు. అయితే వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తాను చెప్పని అంశాలు అనేకం వున్నాయని, వీటిని చూస్తే సిబిఐ ఉద్దేశాలు ఆదుతున్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా వుందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలాలు అంశానికి సంబంధించి తాను చెప్పని వివరాలను కొట్టి వేయాలని ఆయ న హైకోర్టును కోరారు.

# పోలవరం పూర్తి చేస్తాం

≫పూర్తవుతుందనడం సరికాదన్నారు. ఆర్ అండ్ ఆర్‌కు ఆలస్యం కారణంగా పెరిగిన మొత్తాన్ని కేంద్రమే భరిస్తుందన్నారు. చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి తనను ఆంబోతు అన్నారని ఆవేశం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ అల్లుడు అవ్వడం వలన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన తనను ఇష్టానుసారంగా అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రబాబు నన్ను ఆంబోతు అన్నప్పుడు ఆయన ఆంబోతులకు ఆవులను సరఫరా చేసినట్లు కలిపి చదువుకోవాలన్నారు. చంద్రబాబు ఇంటిపేరు నారా కాదు శని అన్నారు. శని చంద్రబాబు నువ్వు వచ్చే ఎన్నికల్లో ప్రజలు దృష్టిలో శనివి నిన్ను వదిలించుకుంటారన్నారు. పవన్ కల్యాణ్ బ్రోచిత్రంలోతనపై వ్యంగ్య పాత్రను సృష్టించాడన్నారు. బాలాజీ టీవీ వంటి బాధ్యతలను అప్పగిస్తే మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక దాడులకు పాల్పడిన వ్యక్తులను పక్కన చేర్చుకున్న దిగజారుడు రాజకీయం పవన్‌దన్నారు.

# ఘనంగా రొట్టెల పండుగ

≫కావలసిన రొట్టెను పట్టుకోవడం ఈ పండుగ ప్రధానాంశం. ఈ పండుగ ఆగస్టు 2వ తేది వరకు అధికారికంగా జరగనుంది. తొలి రోజు శనివారం భక్తులతో బారాషహీద్ దర్గా ప్రాంగణం పోటెత్తింది. సర్వాంగ సుందరంగా స్వర్ణాల చెరువు ఘాట్లు తయారై స్వచ్ఛమైన జలాలతో ఏర్పాట్లు చేశారు. స్వర్ణాల చెరువులో పుణ్య స్థానం ఆధ్వర్యంలో కోరికల రొట్టెలు ఒకరికొకరు మార్చుకున్నారు. ఈ రొట్టెల పండుగ విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఎం.హరినారాయణ, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారులకు ఎప్పటికప్పుడు, సూచనలు, సలహాలు అందజేయడమే కాకుండా బారాషహీద్ దర్గా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రొట్టెల పండుగలో పాల్గొని భక్తులకు కావలసిన ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 465927
2nd Prize Rs.7000/- 32752
3rd Prize Rs.3500/-
04401 32702 37823 45830 49199
61386 63245 68237 87076 93776
4th Prize Rs.200/-
0706 1224 2379 3422 4032 5749 6667
7449 7594 8687
5th Prize Rs.100/-
0259 0700 2445 4133 6767 8278 8349
8606 8824 9135
6th Prize Rs.50/-
0026 1095 2786 3510 5455 7424 8649
0031 1248 2801 3748 5644 7476 8689
0103 1311 2915 3893 5779 7522 8789
0211 1382 2944 4035 5794 7734 9221
0213 1556 2994 4168 6021 7749 9229
0247 1599 3038 4177 6046 7899 9293
0323 1617 3086 4298 6112 7958 9345
0545 1764 3109 4666 6209 8005 9600
0554 1790 3200 4676 6369 8047 9840
0615 1880 3285 4821 6531 8227 9921
0616 1952 3300 4895 6566 8251
0743 2221 3347 5141 7021 8296
0893 2388 3445 5168 7211 8305
0926 2579 3456 5401 7357 8358
0942 2714 3506 5410 7385 8514

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 381595
2nd Prize Rs.7000/- 64452
3rd Prize Rs.3500/-
04366 05649 07332 13666 19342
50350 73888 81054 86060 99947
4th Prize Rs.200/-
0632 2143 3340 5238 5687 7238 8095
8131 8426 8697
5th Prize Rs.100/-
0020 0025 0472 2429 3627 3695 4148
4379 5213 9329
6th Prize Rs.50/-
0000 1133 2534 4042 5235 7065 9121
0053 1152 2645 4077 5259 7205 9368
0152 1167 2808 4104 5360 7391 9410
0201 1211 2853 4119 5622 7481 9412
0266 1287 3112 4257 5685 7656 9495
0462 1633 3117 4303 5905 7657 9749
0480 1679 3375 4340 6153 7774 9832
0535 1797 3391 4351 6161 8023 9930
0648 2004 3596 4548 6313 8106 9931
0719 2050 3682 4846 6363 8135 9995
0845 2126 3699 4960 6438 8149
0876 2281 3726 4970 6511 8476
0885 2357 3732 5034 6950 8865
0903 2447 3736 5121 7016 8935
1043 2473 3992 5226 7061 9014

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 814562
2nd Prize Rs.7000/- 26250
3rd Prize Rs.3500/-
09744 13192 20329 25832 57012
61508 61946 67641 80979 97494
4th Prize Rs.200/-
2919 3165 4402 4702 6440 8003 8482
9064 9383 9700
5th Prize Rs.100/-
0893 1667 2978 3382 4320 6692 7316
7429 8708 9403
6th Prize Rs.50/-
0025 1528 2796 4201 5672 7031 8653
0265 1565 2923 4307 5678 7067 9159
0278 1699 3030 4328 5745 7451 9245
0296 1717 3074 4452 6034 7555 9292
0368 1777 3148 4651 6192 7645 9501
0402 1943 3247 4727 6199 7836 9664
0598 1981 3338 4866 6444 7844 9773
0717 2113 3340 4881 6465 7900 9910
0758 2122 3427 5027 6480 7922 9917
1023 2183 3446 5271 6486 7949 9999
1055 2264 3560 5372 6722 8020
1100 2312 3587 5430 6784 8189
1244 2500 3951 5512 6853 8193
1333 2549 4053 5607 6928 8356
1383 2636 4140 5666 6959 8608

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 754414
2nd Prize Rs.7000/- 01935
3rd Prize Rs.3500/-
00509 38259 39574 57046 58518
65044 71514 76220 89526 98836
4th Prize Rs.200/-
1089 1394 1768 2127 3198 3549 4049
4609 5179 6227
5th Prize Rs.100/-
0041 2053 2556 4697 5496 6153 6590
6961 7538 9901
6th Prize Rs.50/-
0170 1158 2444 4201 5785 7145 8782
0186 1304 2534 4384 6049 7208 8943
0202 1307 2605 4390 6079 7254 9061
0251 1415 2617 4708 6100 7493 9119
0265 1435 2669 4927 6236 7518 9150
0320 1793 2828 4942 6370 7619 9229
0369 1854 2946 5017 6441 7704 9338
0415 1870 3291 5028 6464 7760 9740
0470 1879 3475 5127 6491 7803 9859
0680 1998 3651 5315 6599 8087 9882
0954 2085 3915 5485 6648 8152
0959 2135 3967 5520 6787 8272
0962 2288 3974 5710 6969 8276
0979 2322 4156 5747 7055 8559
0980 2348 4163 5778 7141 8699

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 196943
2nd Prize Rs.7000/- 28105
3rd Prize Rs.3500/-
23615 36238 36861 41508 46251
53616 61395 66143 71808 90366
4th Prize Rs.200/-
0220 2328 3912 5656 7417 7640 9011
9233 9627 9990
5th Prize Rs.100/-
1168 1731 1748 2758 3462 4078 5598
6971 8002 8312
6th Prize Rs.50/-
0005 2600 4348 5431 6632 8140 9314
0239 2769 4393 5458 6761 8145 9354
0240 3003 4505 5638 6859 8258 9374
0407 3024 4538 5646 7055 8381 9431
0463 3081 4629 5714 7101 8383 9517
0590 3126 4705 5755 7123 8456 9597
0644 3240 4876 5769 7237 8659 9836
0763 3443 4910 5790 7355 8705 9937
0899 3457 4912 5920 7510 8714 9961
1757 3502 5006 5960 7514 8990 9988
2014 3521 5139 6158 7517 9020
2022 3848 5157 6339 7525 9042
2211 3982 5261 6519 7743 9136
2229 4021 5389 6586 8028 9266
2256 4073 5403 6603 8107 9281

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 523876
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
01514 10263 56982 64844 65141
67372 67665 79810 90809 91822
4th Prize Rs.200/-
1528 1568 2691 3054 3616 4838 5148
7478 8519 9521
5th Prize Rs.100/-
0145 0406 2928 4779 6821 6919 7767
7967 8516 9886
6th Prize Rs.50/-
0138 1961 3226 5099 6212 7525 8831
0189 2136 3271 5171 6350 7536 8983
0289 2191 3277 5339 6391 7543 9163
0753 2192 3287 5341 6434 7577 9255
1051 2318 3305 5365 6466 7621 9409
1058 2514 3324 5391 6552 7631 9706
1163 2554 3395 5423 6583 7835 9724
1205 2612 3413 5572 6700 7848 9835
1310 2780 3610 5577 6750 7876 9838
1333 2901 3630 5764 6826 7975 9887
1424 2995 3631 5813 7054 8049
1444 3088 3686 5992 7087 8070
1564 3113 3824 6029 7270 8484
1628 3127 4204 6102 7321 8489
1648 3143 4563 6206 7463 8698

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 365606
2nd Prize Rs.7000/- 11699
3rd Prize Rs.3500/-
00699 23975 26080 47760 57618
58298 63184 71238 83928 84656
4th Prize Rs.200/-
0600 0608 1485 1598 4124 4856 6267
7351 7946 9856
5th Prize Rs.100/-
0509 2297 4393 4590 5508 6341 7896
9653 9659 9714
6th Prize Rs.50/-
0015 1388 2856 3999 5822 7646 9500
0231 1487 2967 4021 6335 7692 9536
0330 1730 3044 4305 6439 7749 9541
0333 1895 3101 4875 6529 7872 9570
0336 1964 3113 4906 6616 8131 9627
0555 2003 3282 5039 6666 8226 9845
0558 2043 3292 5204 6706 8299 9850
0631 2111 3350 5317 6762 8632 9925
0734 2206 3483 5333 6781 8866 9944
0746 2250 3595 5460 6877 8920 9955
0885 2539 3624 5602 6899 9044
0910 2546 3664 5620 6985 9117
0914 2635 3795 5625 7000 9159
1011 2640 3823 5711 7096 9163
1340 2817 3922 5759 7400 9405

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 947549
2nd Prize Rs.7000/- 22118
3rd Prize Rs.3500/-
16026 37109 37866 46563 52080
52186 62811 63190 81032 88673
4th Prize Rs.200/-
0345 1748 1936 4042 6413 7450 7522
7724 7820 9758
5th Prize Rs.100/-
1602 2090 2951 4798 5201 5319 6539
7104 8783 8841
6th Prize Rs.50/-
0110 1864 3086 4205 5952 7107 8367
0469 1872 3255 4228 5979 7225 8381
0606 1883 3300 4298 5984 7243 8412
0880 1958 3457 4530 6000 7295 8847
0923 1985 3459 4685 6255 7317 8978
1081 2132 3508 4721 6316 7343 9459
1159 2281 3590 4731 6408 7455 9632
1176 2355 3651 4892 6421 7511 9766
1185 2461 3789 4940 6450 7543 9791
1198 2485 3810 5080 6548 7648 9884
1204 2515 3953 5149 6558 7827
1567 2560 3968 5162 6793 8009
1794 2584 4079 5281 6816 8113
1856 2779 4109 5507 7074 8270
1861 2963 4173 5731 7103 8306

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 229460
2nd Prize Rs.7000/- 75702
3rd Prize Rs.3500/-
18110 29776 39502 44834 58704
64501 69409 74076 76184 80910
4th Prize Rs.200/-
0083 0769 1423 1482 2753 4690 8707
9168 9696 9706
5th Prize Rs.100/-
2956 4293 4426 4621 7356 7748 8660
8897 9347 9767
6th Prize Rs.50/-
0034 1662 3705 4930 5927 7445 8923
0106 1668 3959 5023 6024 7515 9181
0174 1676 4081 5026 6063 7664 9251
0408 1723 4124 5155 6164 7825 9472
0626 2012 4268 5277 6166 7889 9549
0675 2066 4339 5396 6252 8119 9550
0682 2136 4416 5485 6253 8191 9882
0740 2434 4466 5495 6258 8329 9900
0806 2727 4480 5518 6353 8330 9929
0919 2785 4513 5535 6361 8387 9965
1057 3008 4566 5646 6473 8537
1179 3086 4576 5699 6644 8676
1216 3309 4722 5724 6922 8688
1345 3376 4755 5801 7012 8725
1551 3488 4915 5842 7070 8883

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 536588
2nd Prize Rs.7000/- 82951
3rd Prize Rs.3500/-
07443 37718 40210 46136 50878
62157 67096 67450 78150 92639
4th Prize Rs.200/-
0268 1354 1728 2243 2329 3844 4540
5138 6712 8854
5th Prize Rs.100/-
1752 2153 2947 4277 6435 6639 7738
8433 9626 9728
6th Prize Rs.50/-
0205 1556 3326 4511 6293 7913 9553
0219 1870 3367 4534 6449 7989 9560
0347 2021 3416 4551 6523 8328 9667
0412 2287 3472 4580 6711 8772 9672
0554 2435 3615 4737 6788 8813 9701
0606 2584 3619 4750 6885 8852 9775
0785 2614 3775 4755 6891 8900 9801
0903 2629 3778 4888 6905 9154 9832
0931 2636 3809 5014 7055 9207 9867
0966 2649 3981 5067 7111 9273 9878
0984 2790 4003 5144 7197 9293
1010 2921 4028 5240 7316 9405
1068 3154 4316 5367 7613 9424
1264 3259 4401 5558 7669 9452
1424 3302 4436 5846 7898 9499

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 564205
2nd Prize Rs.7000/- 75533
3rd Prize Rs.3500/-
18641 29304 31206 42471 53142
53503 64834 75707 86445 97575
4th Prize Rs.200/-
0122 0673 0730 1922 3704 3833 4053
6239 8331 9621
5th Prize Rs.100/-
0370 0527 0920 1547 1854 2006 2783
6813 6978 9641
6th Prize Rs.50/-
0108 1729 3669 4603 5868 7244 8658
0152 1776 3890 4649 5891 7250 8801
0205 1805 3979 4664 5922 7382 8805
0265 1830 4088 4675 5969 7423 8912
0298 1840 4101 4676 5986 7542 9022
0600 2002 4115 4825 5989 7650 9390
0749 2305 4139 4900 6200 7686 9397
0871 2451 4179 5007 6274 7715 9931
1104 2561 4181 5168 6294 8053 9949
1163 2648 4289 5295 6353 8144 9995
1273 2686 4303 5332 6370 8302
1455 2922 4347 5543 6546 8359
1522 3301 4414 5624 6886 8382
1544 3411 4443 5654 6962 8488
1576 3528 4466 5675 7204 8602

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 39944
3rd Prize Rs.3500/-
17731 28826 39466 41917 52736
63615 63796 74282 85541 96627
4th Prize Rs.200/-
0319 0537 1355 1546 1990 2121 4202
5326 5401 5875
5th Prize Rs.100/-
0605 1860 1999 2022 3022 4849 5465
8218 8667 9630
6th Prize Rs.50/-
0122 1691 3087 3958 5707 7178 9077
0213 1746 3121 3973 5784 7220 9279
0332 1882 3218 4056 5935 7367 9500
0520 1903 3228 4111 6023 7372 9534
0638 1971 3269 4237 6154 7761 9689
0724 2216 3370 4273 6446 7966 9697
0779 2225 3537 4292 6700 8024 9764
0788 2273 3651 4326 6763 8347 9843
0810 2319 3686 4967 6806 8395 9875
1014 2511 3702 5019 6833 8438 9931
1044 2554 3724 5040 6869 8492
1261 2690 3731 5075 6977 8548
1521 2976 3772 5188 7005 8926
1533 3050 3809 5315 7025 8973
1684 3072 3818 5527 7071 9067

# ప్రాజెక్టుల సందర్శన

≫ విస్తీర్ణం పెంచారన్నారు.. సాగునీటి రంగంలో ఏప్రభుత్వం , ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పనులను ఎన్టీఆర్, చంద్రబాబు చేసి చూపించారని అన్నారు. 2014-19లో టిడిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.62 వేల కోట్లు ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో రూ.22 వేల కోట్లు కూడ పెట్టలేదన్నారు. జగన్‌కు అత్యంత ఆప్తుడైన ఇరిగేషన్ అధికారే చంద్రబాబు ఐదేళ్లలో రూ.1680 కోట్లు ఖర్చుపెట్టి, ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులను, ఎంతశాతం పూర్తిచేశారో చెప్పారన్నారు. జగన్ ఈ నాలుగేళ్లలో కేవలం రూ.320 కోట్లే ఖర్చుపెట్టారని, అదీ పనులు చేయటానికి కాకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని చెప్పారు.. పోలవరం సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతులను తమ పార్టీ అధినేత చంద్రబాబు మీడియా సాక్షిగా ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారన్నారు.. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్టు వాస్తవాలను రైతులకు తెలియజేశారని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో రైతులకుఎలాంటి సాయం అందింది, వారికి అండగా నిలిచి, ఎలా ఆదుకున్నామో, ఈ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు తప్ప మరో గత్యంతరం లేని పరిస్థితి ఎందుకొచ్చిందో వివరించారని చెప్పారు..

**1 నుంచి 10వరకు అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన.. ప్రాజెక్టుల వద్దే బస**

రాష్ట్రంలోని ప్రాజెక్టుల దుస్థితిని తెలియజేసి, ప్రజలనుచైతన్య పరచటానికి ఆగస్టు 1 నుంచి 10 తేదీ వరకు తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రాజెక్టుల వద్దకు వెళ్లనున్నారని అచ్చెన్నాయుడు వివరించారు.. టిడిపి ప్రభుత్వంలో కళకళలాడిన సాగునీటి ప్రాజెక్టులు, రైతన్నల ముఖాలు నేడు వెలవెలబోతున్న తీరుని ఆయన ప్రజలకు వివరిస్తారని తెలిపారు.. పెన్నా నది నుంచి వంశధార వరకు రాష్ట్రంలోని అన్ని నదులపై ఉన్నప్రాజెక్టులను పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలముందు ఉంచనున్నారని వెల్లడించారు.. అన్ని జిల్లాలకు వెళ్లి తెదేపా హయాంలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చుపెట్టి , ఎంత పూర్తిచేశాం, ఎన్ని ఎకరాలకు నీరిచ్చామనే వాస్తవాలు తెలియజేస్తారని తెలిపారు. అధికారికంగా జీవోలు ఇచ్చి మరీ జగన్ ఏ ప్రాజెక్టును ఎలా నాశనం చేశారో, రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఎలా నిర్వీర్యం చేశారో వివరిస్తారని తెలిపారు.

# గోడౌన్‌లో భారీ పేలుడు

≫ప్రాంతంలో రవి అనే వ్యక్తి బాణసంచా గోడౌన్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. శనివారం ఉదయం ఒక్కసారిగా గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించినట్లు చెప్పారు. ఈ పేలుడు ధాటికి పాతపేట ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. బాణసంచా గోడౌన్‌లో పేలుడు సంభవించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అగ్నిజ్వాలలు చెలరేగాయి. పేలుడు ధాటికి గోడౌన్‌తో పాటు పక్కన ఉన్న హోటల్, ఓ ఇల్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ దుర్ఘటనలో దుకాణ యజమాని రవి, అతని భార్య జయశ్రీ, కుమార్తె రితిక, కుమారుడు రితీష్, హోటల్ నిర్వాహకురాలు రాజేశ్వరితో పాటు గోడౌన్ సమీపంలోనే నివాసం ఉంటున్న ఇబ్రహీం, ఇమ్రాన్‌లతో పాటు మరొకరు మృతి చెందినట్లు తెలిసింది. మరో పదిమందికి తీవ్రగాయాలయ్యాయి. కాగా సంఘటన జరిగిన సమయంలో శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారు. వారిని ఫైర్ సిబ్బంది, పోలీసులు రక్షించేందుకు రంగంలో దిగారు. క్షతగాత్రులను హుటాహుటిన కృష్ణగిరి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి ఇళ్లు శిథిలంకావడంతో పాటు ఏడుమంది మృతి చెందిన నేపథ్యంలో సంఘటనా స్థలంలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. పలు మృతదేహాలు ఛిద్రమయ్యాయని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా కలెక్టర్ సరయు, జిల్లా ఎస్పీ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. బాణసంచా గోడౌన్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు సమీపంలోని ఇళ్లు, హోటల్‌కు వ్యాపించాయని కలెక్టర్ తెలిపారు. పేలుడు ధాటికి మూడు ఇళ్లు, హోటల్ శిథిలమయ్యాయని పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడ్తామని కలెక్టర్ ప్రకటించారు. మృతదేహాలను కృష్ణగిరి ఆస్పత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. కృష్ణగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం

≫ కమర్షియల్‌గా సక్సెస్ అవుతోంది. ఇప్పటికి 34 దేశాలకు చెందిన 424 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి మన ఘనతను నిరూపించుకున్నారు. ఇదిలావుంటే షార్ నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే ప్రయోగాల్లో ఆదివారం చేపట్టనున్నది. 90వ ప్రయోగం. 2023లో ఇది 6వ ప్రయోగం కావడం విశేషం. ఉదయం పూట ప్రయోగం ఉన్నప్పటికీ షార్ అధికారులు వీక్షకులను ఆహ్వానించారు. రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించే అవకాశాన్ని మరోసారి కల్పించారు. ఈ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటతో పాటు సమీపంలోని అడవుల్లోనూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు సూళ్లూరుపేట–శ్రీహరికోట మార్గంలోను తనిఖీలు నిర్వహిస్తున్నారు. షార్‌లో గత కొంతకాలంగా సింగపూర్ శాస్త్రవేత్తలు మకాంపెట్టి తమ ఉపగ్రహాల ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు. ఇస్రో కేంద్రాలకు చెందిన వివిధ డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు కూడా షార్‌లోనే ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగంగా ఛైర్మన్ పేర్కొన్నారు. పిఎస్ఎల్‌వి రాకెట్లు ఎప్పుడూ తమకు విజయాలను అందిస్తుంటాయని, ఆదివారం జరిగే ప్రయోగం కూడా సక్సెస్ అవుతుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఆగస్టు నెలలోనే ఆదిత్య ఎల్–1 ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, సెప్టెంబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన టెస్ట్ వెహికల్ మిషన్‌ను ప్రయోగిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

**30-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
ద్వాదశి ఉ.06-48; త్రయోదశి తె.04-58
మూల రా.07-35
వర్జ్యం సా.06-02 ల 07-35
తిరిగి వర్జ్యం 04-41 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలు సానుకూలం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. అనుకున్న పనులు పూర్తవుతాయి.

**మీనం:** ఆకస్మిక ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆదివారం గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

30-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 180, పేజీలు : 12 వెల : 8.00

మణిపూర్ సందర్శించిన ఇండియా కూటమి ఎంపీలు 9లో

త్వరలో రాహుల్ భారత్ జోడో యాత్ర-2



షార్‌లో ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్

## నేటి ఉదయం పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగం

### 20 నిమిషాల్లోనే కక్ష్యలోకి ఏడు సింగపూర్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), జులై 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. 25 గంటల 30 నిమిషాల ముందు శనివారం ఉదయం 5 గంటల 1 నిమిషానికి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపుతున్నారు. ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ ఈ సిరీస్‌లో 58వది. 422.5 కిలోల బరువు ఉన్న ఏడు సింగపూర్ ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. కేవలం 24 నిమిషాల 7సెకన్లలోనే అన్ని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొదటి ఉపగ్రహం డిఎస్-సార్ 21 నిమిషాల 19 సెకన్లలో కక్ష్యకు చేరనుండగా, అనంతరం ఆరు చిన్న ఉపగ్రహాలు కక్ష్యకు చేరి భూ కేంద్రాలకు సమాచారం అందించనున్నాయి. సింగపూర్ ఉపగ్రహాలను మన పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది తొలిసారి కాదు. ఇంతకుముందు కూడా ఆ దేశ శాస్త్రవేత్తలు రూపొందించిన సింగపూర్ ప్రైవేట్ ఏజన్సీలకు సంబంధించిన ఉపగ్రహాలను మన రాకెట్లు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నాయి. ఇస్రోకు వాణిజ్య లాభాలను ఆర్జించిపెట్టడంలో ఎల్‌విఎం3 రాకెట్ల కన్నా ముందుగానే పిఎస్‌ఎల్‌వి రాకెట్లు ఉపయోగపడ్డాయి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో స్వదేశీ ఉపగ్రహా లతో పాటు విదేశీ ఉపగ్రహాలను పదేపదే ప్రయోగిస్తూ ఇస్రో ≫2




కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

### గ్రామాలను చుట్టుముడుతున్న వరదనీరు, జనజీవనం అతలాకుతలం

### కూనవరం-వి.ఆర్.పురం మధ్య నీటమునిగిన శబరి వంతెన

### వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్

**చింతూరు జులై29 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నది పరివాహక ప్రాంతాల్లో డేంజర్ బెల్స్ మ్రోగుతున్నాయి. ఇప్పటికే వందలాది ఇళ్లు నీటమునగా వందల గ్రామాలను వరదనీరు చుట్టుముడుతుంది. ఇప్పటికు వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గత రెండు వారాలుగా అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామాలన్ని జలదిగ్బంధంలో చిక్కుకొని జనజీవనం అతలాకూతలం అవుతుంది. సిడబ్ల్యుసి అంచనాలకు మించి భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవహిస్తుంది. శబరి నది ఎగపోటు కారణంగా గోదావరి వేగం తగ్గటమేగాక, వాగుల్లోకి, ఉపనదుల్లోకి వరదనీరు ఎగబాకి వందలాది ఇళ్ళు నీటమునగా వందల సంఖ్యలో గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. దాంతో ప్రజలు సామాన్లను సర్దుకోని అవకాశం ఉన్న మేరకు ఎగువ ప్రాంతాలకు తరలిపోతుండగా కొన్ని చోట్ల పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. రహదారులన్ని నీటమునిగి ఎటువంటి రవాణా సౌకర్యానికి అవకాశం లేకపోవటంతో ముంపు మండలాల ప్రజలకు మత్యకారుల మరపడవలే శరణ్యం అయ్యాయి. మూడు రోజులుగా వర్షం లేకున్నా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 42 అడుగులు దాటింది. ఇక్కడ ఇదే చివరి రీడింగు. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు దాటింది. దాదాపు 16లక్షల క్యూసెక్కుల వరదనీరు క్రిందకు వెళ్ళుతుంది. గోదావరి పొంగి ప్రవహింటంతో ఇప్పటి వరకు వి.ఆర్.పురం మండలంలోని గోదావరిఒడ్డుకు ఆనుకొనిఉన్న కొల్లూరు, గొందూరు, ≫2



చింతూరు లోతట్టు ప్రాంతాల్లో నీటమునిగిన ఇళ్లు

# ఇక రహదారుల విస్తరణ



### ● రూ. 15,592 కోట్లతో నిర్మాణానికి చర్యలు: సిఎం జగన్ ● రాజమండ్రి-రంపచోడవరం- కొయ్యూరు, అరకు-బౌదారా, విజయనగరం రహదారుల అనుసంధానం ● నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం ● విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై బ్రిడ్జి

**విజయవాడ.జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే పలురహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది. నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేపట్టింది. ఆయా పోర్టులు, రైల్వే స్టేషన్లుకుఅనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చరుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.

రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు- బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది, ఈ రహదారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్ర ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు. ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి, ఉదయగిరి, సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు, వైఎస్సాఆర్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్దికంగా బలిష్టమగుతుందన్నారు.

విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ప్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగాపెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలి దశలో నిర్మించాల్సి వుందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- ≫2



స్వర్ణాల చెరువువద్ద గుమికూడిన భక్తజనం

## ఘనంగా రొట్టెల పండుగ

### నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద భక్తజన సంద్రం

**నెల్లూరుటౌన్, జులై 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రొట్టెలపండగ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని బారాషహీద్ దర్గా ఆవరణలోని స్వర్ణాల చెరువు వద్ద శనివారం లాంఛనంగా ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు వచ్చి రొట్టెలు మార్చుకున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ రొట్టెల పండుగకు కులమతాలకతీతంగా అన్ని వర్గాలవారు ఈ పండుగలో పాల్గొని కోర్కెలు కోరుకుంటూ మరుసటి ఏడాది కోరికలు తీరిన తరువాత వారు పొందినరొట్టెను స్వర్ణాల చెరువులో వదలడం, కోరికలు కోరేవారు తమకు ≫2

## మరో 3 రోజులు వానలు

**విజయవాడ, జులై29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఅక్కడక్కడ మరో మూడురోజులు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడినప్పటికి, కొంతమేరకు ప్రభావం చూపిస్తోందని వారు వెల్లడించారు. వారం రోజుల దాదాపు కురిసిన వానలు తగ్గుముఖం పట్టాయి. గత రెండురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుంది, అల్పపీడనం బలహీన పడిన క్రమంలో రాష్ట్రంలోని సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 30నుంచి 40కిలోమీటర్ల వేగంగా ఈదురు గాలులు వీసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో వాతావరణం ముసురు కమ్మి, వానచినుకులు పడే పరిస్థితులున్నాయి. కొన్ని చోట్ల మాత్రం ఒక మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విడువని వానలకు ఏపీలో జనజీవనం స్తంభించింది. ఉభయగోదావరి జిల్లా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. కృష్ణానదికి ప్రకాశం బ్యారేజీ వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరింది. మున్నేరు ఉదృతిగా ప్రవహించి నందిగామ వద్ద 65వ జాతీయ రహదారిపైకి రావడంతో విజయవాడ, హైదారాబాద్ రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి.



### 1నుండి చంద్రబాబు

## ప్రాజెక్టుల సందర్శన

### సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని మీడియా సాక్షిగా ప్రజలకు చెప్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జులై 29, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి, అధికారమత్తులో ఎపి అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌రెడ్డి ప్రధాన రంగాలైన సాగునీరు, వ్యవసాయ రంగాలను పూర్తిగా భ్రష్టుపట్టించారని, దేశానికి అన్నంపెట్టే రైతుల కాడి వదిలేసి, పంటల విరామమే నయమని ఎందుకు వ్యవసాయం చేయాలనే స్థితికి వచ్చేలా చేశారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టిడిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వ్యవసాయం బాగుకి సాగునీటి రంగమే కీలమనే ఇంగితం జగన్‌కు లేకపోవటం బాధాకరం అన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రారంభించి, 60 నుంచి 80శాతం వరకు పనులు పూర్తైన అనే ప్రాజెక్టులను ఆటకెక్కించా రన్నారు.. 69నదులు రాష్ట్రంలో ఉండటం నిజంగా ప్రజలకు, రైతాంగానికి ఎంతోప్రయోజనం అన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి లాంటి ప్రధాన నదులుండి రాష్ట్రంలో ఎందుకు సాగు పెరగటం లేదనే ఆలోచన జగన్ చేయకపోవటం నిజంగా రైతుల దౌర్భాగ్యమనే చెప్పాలన్నారు. ఇతర పార్టీలు, ప్రజలు ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయటంతప్ప సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు బీజం వేస్తే, చంద్రబాబు కొత్తవి నిర్మించి సాగు ≫2

## పోలవరం పూర్తి చేస్తాం

### ఆ ప్రాజెక్టును పట్టించుకోని చంద్రబాబు

### కేంద్రం చేయాల్సిన ప్రాజెక్టును బాబు హయాంలో ఎందుకు తీసుకున్నారు?: మంత్రి అంబటి



**విజయవాడ, జులై29, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు తమప్రభుత్వం కచ్చితంగా పూర్తి చేస్తోందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఆయన కుమారుడు సిఎం జగన్ ప్రారంభిసారన్నారు. చంద్రబాబు ఈప్రాజెక్టును 72శాతం పూర్తి చేసానంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన పోలవరాన్ని దోచుకోవడానికి ఉపయోగించుకున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్ట్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయంటే అందుకు బాధ్యుడు చంద్రబాబేనన్నారు. శనివారం అంబటి రాంబాబు విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబుపై విరుచుకుని పడ్డారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై తీవ్రస్థాయిలో స్పందించారు. పోలవరానికి, రాష్ట్రానికి చంద్రబాబే శని అంటూ అంబటి వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి పోలవరం మీద లేదన్నారు. వచ్చే డబ్బుమీద ఉందన్నారు. తమ వారికి కాంట్రాక్టుఇస్తే డబ్బులు వస్తాయని పోలవరం చుట్టూ తిరిగారన్నారు. ఆర్అండ్ఆర్ రాష్ట్ర ప్రభుత్వం చేయాలంటే చంద్రబాబు వెళ్లి ప్రెజెంటేషన్ చేస్తే అంగీకరించారా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాను వదులుకుని పోలవరం రాష్ట్ర ప్రభుత్వం కడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు 2013-14 సంవత్సరం రేట్ల ప్రకారం 2016లో చంద్రబాబు పోలవరంను ఎటిఎంగా వినియోగించుకున్నారని కేంద్రం చెప్పిందన్నారు. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 2017-18 రేట్లు ప్రకారం రూ.54,656 కోట్లు అయిందని అంబటి తెలిపారు. ఏటికేడ ప్రాజెక్టు రేటు పెరిగిపోతుందని చెప్పారు. కేంద్రం తీసుకోవాల్సిన ప్రాజెక్టును రాష్ట్రం ఎందుకు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేసారు. 2018లో పోలవరం చంద్రబాబు పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ జరిగిందన్నారు. గత ప్రభుత్వంలోని వారంతా కలిసి పోలవరాన్ని ముంచేసారని విమర్శించారు. కాఫర్ డ్యాం కట్టకుండా దయాఫ్రం వాల్ ఎలా వేసారని నిలదీసారు. టిడిపి హయంలో పోలవరం ప్రాజెక్టు 48.39శాతం మాత్రమేనని తలిపారు.

చంద్రబాబు ఒక అబ్బాయిని, అటు ఇంకో అబ్బాయిని ఇటు పంపి పచ్చి అబద్దాలు ఆడుతున్నారన్నారు. పోతిరెడ్డిపాడు వరకు రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసారన్నారు. పోలవరం, పులిచింతలకు రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు. 41.15 మొదటి స్టేజీ ఎత్తు అన్నారు. త్వరలో కేంద్రం మరో రూ.10వేల కోట్లు ఇస్తామన్నారన్నారు. డయాఫ్రంవాల్ పరిసర ప్రాంతాల్లో రిపేరుకు రూ.2002 కోట్లు ఇస్తామన్నారని తెలిపారు. 41.15కు మాత్రమే ప్రాజెక్టు ≫2

### బాణాసంచా గోడౌన్‌లో

## భారీ పేలుడు

### 8 మంది మృతి, 10 మందికి తీవ్ర గాయాలు

### తమిళనాడు కృష్ణగిరిలో దుర్ఘటన

**కుప్పం, జులై 29 ప్రభాతవార్త :** జనావాసాల మధ్య బాణసంచా సామగ్రి కలిగిన గోడౌన్‌లో సంభవించిన భారీ పేలుడుతో ఎనిమిది దుర్మరణం చెందిన సంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం జిల్లా కేంద్రమైన కృష్ణగిరి నగరంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం పలైపేట (పాతపేట) ≫2



పేలుడు ధాటికి ధ్వంసమైన ఇళ్లు

గత కొన్ని రోజులుగా వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మొన్నటి వరకూ నార్త్‌లో, ఢిల్లీలో భారీ వర్షాలు రాగా, అక్కడి ప్రజలు పడరానిపాట్లు పడ్డారు. ఢిల్లీ, గుజరాత్, ఉత్తరాఖండ్‌లలో భారీవర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు సౌత్‌లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గత వారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో ఎప్పుడూ లేనివిధంగా భయానకవర్షాలు కకావికలం చేశాయి. పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ, పశు, పంట నష్టం సంభవించింది. ప్రస్తుతంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుణుడు శాంతించినా జల దిగ్బంధంలో గ్రామాలు, కాలనీలు, ఇళ్ల కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టినా జరిగిన నష్టాల నుండి ప్రజలు ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరద నీటిలో దిగ్బంధం అయ్యాయి. ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేయడంతో ప్రజలు పడేఅవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు కూలిపోయి, చెట్లు పడిపోయి విద్యుత్ కాలనీలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పలువురు వరద ముంపులో గల్లంతు కాగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇళ్లు కూలిపోవడం, వంతెనలు కుంగిపోవడం, ప్రాణ, పశు నష్టం, రోడ్లు కోతకు గురికావడం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి దయనీయంగా తయారైంది. కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు సుమారు 25మందివరకూ ప్రాణాలు కోల్పోయారు. ఇక పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల ఇలా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పుడిప్పుడే వివిధపంటలను నాటిన, నాటుతున్నఅన్నదాతలకు ఈ వర్షాలు తీవ్రఆవేదనను మిగిల్చాయి. తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు భద్రాచలం నుండి ఇటుపోలవరం ప్రాజెక్టు వరకూ గోదావరి మహోగ్రరూపందాల్చి ప్రవహిస్తోంది. పాపికొండల మధ్యలో వంపులు తిరుగుతూ వయ్యారంగా ప్రవహించే గోదావరి ప్రస్తుతం వరద నీటితో ఉప్పొంగుతోంది.

# గ్రామాలను ముంచుతున్న వరదలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో అతి భారీవర్షాలు, వరదలు కన్నీటిని మిగిల్చాయి. జల ప్రళయానికి ఇళ్లు, కాలనీలు, గ్రామాలు, గూడేలే కాదు, పట్టణాలు, నగరాలు కూడా పూర్తిగా జలమయంగా మారాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలకు ప్రధానంగా ఒక్క ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరదల బీభత్సానికి 20మంది మృతి చెందారు. మొత్తంగా వరదలు, వర్షాలు కారణంగా రాష్ట్రంలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. గత ఐదు రోజులుగా కురిసిన వర్షాలు, వరదలతో భారీగా ప్రాణ నష్టంతో పాటు, ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. భారీగా ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు, పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది గ్రామాలను ముంచెత్తాయి. ముఖ్యంగా తెలంగాణలో కూలిపోతున్న ఇళ్లు, ప్రాణాలు కోల్పోయిన బాధితులు, కొట్టుకుపోయిన పశువులు, ధ్వంసమవుతున్న రహదారులు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, మునిగిన పంట పొలాలు, ఎటు చూసినా తీరని నష్టమే. గోదావరితీర ప్రాంత జిల్లాల్లో గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇళ్లు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడికుదురు, అయినవిల్లి, పిగన్నవరం, ముమ్మిడివరం, కె గంగవరం, ఐ పోలవరం మండలాలు, పశ్చిమ గోదావరి పుచ్చల్లంక, రాయలంక, కనకాయలంక, అయోధ్య లంక తదితర ప్రాంతాల్లో తీవ్రత అధికంగా ఉంది. అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్లో 25 మంది మృత్యువాతపడ్డారు. అలాగే వందలాది పశువులు చనిపోగా, మరికొన్ని గల్లంతయ్యాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర సగటువర్షపాతం 344.6మిల్లీ మీటర్లు కాగా, 588.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలో భారీ వర్షాలకు పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, బోయినపల్లి తదితర ప్రాంతాల్లోని 52 గ్రామాలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు వంటి నీటి వనరులకు గండ్లు పడడంతో ఇళ్లలోకి సైతం వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాబాలు, చెట్లపై తలదాచుకుంటున్నారు. వరదలకు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో తిండి, తిప్పలు లేకుండా బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పలువురు వరదనీటిలో గల్లంతు కాగా అక్కడక్కడా మృత దేహాలు లభ్యమవుతున్నాయి. పశువులు సైతం వరదనీటిలో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని ములుగు జిల్లా ఏటూరు నాగారం, కొండయి జలదిగ్బంధంలో ఉంది. కొండయి గ్రామాన్ని జంపన్న వాగు ప్రవాహం ముంచెత్తడంతో వరదల్లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాలు, ఇళ్లపైకి ఎక్కి బాధితులు తమను ఆదుకునేవారి కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రంతా భవనాలు, ఇళ్లు, చెట్లమీదే జాగారం చేశారు. జంపన్న వాగు వారద ఉధృతికి 8 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 5 గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురి ఆచూకీ కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు.



గ్రామానికి వెళ్లే మార్గాలన్నీ మూసుకుపోవడంతో అధికారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కనీసం బోట్లులో కూడా వెళ్లలేక రాత్రినుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమిస్తున్నాయి. భద్రాచలంప్రాంతంలో వరదల్లో మరికొందరు చిక్కుకున్నారు. హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూటీమ్ బాధితులకు ఆహారం, మంచినీరును పంపిణీ చేస్తున్నారు. వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట్‌లో మృతదేహం లభ్యమైంది. వరంగల్ జిల్లా రంగం పేట్‌లో వరద నీటిలో పలువురు చిక్కుకున్నారు. పడవ సహాయంతో ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది బాధితులను బయటకు తీసుకువస్తున్నారు. అలాగే జల దిగ్బంధంలోనే భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి కొట్టుమిట్లాడుతోంది. ఇళ్లన్నీ మునిగిపోవడంతో సామాగ్రి మొత్తం పనికిరాకుండా పోయాయి. వరద నీటిలోదాదాపు 100కు పైగా పశువులుమృతిచెందాయి. పలు ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేశాయి. హైదరాబాద్ హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 14లో వరద నీరు భారీగా చేరింది. హన్మకొండ జిల్లా పరకాల చలివాగుకు వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ చెరువు వరద పోటెత్తడంతో ములుగువైపు రాకపోకలు బంద్ అయ్యాయి. భూపాపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ వాగు ఉధృతికి మహదేవపూర్-పలిమెలమండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగుతో రహదారి కోతకు గురైంది. ఫలితంగా మహబూబాబాద్, నర్సంపేట్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వట్టివాగు ఉధృతికి కేసముద్రం, గూడూరు మధ్య, బయ్యారం, మొట్లతిమ్మాపురం మధ్య, పాకాల వాగు ఉధృతికి గూడూరు, నెక్కొండ మధ్య, పాకాల వాగు ఉధృతికి రాంపురం, మద్దివంచ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. మరోపక్క తొర్రూరు మండలం అమ్మాపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో తొర్రూరు, నల్సంపేట్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అనంతరం వద్ద వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. వట్టివాగు, చిర్రకుంట తెంపెల్లి ఇంకా మరికొన్ని గ్రామాలమధ్య రాకపోకలు కట్ అయ్యాయి. మున్నేరు వాగు ఉధృతికి నల్లగొండ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలు దారి మళ్లిస్తున్నారు. నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వాటిని దారి మళ్లించారు. ఖమ్మం జిల్లా జలగంనగర్ వద్ద మున్నేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఖమ్మంజిల్లాలో దాదాపు 4వేల మంది బాధితులను, కొత్తగూడెం జిల్లాలో 3,500మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా ఎడతెరిపిలేని వర్షాలు రైతన్నలను అతలాకుతలంచేశాయి. ఈ వర్షాలకు దాదాపు 7.50 లక్షల ఎకరాల్లోని వరి, పత్తి, మిర్చి, సోయాబీన్, కంది, కూరగాయల తోటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో4లక్షల ఎకరాల్లో పత్తి, 1.50లక్షల ఎకరాల్లో వరి, 25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 15 వేలఎకరాలలో కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. దెబ్బతిన్న వరిపంటలో 72 వేలఎకరాలు నాట్లు వేసినవి ఉన్నాయి. వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక, బురద మేటలువేశాయి. వరద ముంపునకు గురయిన పంటనష్టం సుమారు 610 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ప్రధానంగా ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. కాగా ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పంట నష్టాలకు సంబంధించి పరిహారం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానుతున్నాయి. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 4 లక్షల రూపాయలు పరిహారంగా ప్రకటించింది. ●

---

# ‘రెడ్ డైరీ’ రహస్యం?

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలొస్తున్నాయంటే ఎన్నెన్నో సంచలనాలు కూడా సంభవిస్తూంటాయి. రాజస్థాన్‌లో ఇప్పుడు అటు వంటి వాతావరణమే కనిపిస్తోంది. రాజకీయం కొత్త రంగులద్దుకొంటోంది. అసలే రాజేష్ పైలట్‌తో ‘నువ్వా నేనా’ అనుకొనే పరిస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఇప్పుడు మరికొందరు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుండే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారిలో ఒకరు రాజేంద్రసింగ్ గుడా. వారం రోజుల క్రితం ఆయన ముఖ్యమంత్రిపై కొత్త ఆరోపణలు చేయడంతో అవి శాసనసభలో తీవ్ర గందరగోళ వాతావరణాన్ని సృష్టించాయి. ఒక దశలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తన్నుకొన్నారు, చొక్కాలు చింపుకొన్నారు. చివరికి మార్షల్స్ చేత బయటకు గెంటివేయించుకొన్నారు. గత సోమవారం (24, జులై) రాజస్థాన్ అసెంబ్లీలో రగిలిన రచ్చను చూస్తే అది అసెంబ్లీనా, లేక మేకల సంతా అనిపిస్తుంది. రాజేంద్ర సింగ్ గుడా తనతో తెచ్చిన ఓ ‘ఎర్ర డైరీ’ని సభలో ప్రదర్శిస్తూ ‘గెహ్లాట్ జాతకం ఈ డైరీలో ఉంది. ఆయన చేసిన అక్రమాలకు ఈ డైరీయే సాక్ష్యం. దీనిలో ఉన్నవి చదివితే గెహ్లాట్ ఎలాంటి వాడో మీకే తెలుస్తుంది. ఆయన జైలుకి వెళ్లక తప్పదు’ అంటూ పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయాడు. ఈ డైరీలో ఏఉందో అందరికి చెప్పేస్తానన్నాడు. ఆయన అలా అనేసరికి ఆ ‘రెడ్ డైరీ’ రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జాతీయ ఛానళ్లన్నీ బ్రేకింగ్‌లు వేసేసరికి రాజస్థాన్‌లో ఏదో జరిగిపోతోంది, ఆ డైరీలో కొంపలు ముంచే విషయాలేవో ఉన్నాయనే అంతా అనుకున్నారు. గుడా అలా అనగానే మిగిలిన కాంగ్రెస్ సభ్యులంతా ఒక్క ఉరుటున అతడి దగ్గరకు వచ్చి డైరీని లాక్కోవడానికి ప్రయత్నించారు. అది ఎవరికి అందకుండా గుడా దాచేయడం, ఎలాగైనా దాన్ని లాక్కోవాలని మిగిలిన వారు ప్రయత్నించడం, ఈ గలభా చాలాసేపే కొనసాగింది. ఈలోగా స్పీకర్ గుడాను బయటకు పంపివేయమని మార్షల్స్‌ను ఆదేశించడంతో అసెంబ్లీలో సద్దుమణిగింది కానీ, వెలుపల గందరగోళం కొనసాగింది. గుడా బయటకు వెళ్లగానే మీడియా వారిని పిలిచి జరిగిందంతా చెప్పడం, మళ్లీ ఆ రెడ్ డైరీని చూపడంతో అది కూడా దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. గుడా నోరు నొక్కేయడానికి గెహ్లాట్ అనుచరవర్గం చాలా ప్రయత్నించింది కానీ అతడు మరింతగా రెచ్చిపోయాడు. వారం రోజులుగా రోజుకో సంచలన ప్రకటనతో గుడా అందరిని ఆకర్షిస్తూనే ఉన్నాడు. అయితే ఆ రెడ్‌డైరీలో ఏముందనే విషయం మాత్రం వివరించకుండా అందరినీ ఊరిస్తున్నాడు. నిజానికి ఆ డైరీ అతడు రాసింది కాదు. గెహ్లాట్ రాసుకున్నదీ కాదు. ఆర్టీడిసి చైర్మన్‌గా ఉన్న ధర్మేంద్రరాథోడ్ అనే నాయకుడు రాశాడు. అతడు గెహ్లాట్‌కు అత్యంత సన్నిహితుడు.



రాజేంద్రసింగ్ గుడా

ముఖ్యమంత్రిగా గెహ్లాట్ ఏం చేసేవారో, ఎలా వ్యవహరించేవారో అన్నీఅతడికి బాగాతెలుసు. అంతలా తెలిసి ఉండడంతో, గెహ్లాట్‌కు చెందిన అనేక విషయాలు అతడు దానిలో రాసుకున్నాడు. మూడు సంవత్సరాల క్రితం 2020జులైలో ఇడి అధికారులు ధర్మేంద్ర నివాసాన్ని సోదా చేసినప్పుడు ఆ రెడ్‌డైరీ బయట పడింది. ఆ సమయానికి అక్కడే ఉన్న గుడా ఆ డైరీలోని కొన్ని పేజీలను సెల్‌ఫోన్ కెమెరాతో ఫొటో తీశాడో, లేక ఆ డైరీ పేజీలను చించి తెచ్చాడోగాని సరిగ్గా అలాంటి డైరీనే ఇప్పుడు ప్రదర్శిస్తున్నాడు. ఆ డైరీని తాను ఎవరికీ తెలియకుండా ధర్మేంద్ర ఇంటి నుంచి తెచ్చాననీ, దానిలోని పేజీలను చదువుతుంటే గెహ్లాట్ నిజస్వరూపం అర్థమయిందనీ చెబుతున్నాడు. గుడా వద్ద ఉన్న డైరీ ఒరిజినలా, డూప్లికేటా అనే సందేహం కూడా కాంగ్రెస్ వారిలో ఉంది. అది ఒరిజినల్ అయితే ఇంకా ప్రమాదం. డూప్లికేట్ అయితే ఒరిజినల్ ఎక్కడ ఉందో కనిపెట్టవలసిన అవసరం వారికి ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో మరికొందరు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. మాజీ డిప్యూటీ సిఎం అయిన సచిన్ పైలట్ గెహ్లాట్‌తో విభేదించి సొంత అజెండా ప్రకటించినప్పటి నుంచి గెహ్లాట్‌కు ఆయన పక్కలో బల్లెంలా మారాడు. ఆ సందర్భంగా తలెత్తిన సంక్షోభంలో తనను తాను రక్షించుకోవడానికి గెహ్లాట్ కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పారనీ, ఆ వివరాలన్నీ అందులో ఉన్నాయనీ విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. గెహ్లాట్‌తో పాటు ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ పేరు కూడా ఆ రెడ్‌డైరీలో ఉన్నదిట. వైభవ్ స్వయంగా వెళ్లి డబ్బు ఆ ఎమ్మెల్యేలకు ఇచ్చివచ్చాడనీ, ఆ వివరాలన్నీ దానిలో ఉన్నాయనీ తెలుస్తోంది. అవే నిజమైతే ఆ వివరాలు బయటపడితే గెహ్లాట్ పెద్ద ప్రమాదంలోనే చిక్కుకొంటారు. పదవి పోవడంతో పాటు, చట్టపరమైన శిక్షను కూడా ఎదుర్కోనవలసి వస్తుంది. అందుకే ఆయన కంగారు. ఆ డైరీ ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకోవాలని బిజెపి కూడా గట్టి వ్యూహమే పన్నుతోంది. రెడ్ డైరీ అంశాన్ని వాడుకొని ఎన్నికల ప్రచారంలో గెహ్లాట్ ప్రతిష్టను దెబ్బతీయాలన్నది బిజెపి వ్యూహం. రాష్ట్రంలో మహిళలపై లైంగికదాడులు పెరగడానికి కారణాలు కూడా ఆ డైరీలో ఉన్నాయని కూడా గుడా అంటున్నాడు. ప్రభుత్వ రహస్యాలు అనేకం ఆ డైరీ ద్వారా తనకు తెలిసాయనీ, వాటిని ఏదో ఒకరోజు బయటపెడతాననీ గుడా బెదరిస్తుండడంతో కాంగ్రెస్ నేతలు దిక్కుతోచని స్థితిలో కనిపిస్తున్నారు. కొన్ని నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండగా రేగిన ఈ వివాదం ఎటు తిరిగి ఎటు వెళ్తుందోనని అంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఉదంతం గెహ్లాట్‌ను మరింత సంక్షోభంలోకి నెట్టి వేసిందనే చెప్పాలి. దీని నుంచి బయటపడేందుకు ఆయన ఎటువంటి వ్యూహం అనుసరిస్తారో చూడాలి. ●

---

# మళ్లీ సైనిక కుట్ర

నైగర్

**గన్ని మోహన్**

సైనిక కుట్రలతో కునారిల్లుతున్న నైగర్‌లోని ప్రజాస్వామ్యం మరోసారి అదే కుట్రలకు బలైపోయింది. మహ్మద్ బజౌమ్ సారథ్యంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి ప్రెసిడెన్షియల్ గార్డ్స్ జనరల్ ఒమర్ టియానీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. సైనిక కుట్ర జరగడం నైగర్‌కు కొత్తకాకపోయినా, అధికారాన్ని సైనిక పాలకులు కైవసం చేసుకొన్న తీరును ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలన్నీ ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ గ్యుటెరస్ కూడా నైగర్‌లో తక్షణమే ఎన్నికలు జరిపించాలంటూ సైనికులకు సూచించారు. అయితే తిరుగుబాటు నాయకుడైన టియానీ సామాన్యుడు కాదు. తిరుగుబాటుకు సైన్యం కూడా మద్దతు ప్రకటించడంతో టియానీ విర్రవీగిపోతున్నాడు. ఫ్రాన్స్‌కు వలసదేశంగా ఉన్న నైగర్‌కు 1960లో స్వాతంత్ర్యం లభించింది కానీ, ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వం 2021 దాకా ఏర్పాటు కాలేదు. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభమే. చివరికి రెండేళ్లక్రితం మహ్మద్ బజౌమ్ నాయకత్వంలో తొలిసారి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఆ ప్రభుత్వాన్ని కూడా కూలదోసేందుకుఅప్పటి నుంచే ప్రయత్నాలు కూడా ఆరంభమయ్యాయి. గత బుధవారం (26, జులై) ప్రెసిడెన్షియల్‌గార్డ్స్ సభ్యులు అధ్యక్షుడు బజౌమ్ నివాసాన్ని చుట్టుముట్టడంతో మొత్తం దేశమంతా అట్టుడికిపోయింది. కొన్నిచోట్ల వీధిపోరాటాలు కూడా మొదలయ్యాయి. ఈ ముట్టడికి రెండునెలల ముందునుంచే కుట్ర అమలుకు కార్యాచరణ మొదలయింది. ఒమర్ టియానీ మద్దతుదారులు దేశంలోని కీలక ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ఆరంభించారు. అప్పుడే అందరిలో అనుమానాలు మొదలయ్యాయి. టియానీని బాధ్యతల నుంచి తప్పించేందుకు అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రావడంతో హఠాత్తుగా ఏదో జరగబోతున్నదనే అంతా అనుమానించారు. అతడిని బాధ్యతల నుంచి తప్పిస్తే, దానిని తాము అంగీకరించబోమంటూ సైన్యంలోని ఓ వర్గం బాహాటంగానే ప్రకటించింది. టియానీ తిరుగుబాటు కుట్రలను గమనించిన కొన్ని పొరుగు దేశాలు, ముఖ్యంగా ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం నెరపడానికి ముందుకు వచ్చింది. అలానే బెనిన్ కూడా. బెనిన్ అధ్యక్షుడు ప్యాట్రిస్ టలోన్ గతనెల బజౌమ్ వద్దకు వచ్చి తమకు కలుగుతున్న అనుమానాల గురించి చర్చించడంతో సమీపభవిష్యత్తులో ఏదో జరుగనున్నదనే అంతా భావించారు. దేశ ఆర్థిక పరిస్థితి గతరెండేళ్లుగా బాగా క్షీణించిందనీ, అలానే శాంతి భద్రతల పరిస్థితి కూడా బాగా క్షీణించిందనీ, బజౌమ్‌ను అధికారంలో కొనసాగనిస్తే దేశం అల్లకల్లోలమవుతుందనీ టియానీ తరచుగా ఆరోపణలు చేయడం కూడా అందరిలో అనుమానాలు పెంచింది. చివరికి అదే నిజం చేస్తూ ప్రెసిడెన్షియల్ గార్డ్స్ సభ్యులు గతవారం అధ్యక్షభవనాన్ని తమ స్వాధీనంలోకి తీసుకొని



ఒమర్ టియానీ

బజౌమ్, అతడి భార్యను నిర్బంధించడంతో ప్రజాస్వామ్య పాలనకు మరోసారి తెరపడింది. అధ్యక్ష భవనంతోపాటు కీలక రక్షణసంస్థలు, ప్రభుత్వ టీవీ కేంద్రాన్ని సైతం టియానీ అనుచరులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ దారుణఘటనలు జరిగిన వెంటనే విదేశీశాఖమంత్రి హస్సౌమి మస్సౌద్ స్పందిస్తూ ‘సైనిక కుట్రను మేం అంగీకరించం. బజౌమే ఇంకా అధ్యక్షుడు. అధ్యక్షభవనం నుంచి సైనికులు వెంటనే వెళ్లిపోవాలి’ అంటూ హెచ్చరించారు. తిరుగుబాటు నాయకులు ఆ విన్నపాన్ని మన్నించారని చెప్పలేం కానీ, అధ్యక్షునికి, అతడి భార్యకు ఎలాంటి హాని తలపెట్టలేదని మాత్రం తెలుస్తోంది. తిరుగుబాటు నాయకులు తమని తాము ‘నేషనల్ కౌన్సెల్’గా కూడా పిలుచుకొన్నారు. రాజ్యాంగం అమలు ఉండదనీ, గతంలోని ప్రభుత్వ సంస్థలన్నిటిని రద్దు చేస్తున్నామనీ తిరుగుబాటు నాయకులు ప్రకటించడం కూడా సంచలనం సృష్టించింది. కొత్తగా ఏర్పడిన ‘మిలటరీ కౌన్సెల్’కు తానే అధిపతినంటూ టియానీ గత శుక్రవారం టీవీ ద్వారా చేసిన ప్రకటన కూడా ఎంతో సంచలనం కలిగించింది. పశ్చిన ఆఫ్రికాలో రష్యా ప్రభావం అధికం కావడం కూడా ఈ తిరుగుబాటుకు కారణమని తెలుస్తోంది. నైగర్‌లో మళ్లీ సైనిక పాలన ఏర్పడడాన్ని కెన్యా కూడా వ్యతిరేకిస్తోంది. ఈ తిరుగుబాటు వల్ల పశ్చిమాఫ్రికాలో తిరిగి సంక్షోభం ఏర్పడుతుందనీ, తిరుగుబాటుదారులు అధ్యక్షుడిని వెంటనే విడుదల చేసి తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలనీ కెన్యా అధ్యక్షుడు విలియం రుటో ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్పాలని యూరోపియన్ యూనియన్ కూడా ప్రకటించింది. టియానీ తన విధానం మార్చుకొనకపోతే తాము అందించే ఆర్థిక సహాయాన్ని ఆపివేస్తామని కూడా హెచ్చరించింది. సైనిక కుట్ర తర్వాత నైటర్‌లో ప్రజల ప్రజాస్వామ్య హక్కులన్నిటికి విఘాతం ఏర్పడిందనీ, అందువల్ల తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడాలనీ ‘హ్యూమన్ రైట్స్ వాచ్’ కూడా అభిప్రాయపడింది. ఎప్పటిలోగా తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తారో చెప్పాలంటూ హెచ్‌ఆర్‌డబ్ల్యూ గట్టిగా అడిగింది. బజౌమ్ అధ్యక్షుడైన తర్వాత గత రెండేళ్లలో రెండుసార్లు కుట్రలు వెలుగులోకి వచ్చాయి. సైనికదళాల చీఫ్ జనరల్ అబ్దుసిడికూ ఒక ప్రకటన చేస్తూ దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడం వల్లనే తిరుగుబాటు జరిగిందని పేర్కొన్నారు. పేదదేశమైన నైగర్‌లో రెండుకోట్ల జనాభా ఉండగా, దానిలో మూడోవంతు ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారిలో మహిళలు, పిల్లలు ఎక్కువని తెలుస్తోంది. అధికార సంక్షోభం పరిష్కారం కాకపోతే ఆహారసంక్షోభం పెరిగిపోతుంది గనుకఐరాస, ఇతర మిత్రదేశాలు నైగర్‌లో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేయవలసి ఉంది. ●

---


# మాదకద్రవ్యాల నియంత్రణలో సామాజిక బాధ్యత అవసరం

**నరేందర్ రాచమల్ల**

శారీరక, మానసిక రుగ్మతలను ఉపశమింప చేయడానికి వైద్య అవసరాల నిమిత్తం వినియోగించే మాదకద్రవ్యాలను ప్రపంచీకరణలో భాగంగా మాదకద్రవ్యాల మమహ్మారి వేగంగావిస్తరించి, యువతను దారి మళ్లించి, వారి శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తూ, సరికొత్త రుగ్మతలనుకొని తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థికరంగాల్లో వస్తున్న నూతన పోకడలు, ప్రజల సౌకర్యాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడినా కూడా ఏదోఒక అసంతృప్తితో నలిగిపోతూ ముఖ్యంగా యువతలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగానికి పాల్పడుతుండడం వలన తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలు దూరమైపోవడంతో అభద్రతాభావం, నిరాశనిస్పృహలు, మానసిక ఒత్తిడి పెరిగిపోయి సతమతమవుతూ ఉపశమనం కోసం సిగరెట్లు, గుట్కా, మద్యంతో మొదలై క్రమక్రమంగా మాదకద్రవ్యాలు, మత్తుమందుల సేవనానికి బానిసలవుతున్నారు. మొదట అప్పుడప్పుడు జరిగే ఈ తతంగం కొంత కాలానికి అలవాటుగా మారిపోయి ఈ అనుభూతిని ఉపశమనాన్ని తరుచుగా పొందడానికి తహతహలాడుతూ ఆ క్రమంలో మోతాదు పెంచితే గాని, మొదట పొందిన అనుభూతిని, ఉపశమనాన్ని పొందలేని స్థితికి నెట్టివేయబడుతున్నారు. ఈ మాదకద్రవ్యాలు లభించనప్పుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతూ వికృత చేష్టలకు పాల్పడే అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు విశదీకరిస్తున్నారు. ఈ మాదక ద్రవ్యాల వినియోగ సంస్కృతిని సంపన్న కుటుంబాల పిల్లలు ఒక ఫ్యాషన్‌గా భావిస్తుండడం, వీరితో ఫ్రెండ్షిప్ పేరుతో సన్నిహితులైన మధ్య తరగతి పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించే మార్గం కోసం చైన్ స్నాచింగ్‌లకు పాల్పడడంతోపాటుగా దొంగతనాలు, కిడ్నాప్‌లకు కూడా వెనుకాడడం లేదు. కొందరు మొదటగా తమ స్నేహితులను ఈ అలవాటుకు గురిచేసి డ్రగ్స్‌తోనే జీవితం, డ్రగ్స్ లేనిదే జీవితం లేదు అంటూ ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఎంతటి నేరానికైనా ఒడిగడుతున్నారు. ఈ దుశ్చర్యలకు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, మానసిక పరిస్థితి, పరిసరాల ప్రభావం, తల్లిదండ్రుల మధ్య, తల్లిదండ్రులకు పిల్లల మధ్య బలహీనమైన సంబంధాలున్న కుటుంబాలలోని పిల్లలే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, తదితర దేశాలలో జరిగిన పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే బాగా అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విషయం సర్వసాధారణం అనిస్పష్టంగా గోచరిస్తుంది. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇతర దేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు లభించకపోవడం, అశ్లీల సినిమాలు, స్వీయ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లేని వ్యక్తులతో పరిచయాలు, పాశ్చాత్య నాగరికత పోకడలు వంటివి ఈ రుగ్మతకు ప్రధానమైన కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జనాభా ఏ విధంగా పెరిగిపోతుందో అదే రీతిలో ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలు, మత్తు మందులను వినియోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. కానీ తగ్గడం లేదు. ఈ మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిలో అధిక శాతం 15-30 సంవత్సరాలలోపు వారే అధికంగా ఉంటున్నారని, మరీ ముఖ్యంగా కొన్ని యూరోపియన్, అమెరికా వంటి దేశాలలో ఈ డ్రగ్స్ వినియోగ సంస్కృతి పాఠశాలలోని విద్యార్థుల స్థాయి నుండి మొదలవుతోందని నేర పరిశోధన సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ మాదకద్రవ్యాలు తీసుకునే అలవాటు వలన ఒక వ్యక్తికే కాదు. కుటుంబానికి, ప్రపంచ శాంతి భద్రతలకు తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. మనదేశంలో కూడా ప్రతి సంవత్సరం టన్నుల కొలది డ్రగ్స్ సేవిస్తున్నారని అంచనా. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లుగా సులభంగా కోట్లాది రూపాయలు సంపాదించే అవకాశంగా ఈ వ్యాపారంపై మక్కువ చూపిస్తూ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. గతంలో మధ్య, తూర్పు దేశాల నుండి పశ్చిమ దేశాలకు జరిగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో మన దేశం కూడా అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం జరగడం శోచనీయం. చట్టబద్ధంగా వైద్య అవసరాల నిమిత్తం దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గసగసాల వంటి పంటలను పండించడానికి కల్పించిన



అవకాశాన్ని దుర్వినియోగపరుస్తూ అక్రమార్జన కోసం అక్రమ వ్యాపారం చేస్తున్నారు. మనదేశంలో ఢిల్లీ, ముంబై లాంటి రద్దీగా ఉండే నగరాల్లో మొదలైన డ్రగ్స్‌వాడకం దాదాపుగా అన్నిప్రధాన నగరాలకు విస్తరించింది. ఈ డ్రగ్స్ తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితి బలహీనపడటం, నిగ్రహం కోల్పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, చేసే పని పట్ల ఆసక్తి చూపకపోవడం, ప్రతి చిన్న పనికి అలసటకు గురికావడం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, క్షయ వంటి శారీరక వ్యాధులకు తీవ్రమైన మానసిక రుగ్మతలకు గురికావడం, మాటల్లో, చేతల్లో తడబాటు ఏర్పడి తనపై తనకే అదుపులేకపోవడం, చదువుపై శ్రద్ధ తగ్గడం, తరుచుగా అభ్యసనా తరగతులకు గైర్హాజర్ కావడం, పరీక్షల్లో అపజయం ఒంటరితనంతో ఫీలవుతూ సామాజిక సంబంధాలకు దూరమవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు ఎందరో. ఈ మాదక ద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని, అతడి ఉత్పాదక శక్తిని, సృజనాత్మకతను, ఉత్సాహాన్ని, నీరుగారుస్తూ మానవ వనరుల విధ్వంసానికి దారి తీయడం జరుగుతుంది. అంతేకాదు వీరివలన దేశానికి, ప్రపంచానికి ఏ మేరకు నష్టం కలుగుతుందో అంచనా వేయడం కూడాకష్టతరమైన అంశం. దీనితోపాటు ఈమాదకద్రవ్యాల వ్యాపారం వలన చేకూరే కోట్లాది రూపాయలు తీవ్రవాదసంస్థల కార్యకలాపాలకు తోడ్పడుతున్నాయనే ఊహాగానాలు, ఆరోపణలు, లేకపోలేదు. ఇవే గనుక నిజమైతే జాతీయ భద్రతకు ఏర్పడే ముప్పుఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి. 1949 సంవత్సరంలోనే మన భారత ప్రభుత్వంఈ సమస్యను గుర్తించి, 1959 సంవత్సరం నాటికి నల్లమందు వంటి డ్రగ్స్ అక్రమ వినియోగాన్ని అరికట్టాలని నిర్ణయించింది. 1985లోమత్తుమందులు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కూడా చేసింది. ఈ చట్టంప్రకారం డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రెండు లక్షల వరకు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మాదకద్రవ్యాల నిరోధక సంస్థను కూడా ఏర్పాటుచేసి కస్టమ్స్ ఎక్సైజ్ విభాగాల్లో నిఘా సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. మాదకద్రవ్యాలు సేవించిన వారికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ విషయమైన మనదేశం సార్క్ దేశాల సమావేశాల్లో పాల్గొంటూ మాదకద్రవ్యాల నిరోధించడానికై తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థతోనూ, వివిధ దేశాలకు చెందిన అధికారులతోనూ సమన్వయంతోనూ పనిచేస్తోంది. సమాచార, ప్రసార సాధనాల ద్వారా వంటి నినాదాలతో, వీడియో క్లిప్పింగ్‌లతో డ్రగ్స్‌వలన కలిగే దుష్ఫలితాలను ప్రసారం చేస్తోంది. డ్రగ్స్‌పట్ల ప్రపంచ ప్రజలను అప్రమత్తం చేయాలనే సంకల్పంతో ఎన్నిచర్యలు చేపట్టినా చట్టానికి దొరకకుండా ఆధునిక మార్గాలలో డ్రగ్స్‌వ్యాపారం చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న సంఘటనా దృశ్యాలను నిత్యం వార్తాఛానల్స్‌లో చూస్తూనే ఉన్నాం. 1986లో కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ చేసిన సూచనల మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయంతో, కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో అనేక రాష్ట్రాలలో కౌన్సిలింగ్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యసదుపాయాలు అందిస్తోంది. ఈ మాదక ద్రవ్యాలను అరికట్టడంలోనూ భాగంగా మనదేశం పరిధిలో మొదటగా మనం దీనిని ఒక జాతీయ సమస్యగా గుర్తించాలి. ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కుటుంబం, స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనది. డ్రగ్స్ తీసుకొనే అలవాటును చట్టం నేరంగా పరిగణించినప్పటికీ మనం వారిని నేరస్తులుగా చూడకుండా ఒక మానసిక బలహీనతగానే పరిగణించాలి. వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పాఠశాల పరిధిలో, ఉపాధ్యాయులు, కళాశాల పరిధిలో అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ పరిధిలో విధులు నిర్వహించే వివిధ ఉన్నతాధికారులు ఎవరి పరిధిలో వారు డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలపై సామాజిక బాధ్యతతో సదస్సులు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని జాగృతం చేయడానికి ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి. ●



# గుంటూరు వార్త

## శ్రీ అమరేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ సంభవి శివాజీ షిండే



**అమరావతి, జూలై 29 ప్రభాతవార్త :** శ్రీ స్వామివారి దేవస్థానంలో రాజస్థాన్ రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ సంభజి శివాజీ షిండే శనివారం శ్రీ అమరేశ్వరస్వామి వారి దర్శనమునకు విచ్చేయగా దేవస్థానం కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక ప్రదోష కాల పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం, స్వామి వారి శేషవస్త్రం, స్వామి వారి ప్రసాదం అందజేయడం జరిగింది.

## అధ్వానంగా బోయపాలెం-కొండవీడు కోట రోడ్డు

**యడ్లపాడు, జులై 29, ప్రభాతవార్త :** సీఎం జగన్ మోహనరెడ్డి జేబులు నింపుకునే వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారో అదేవిధంగా స్దానిక మంత్రి రజని కూడా ఏ పనులు చేస్తే డబ్బులు వస్తాయో వాటిపైనే శ్రద్ద పెడుతున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అరోపించారు. శనివారం మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో ముస్లిం సోదురులందరూ మసీదు వద్దకు విచ్చేసిన సందర్బంగా ప్రార్దనలు నిర్వహించి తదుపరి బోయపాలెం గ్రామంలోని చెరువులను తలపిస్తున్న రహదారులను పరిశీలించి మంత్రి రజనికి ప్రత్తిపాటి చాలెంజ్ విసిరారు. నియోజకవర్గంలో రహదారులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో తెలపడానికి బోయపాలెం కోండవీడు రహదారి మచ్చుతునక మాత్రమేనని అన్నారు. ఎన్ని రహదారులు ఉన్నాయో వాటిలో ఎన్ని అధ్వానంగా ఉన్నాయో రజనికి తెలుసా అని ప్రశ్నించారు. గడప గడపకు వెళ్లినప్పుడు ఈ రహదారులు కనిపించలేదా అన్నారు. వైకాపా పాలనలో ఎక్కడైనా ఒక్క రహదారినైనా వేశారేమో రజని చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన రహదారులు నిర్మి ంచబట్టే నాలుగేళ్లుగా వైకాపా నేతలు వాటిపై తిరగగలిగారని అన్నారు. ప్రస్తుతం రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయన్నారు. రహదారుల దుస్దితిపై ప్రజలంతా తిట్టుకుంటున్నారని, గర్భిణీలు అయితే రహదారులపైనే ప్రసవించే పరిస్దితి వచ్చిందన్నారు. వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని, రహదారులు మంజూరు చేయించి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మి ంచాలనే అలోచన చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చందాలు వేసుకుని ప్రజలే రహదారులకు మరమ్మత్తులు చేసుకోవాల్సిన పరిస్దితి తెచ్చారన్నారు. కొండవీటికి వెళ్లే రహదారులు మరమ్మత్తులు చేయలేనివారు కొండవీటిని పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. గతంలో కొండవీడు ప్రాంతానికి వెళ్లే అన్ని మార్గాలను రెండు లైన్లరోడ్లుగా మంజూరూ చేశామని, వాటిని ఎందుకు రద్దు చేశారో తెలపాలన్నారు. పనులను చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ కరిముల్లా, కందిమల్ల రఘురామారావు, మద్దినేటి సుబ్బారావు, గ్రామ అధ్యక్షులు రాజు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బోయపాలెం గ్రామం నుండి సంగం పోవు రహదారిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## ఘనంగా మొహర్రం ఉత్సవాలు

**కొండవీడు(యడ్లపాడు) జులై 29, ప్రభాతవార్త :**

ఇమామ్ హుసేన్ సంస్మరణార్ధం ముస్లిం సోదరులు 10వ రోజు పవిత్రంగా జరుపుకొనే పెద్దషరగర్(ఊరేగింపు)మరియు అగ్ని గుండంలో నడక వంటి కార్యక్రమాలను ఘనంగా శుక్రవారం అర్ధ రాత్రి నిర్వహించారు. చారిత్రిక ప్రాధాన్యం కలిగిన కొండవీడులో పూర్వీకులు కాలం నుంచి మొహరంను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొ న్నారు. మొహరం పండుగకు అత్యంత ప్రాధాన్యమిచ్చే షియా తెగకు చెందిన వారు ఇక్కడ అధికంగా ఉండటంతో ఇక్కడి ముస్లింలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పూర్వీకుల అచారాలను భక్తి శ్రద్ధలతో అచరించుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి విచ్చేసి, పీర్లను దర్శించుకొని అగ్ని గుండంచుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమాలు అసలి ఘట్టం శుక్రవారం తెల్లవారుజాము వరకు నిర్వహించారు. అగ్నిగుండములో పీర్లు పట్టుకొని విశాలంగా పరచిఉన్న నిప్పుల గుండములో ముజావర్లు ఉపవాసాలతో ఉండి హుస్సేన్, హుస్సేన్‌లను స్మరిస్తూ పూలపాన్పుపై తిరుగాడినట్లు నడుచు దృశ్యాన్ని తిలకించుటకు అప్రాంతం అంతయు కిక్కిరిసిపోయింది. ముజావర్లతోపాటు మొక్కులు ఉన్న మరో కొంతమంది తిరిగారు. భారీగా ప్రజలు వచ్చి తిలకించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టే బుల్స్, మరో ఇరవై మంది కానిస్టేబుల్స్ విధులు నిర్వహించామని ఎస్సై పి సురేష్ తెలిపారు.



## సాగుకు సన్నద్ధమైన రైతులు

**కారంపూడి, జూలై 29 ప్రభాతవార్తః**

వ్యవసాయ పనులకు రైతులు సిద్ధమయ్యారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఇప్పటి వరకు సరైన వర్షాలు లేని కారణంగా బోర్ల కింద పత్తి పంట సాగు చేశారు. మండలంలో 12343 హెక్టార్ల సాగు భూమి ఉండగా, 437 హెక్టార్లలో పత్తిపంట సాగు చేశారు. గత పది రోజుల నుంచి బంగాళాఖాతంలో ఏర్పడి అల్పపీడనం

### ఖరీఫ్‌లో ఆరుతడి పంటలకు మొగ్గుచూపుతున్న రైతులు

కారణంగా వర్షాలు కురవడంతో రైతులు పొలాల బాట పడ్డారు. తమ పొలాలను దున్నుకొని ఆరుతడి పంటలు సాగుచేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మండలంలోని పేటసన్నిగండ్ల, చిన కొదమగుండ్ల గ్రామాల్లో రైతులు వరిగ పంటపై దృష్టి పెట్టారు. వెయ్యి హెక్టార్లలో మిర్చి పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే నర్సరీల నుంచి మిరపనారు కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు రైతులు తమ పొలాల్లో మిర్చి నారును పెంచుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా ఈసారి మిర్చి పంట సాగు ఆలస్యమైంది. ఆగష్టు మొదటి వారం నుంచి మిర్చి పంటను సాగు చేయనున్నారు. ప్రభుత్వం పప్పు దినుసుల పంటలకు ప్రాధాన్యతనివ్వాలని రైతులు కోరడంతో 500



పొలాల్లో విత్తనాలు జల్లుతున్న వ్యవసాయ కూలీలు

హెక్టార్లలో కంటి పంట సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. కంది పంటకు సంబంధించి ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు రైతులకు సబ్సిడీపై 700 కంది విత్తనాల సంచులను అందించారు. పప్పు దినుసులు సాగు చేస్తే గిట్టుబాట ధర వస్తుందని వ్యవసాయ శాఖాధికారులు అవగాహన కల్పించడంతో రైతులు ఆ దిశగా కందిపంట సాగుకు మొగ్గుచూపారు. ప్రత్యామ్నాయ పంటగా రాగి పంటను ఈ సారి మండలంలోని రైతులు సాగు చేయాలని తెలపడంతో రాగి పంట సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నట్లు



పొలం దున్నుతున్న రైతు

తెలుస్తోంది. 500 హెక్టార్లలో రాగి పంటకు రైతులు శ్రీకారం చుట్టారని, గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ సహాయకులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు రాగి జావను మెనూగా ప్రకటించింది. వ్యవసాయ శాఖాధికారులు రాగి పంటకు సంబంధించి రైతులకు సలహాలు ఇస్తున్నారు. సాగర్ జలాలు వస్తే కానీ వరి పంటపై రైతులు దృష్టి పెట్టనున్నారు. ఇప్పటికే శ్రీశైలం జలశయానికి భారీగా నీరు చేరిందని జలవనరుల శాఖాధికారులు తెలుపుతున్నారు. సాగర్ జలాశయానికి నీరు వస్తే కుడి కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. సాగర్ నీరు ఈ సారి ఆలస్యంగా విడుదల చేస్తారని తెలుస్తుంది.

## నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారం చేస్తున్న నరేంద్ర

**పొన్నూరు,జూలై 29,ప్రభాతవార్త:**

పాల ఉత్పత్తిదారులకు ఇవ్వాల్సిన డబ్బులను, బోనస్‌ను ఇవ్వకుండా మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మళ్ళీ రోడ్డు విస్తరణలో భవన యజమానులను మోసం చేసేందుకు నిస్సిగ్గుగా కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆరోపించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణలో భవనాలు, స్థలాలు కోల్పోతున్న భవన యజమానులకు ప్రభుత్వం బాండ్లు ఇస్తుంటే, బాండ్లు వద్దని నగదు ఇవ్వాలని నరేంద్రకుమార్ డిమాండ్ చేయడం, భవన యజమానులతో డిమాండ్ చేయిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నరేంద్రకుమార్ జీవితం మొత్తం ప్రజలను మోసం చేయడమేనన్నారు. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వమే భవన యజమానులకు నష్టపరిహారం కింద బాండ్లు ఇస్తామని చెప్పి జీవో తెచ్చారని, అదే నరేంద్రకుమార్ ఇప్పుడు నగదు కావాలని అడగడం ఏంటని ప్రశ్నించారు. దేవాదాయ, వక్ఫ భూములను 22ఎ లిస్టులో పెట్టించింది అప్పట్లో టిడిపియేనన్నారు. అప్పట్లో నరేంద్రకుమార్ 22ఎ లిస్టులో నుంచి పేర్లను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నం చేయలేదన్నారు. నరే ంద్రకుమార్ అధికారంలో వున్నప్పుడు 2015లో భవన యజమానులతో సమావేశం ఏర్పాటు చేస్తారు..... 2016లో భూములను 22ఎలిస్టులో చేర్పిస్తారు....2018లో నగదు ఇవ్వడం బాండ్లు ఇస్తామని జీవోలు తెస్తారు. ఇప్పుడేమో వాటిని అమలు చేస్తుంటే వ్యతిరేకిస్తారు. అంటే ప్రజలను ఎవరు మోసం చేస్తున్నారో ప్రజలకు అర్ధమైందన్నారు. భవన యజమానులు నరేంద్రకుమార్ మాయలో పడి మోస పోవద్దని హితవు పలికారు. టిడిపి అధికారంలో వుండగా తెచ్చిన జీవో ప్రకారమే భవన యజమానులకు బాండ్లు ఇస్తున్నామని, భవన యజమానులకు మేలు చేసే ఉద్దేశంతోనే రిపేరు ఖర్చుల కింద ముఖ్యమంత్రి నుంచి ప్రత్యేక గ్రాంటు తెచ్చి అందిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక గ్రాంటు కూడా రాష్ట్రంలో ఎక్కడా ఇవ్వలేదన్నారు. ఒక్క పొన్నూరుకు తప్ప అని చెప్పారు. రోడ్ల విస్తరణ జరగడం వల్ల పొన్నూరు అభివృద్ధి చెందుతుందని, 22ఎలిస్టులో వున్న పేర్లను తప్పించడం ద్వారా వారు క్రయ విక్ర యాలు చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నాయకులు

నరేంద్రకుమార్ కుట్రపూరితంగానే 22ఎలిస్టులో వున్న పేర్లను తొలగించకు ండా అభివృద్ధి చెందకుండా ఉండేందుకే కక్ష కట్టారన్నారు. భవన యజమానులకు, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఒక్క వైకాపా మాత్రమేనన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రూ.19కోట్లు తెచ్చానని చెప్పిన నరేంద్రకుమార్ రూ.5కోట్లు కాంట్రాక్టర్ నల్ల బుచ్చయ్యకు అప్పగించడం నిజం కాదా? అని ప్రశ్నించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు మధ్యలో డివైడర్ వేయించి రూ.3.80కోట్లు కేటాయించడం వాస్తవం కాదా? అన్నారు. నరేంద్రకుమార్ అధికారంలో వున్నప్పుడు నిధులను పప్పు బెల్లాల్లాగా తన అనుయాయులకు కట్టబెట్టి ఇప్పుడేమో ఏదేదో మాట్లాడుతున్నాడన్నారు. భవన యజమానుల చేత కోర్టులో కేసు వేయించి అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. నరేంద్ర అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా, తాను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక అడ్డుపడుతు న్నారన్నారు. భవన యజమానులు కోర్టుకు వెళితే కోర్టు మూడు వారాల లోపు భవన యజమానుల సమస్యలు పరిష్కరించాలని సూచించింద న్నారు. అయితే టిడిపి నాయకులు మాత్రం విస్తరణ పనులపై కోర్టు స్టే ఇచ్చిందని, స్టేటస్‌కో ఇచ్చిందని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. భవన యమానులను తాము ఎవరమూ భయపెట్టలేదని, జరగని దాన్ని జరిగినట్లు పదే పదే చెప్పి నిజం చేయాలనుకొనే దుష్ట స్వభావాన్ని టిడిపి నాయకులు మానుకోవాలన్నారు. భవన యజమానులు నరేంద్రకుమార్ మాటలు వినవద్దని, యజమానులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పొన్నూరును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడమే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. నరేంద్రకుమార్ కూడా ప్రజలను మోసం చేసే పనిని మానుకోవా లని హితవు పలికారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణ రావు, వ్యవసాయసలహా కమిటి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరికల కృష్ణమోహన్, నాయకులు దేవరకొండ గోపి, కందుల వెంకట సుబ్బారావు, గేరా సంజీవ్, గోపిశెట్టి వాసు, మల్లెల రాజు తదితరులున్నారు.

**కన్న బిడ్డ చదువు కోసమో.. విధి వక్రించి వైద్యం కోసమో.. తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు కోసమో.. నిత్యం మధ్య తరగతి కుటుంబీకుడు నరకయాతన పడుతుంటాడు.. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటిన తరుణంలో చాలీచాలని జీతంతో కుటుంబపోషణ భారమై తల్లడిల్లిపోతాడు.. ఒక్క పూటైనా పచ్చడన్నం దొరికితే చాలని సర్దుకుపోతాడు.. అదే సమయాన అనుకోని ఆపద ఎదురైతే... తానుంటున్న వీధి చివరో.. కాలనీ చివరనో ఉన్న ఫైనాన్స్ పైశాచికుడు రంగంలోకి దిగుతాడు.. వ్యక్తి అవసరాన్ని బట్టి వడ్డీ లెక్కలు కడతాడు.. తన వద్దకు రుణం కోసం వచ్చిన వ్యక్తి అవసరాన్ని, అతనికున్న ఆస్థిపాస్తులను మొదటగా బేరీజు వేసుకుంటాడు.. అతని వద్ద నుంచి ఆధార్, పాన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ తదితర డాక్యుమెంట్లతో పాటు రుణాన్ని బట్టి ఇళ్లో, స్థలమో, పొలమో తాకట్టు పెట్టుకుంటాడు.. అంతటితో ఆగక ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయించుకుంటాడు.. అది మొదలు వడ్డీ రూపేణా ఉన్నదంతా ఊడ్చేసి రోడ్డున పడేస్తాడు.. మాచర్ల పట్టణంలో తరచూ ఇటువంటి సంఘటనలు తారసపడుతూనే ఉన్నాయి..**

# మాచర్లలో మాఫియా



మాచర్ల పట్టణ ఏరియల్ వ్యూ

**మాచర్ల, జూలై 29 ప్రభాతవార్తః**

**రోజు వారీకో లెక్క.. వారానికో లెక్క..**

ఈ ఫైనాన్స్ పైశాచికులు అధికంగా మధ్య తరగతి, రోజు వారీ కూలీలు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారులను టార్గెట్ చేసుకుంటారు.. రూ. 500 నుంచి వ్యక్తి జీతం, ఆదాయాన్ని బట్టి రూ. 5 వేలు, రూ. 20 వేలు దాకా ఇస్తుంటారు.. వ్యాపారం జోరుగా సాగే టిఫిన్ బండ్లు, బడ్డీ దుకాణాల వారికైతే రూ. 50 వేల దాకా ఇస్తారు. డబ్బులు ఇచ్చే సమయంలో రోజు వారీ, వారం అంటూ తన వద్ద ఉన్న స్కీములను వివరిస్తాడు. ఒక్కో స్కీమును బట్టి రోజుకు రూ. 10 నుంచి రూ. 50ల వడ్డీ కూడా వసూలు చేస్తున్నారు. రూ. 500 తీసుకున్న వ్యక్తి రోజుకు రూ. 100 చొప్పున చెల్లిస్తూ వారానికి రూ. 700 జమ చేయాల్సి ఉంటుంది. రూ. 5 వేలు తీసుకున్న వ్యక్తి వారానికి తీసుకున్న అసలుతోపాటు మరో వెయ్యి అదనంగా కలిపి ఇవ్వాలి. లేదంటే మరుసటి వారం అసలుకు రూ. 2 వేలు కలిపి ఇవ్వాలి. తీసుకున్న డబ్బును బట్టి చెల్లించాల్సి ఉంటుంది.. ఇలా వడ్డీలు రూపేణా పేదవాడి రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు ఈ ఫైనాన్స్ పైశాచికులు.. నిసిగ్గుగా నిలువుదోపిడికి తెగబడుతున్నారు.

**ఫైనాన్స్‌పైశాచికత్వం**

**అధిక వడ్డీలతో అడ్డగోలు వసూలు**

**సామాన్యులు, చిరు వ్యాపారులే టార్గెట్**

**రోజు వారీ స్కీములతో అక్రమ దందా**

**చితికిపోతున్న మధ్య తరగతి బతుకులు**

**కొద్ది రోజులకే విశ్వరూపం బట్టబయలు..**

కన్న బిడ్డల చదువుకో, కుటుంబీకులకు జ్వరమో, జబ్బో చేస్తేనో, వ్యాపారం వృద్ధి చేసుకుందామనో ఈ మధ్య తరగతి వ్యక్తులు ఫైనాన్స్ పైశాచికులను ఆశ్రయించక తప్పని పరిస్థితి. కష్టపడి అప్పు తీర్చేయొచ్చని బావించి అవసరం తీరడానికి అప్పు తీసుకుంటాడు ఈ మధ్య తరగతి వ్యక్తి. డబ్బు ఇచ్చేటప్పుడు ఒక విధమైన నిబంధనలు చెప్పిన పైశాచికుడు తరువాత విశ్వరూపం చూపిస్తాడు. రోజూ వారీ సమయానికి కట్టవలసిన డబ్బు ఒక గంట ఆలస్యమైనా సరే లేట్ ఫెనాల్టీ అంటూ కొత్త రాగం పాడతాడు. రోజు గడిస్తే మరో రేటు చెబుతాడు. ఇలా వడ్డీ రేటు పెంచుకుంటూ పోతాడు. రోజులు గడిచే కొద్దీ పైశాచికుడు వికృతచేష్టలు ప్రదర్శిస్తాడు. ఫోన్లు చేసి బెదిరిస్తుంటాడు. కొంత సమయం కావాలని అడిగితే ససేమిరా అంటాడు. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ఎత్తకుంటే డబ్బు తీసుకున్న వ్యక్తి కుటుంబసభ్యులకు ఫోన్ చేస్తాడు.. వారి బంధువులకు ఫోన్ చేస్తాడు. అదీ కాకుంటే ఇంటి ముందు వాలిపోతాడు. వీధి వాసులకు, కాలనీ వాసులకు తెలిసేలా స్వరం పెంచి రెచ్చిపోతాడు.. నానా యాగీ చేస్తాడు. డబ్బు తీసుకున్న వ్యక్తి ఇంట్లో లేకుంటే ఇంట్లో ఉన్న మహిళలను టార్గెట్ చేస్తాడు. నోటికొచ్చింది మాటాడతాడు. ఉన్న పరువంతా రోడ్డున పడేస్తాడు. దండం,

>> 8

# ఘనంగా కత్తిపద్మారావు జన్మదినోత్సవ వేడుకలు

**పొన్నూరు, జూలై 29, ప్రభాతవార్త:** సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేస్తే నేడు మహామహోపాధ్యాయ, అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు కృషి చేస్తున్నారన్నారు. స్థానిక లుంబినీ వనంలో డాక్టర్ కత్తి పద్మారావు 70వ జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కత్తిపద్మారావు జన్మదినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజంలోని అసమానతలు, కుల వ్యవస్థ రూపుమాపాలని డాక్టర్ కత్తి పద్మారావు సమాజంలో చైతన్యం తెస్తునా న్నరన్నారు. చందూరు, కారంచేడు తదితర సంఘటనలప్పుడు బాధితుల పక్షాన ఉద్యమాలు నడిపి న్యాయం జరిగే విధంగా చేసిన ఘనత డాక్టర్ కత్తిపద్మారావుకే దక్కుతుంద



న్నారు. సమానత్వమే మానవ జీవన దర్శనము అని నమ్మి బుద్ధుని మార్గంలో, అంబేద్కర్ యొక్క ఆలోచనా విధానంలో నిలువెత్తు పోరాటమై నిలిచిన నాయకుడు కత్తి పద్మారావు అని చెప్పారు. దేశంలో అత్యున్నతమైన మహోపన్యాసకుల్లో డాక్టర్ కత్తిపద్మారావు ప్రథమశ్రేణి ఉపన్యాసకులన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు మరిని న్న జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, ఈ దేశ భవిష్యత్తుకు, యువత అభివృద్ధికి డాక్టర్ కత్తి పద్మారావు సూచనలు, సలహాలు, ఆయన రచనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు విజ్ఞాన ఖని అని, ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కూడా కత్తిపద్మారావు సూచనలు, సలహాలు పాటిస్తున్నాయనంటే ఆయన ఏ విధంగా ప్రభావితం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రపంచంలోని మేధావుల్లో డాక్టర్ కత్తి పద్మారావు కూడా ఒకరని చెప్పారు. ప్రతి ఒక్కరూ కత్తిపద్మారావులోని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తొలుత డాక్టర్ కత్తిపద్మారావును శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలని, సమాజంలోని అసమానతలు తొలగిపోవాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరుకొన్న సమాజం కోసం తాను ఉద్యమిస్తున్నానన్నారు. ప్రతి పేద వాడికి ప్రభుత్వాల నుంచి అందాల్సిన హక్కులను, వాటాను రాబట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. సమాజంలోని మేధావులు కూడా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రభుత్వాలు కూడా అత్యధికశాతం ఉన్న పేదవారి కోసం పనిచేయాలని కోరారు. పేదలు అభ్యున్నతి చెందినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. తన జన్మదినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సభలో ఏపి దళిత మహాసభ నాయకుడు డాక్టర్ చింతపల్లి గురుప్రసాద్, పల్నాడు డిఈఓ కాగిత శామ్యూల్, ప్రముఖ అంబేద్కర్ రైటర్ మదిరి శేషయ్య, సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, జెల్లి విల్సన్ ఇంకా అనేక మంది ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ కత్తి పద్మారావు రచించిన వివిధ పుస్తకాలను సభలో ఆవిష్కరించారు.

# యువగళం పాదయాత్రకు విశేష స్పందన

**- బాపట్ల టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ**

**బాపట్ల, జూలై 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో వేగేశన నరేంద్రవర్మ పాల్గొని లోకేష్‌బాబుతో నడిచారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమైందని, ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందోనని ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న 2024లో టిడిపికి అధికారాన్ని అప్పగించేందుకు



ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని తమ సమస్యలు చెప్పుకొంటున్నారన్నారు. ఈ రాష్ట్రాభివృద్ధి, ఈ రాష్ట్ర భవిష్యత్తు టిడిపిపైనే ఉందన్న నమ్మకం ప్రజల నుంచి వస్తుందన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావాలని, అమరావతి రాజధాని నిర్మాణాన్ని పరుగులు పట్టించాలని ప్రజలు కోరుతున్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నవారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. వినుకొండలో వైకాపా నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించి, ఘర్షణకు దిగడం సిగ్గుచేటన్నారు. ప్రశాంతంగా ఉన్న వినుకొండలో ఎన్నడూ లేని విధంగా దాడులకు దిగడం ఆ పార్టీ పతకానికి నిదర్శనమన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. లోకేష్ పాదయాత్రకు నరేంద్రవర్మ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు.

# భవన యజమానుల సమస్యలు వినండి

**పొన్నూరు, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పొన్నూరు పురపాలక సంఘం పురపాలక మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణ చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 30అడుగుల రోడ్డును 60అడుగులకు విస్తరించేందుకు భవన యజమానులతో సమావేశాలు నిర్వహించి నోటీసులను జారీ చేసింది. నోటీసులో మూడు రోజుల్లో తమ అంగీకారాన్ని తెలిపి స్థలాన్ని మునిసిపాలిటీకి అందజేయాలని ఆదేశించింది. తమకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా ఉన్నట్టుండి రెండు రోజుల్లో ఖాళీ చేయాలంటే ఎలా అని విస్తరణలో ఇళ్ళు, స్థలాలు కోల్పోతున్న సుమారు 66మంది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ స్థలాలు తీసుకొనే విషయంలో 2013 భూసేకరణ చట్టం అమలు చేయడం లేదని, తమకు అందాల్సిన నష్టపరిహారం, వివిధ అంశాలను పరిగణలోకి తీసుకోకుండా అధికారులు వ్యవహరించారని హైకోర్టును ఆశ్రయించారు. భవన యజమానుల సమస్యలను విన్న హైకోర్టు భవన యజమానుల సమస్యలను మూడు వారాల్లో పరిష్కరించాలని, భవన యజమానుల సమస్యలను వినాలని, వారి వద్ద నుంచి వచ్చిన సమస్యలను రెండు వారాల్లో పరిష్కరించాలని ఆదేశించింది. దీంతో రోడ్ల విస్తరణకు కొంత బ్రేక్ పడినట్లయింది.

# భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

**కొల్లిపర, జూలై 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిడపర్రు గ్రామంలో మొహరం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 19వ తేదీ నుంచి మొహరం నెల ప్రారంభం నుంచి ఆఖరు రోజు వరకు ఈ



వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మత సామస్యానికి, సోదర భావానికి ప్రతీకయైన ఈ ఉత్సవాల్లో కుల, మతాలక అతీతంగా పాల్గొన్నారు. చివరి రోజు అయిన శనివారం పీర్లను వివిధ రంగులతో అలంకరించారు. గ్రామోత్సవం నిర్వహించారు. ముజావర్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షేక్ జాన్‌పీరా, షేక్ గౌస్, షేక్ పర్వేజ్, మహ్మద్ సుభాని, చాన్‌బాషా, రహీం, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సాగునీరు అందిస్తాం

**పొన్నూరు, జూలై 29, ప్రభాతవార్త:** కాలువల మరమ్మత్తులు చేపట్టి సకాలంలో సాగునీరు అందిస్తామని, రైతులు అధైర్యపడవద్దని ఇరిగేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు చెప్పారు. మండలంలో వివిధ కాలువల్లో పూడిపోయిన తూటికాడ, గుర్రపుడెక్కాకు, పూడికతీత పనులను చేపట్టారు. ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనులు కొంత



ఆలస్యమైనప్పటికీ యుద్ధప్రాతికపైన పనులను నిర్వహిస్తున్నామన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకొంటామని, అండగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటించిన ఘనత కూడా జగన్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, వెల్లలూరు సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు తదితరులున్నారు.

# మొహర్రం వేడుకలలో అన్నదానం ఏర్పాటు

**యడ్లపాడు, జులై 29, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొండవీడు గ్రామములో శుక్రవారం రాత్రి జరిగిన మొహర్రం వేడుకలలో భాగంగా పట్టణానికి చెందిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పీర్లచావడిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జాలాది సుబ్బారావు, యజ్ఞేశ్వరరెడ్డి, మదన్ రెడ్డి, కరిముల్లా, శేషిరెడ్డి, బుజ్జి, జిలాని, అశోక్, రఫీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# జలాశయాలుగా మారిన జగనన్న కాలనీలు

**జనసేన నాయకుల విమర్శ**

**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :** పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చామంటూ వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టి ఆర్భాటంగా ప్రభుత్వం ప్రచారం చేసుకోవడమే కానీ ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఇటీవల కురిసిన వర్షాలకు జగనన్న కాలనీలు జలాశయాలను తలపిస్తున్నాయని జనసేన నాయకులు ఆరోపించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు, పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల క్రమంలో తెనాలి పురపాలక సంఘ పరిధిలోని గోలిడొంకరోడ్డు జగనన్న కాలనీలు, మండలంలోని నేలపాడు జగనన్న కాలనీ, కొల్లిపర మండలంలోని శిరిపురం గ్రామ పంచాయితీ పరిధిలోని జగనన్న కాలనీల్లో శనివారం జనసేన నాయకులు, కార్యకర్తలు పర్యటించి జలాశయాలుగా



మారిన జగనన్న కాలనీల తీరును వీడియోల ద్వారా సోషల్ మీడియాలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బంగారు రవికాంత్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ళు కట్టుకుని ఉండే పరిస్థితి లేదన్నారు. మరో 15ఏళ్ళకైనా ఆ కాలనీల పరిస్థితి సక్రమంగా మారుతుందన్న నమ్మకం లేదని, ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా పట్టణానికి సుదూర ప్రాంతంలో ఇళ్ళ స్థలాల పంపిణీ పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తుందని ఆరోపించారు. ఇళ్ళ స్థలాల నిర్మాణం విషయంలో నాయకులే కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి నాశిరకం, ముడిసరుకుతో ఇళ్ళ నిర్మాణాలు అక్కడక్కడా చేపట్టిన అవికూడా నాణ్యతా ప్రమాణాలు కోల్పోయాయన్నారు. జగనన్న కాలనీలో లక్షల పోసి ఇల్లు కట్టుకున్నా కొంత మంది పరిస్థితి అగమ్యఘోచరంగా ఉందన్నారు. పేదల కోసం ఇల్లు కడుతున్నామని, ప్రతిష్టాత్మక జగనన్న కాలనీలని ప్రచారం మినహా క్షేత్రస్థాయిలో పరిస్థితి అస్థవ్యస్థంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వం పేదలకు 15లక్షల ఇళ్ళు కడతామని ప్రగ్భాలు పలికిన 5లక్షల ఇల్లు కూడా పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.1.80వేల ఒక్కొక్క ఇంటికి ఇస్తుంటే డ్వాక్రా సంఘాల ద్వారా రూ.50వేలు రుణం తీసుకుంటుంటే అదికూడా తమ గొప్పేనని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన సహాయం చేయకుండా ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. పేదలను ఇదే తరహాలో దోచుకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగు విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, తెనాలి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మధుబాబు, కొల్లిపర మండల అధ్యక్షులు వెంకయ్యనాయుడు, జిల్లా కార్యదర్శులు వేణుమాదవ్, కృష్ణమోహన్, రాంబాబు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తోటకూర వెంకట రమణరావు, ఎంపిటిసి విజయలక్ష్మీ, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, వీరమహిళలు నాగమణి, వెంకటేశ్వర్లు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అనివార్యం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**


**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :** పర్యావరణ పరిరక్షణకు వాతావరణంలో చోటు చేసుకుంటున్న లోపాలు సవరించుకునేందుకు మొక్కలు నాటడమే సరైన విధానమని ఆ విధంగా డి3 శారదా సర్వీసెస్ సొసైటీ లక్ష మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం ముదావహని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శనివారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని డి3శారదా సర్వీస్‌సెస్ సొసైటీ ఆధ్వర్యంలో లక్ష జామ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిదిగా పాల్గొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే కార్యక్రమంలో ఆత్మీయ



అతిథిగా పాల్గొన్న ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ డాక్టర్ శారద ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయని, వైద్య రంగంలో విశేష సేవలు అందించడంతో పాటు, కరోనా సమయంలో ఎంతో సాహసోపేతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఆమె చేసే కార్యక్రమాల్లో తాను కూడా పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా మొక్కలు పంపిణీ కార్యచరణలో జామ మొక్కలను ఎంపిక చేసుకోవడం ఓ మంచి నిర్ణయం అన్నారు. ప్రతి మొక్క బ్రతికేందుకు వీలుగా పోషణ కర్తలు తగు జాగ్రత్తలు తీసుకుని మొక్కను చెట్టుగా మార్చేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఇదే సందర్భంలో స్థానిక కొత్తపేటలోని డాక్టర్ శారద ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి విస్తృత ప్రచారాన్ని కల్పిస్తూ 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి మొక్కలు పంపిణీని చేపట్టారు. పలువురు న్యాయవాదులకు జామ మొక్కలను పంపిణీ చేశారు. పట్టణంలో విస్తృతంగా జామ మొక్కల పంపిణీకి తగు ప్రాధాన్యం కల్పించే విధంగా ఓ కార్యచరణతో ముందుకు వెళుతున్నట్లు డాక్టర్ శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులతో పాటుగా సామాజిక సేవా నిర్వాహకులు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :** వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల క్రమంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో పిల్లలకు సోకే డేయేరియా వంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ పావని ప్రియాంక అన్నారు. వరల్డ్ ఓఆర్ఎస్ డేను పురస్కరించుకుని శనివారం స్థానిక హ్యాపీ హాస్పటల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి పావని ప్రియాంక మాట్లాడుతూ వాతావరణంలో సమతుల్యం లోపించడం కారణంగా వర్షాకాలంలో తీసుకునే ఆహారం వేడిగా లేకపోతే, అంటు



వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ముఖ్యంగా విరోచనాలు, జ్వరం, నోరు తడి ఆరిపోవడం వంటి లక్షణాలు వస్తాయని, అదే విధంగా యూరిన్ కొందరిలో తక్కువ, కొందరిలో కలర్ మాడటం వంటి సమస్యలు తలెత్తుతాయని, కళ్ళు తిరగడం, గుండె అతివేగంగా కొట్టుకోవడం, కళ్ళు లోతుగా గుంటలు పడటం వంటి లక్షణాలు కనబడితే వరల్డ్ హెల్త్ ఆర్గనేషన్ సూచించిన ఓఆర్ఎస్‌ను తీసుకోవాలని అప్పటికి మార్పు రాకపోతే వెంటనే దగ్గరలోని వైద్యశాలలో సంప్రదించి తగు చికిత్స పొందాలన్నారు. తెనాలి రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి యు.భానుమతి మాట్లాడుతూ ఓఆర్ఎస్ డే నిర్వహించడం తద్వారా పలు సూచనలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నందు, సాంబయ్య, నాగరాజు, సత్యనారాయణ, లక్ష్మీ, డాక్టర్ ఉష, డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో ముగిసిన భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార యాత్ర

**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పాలకులు మాత్రం సంక్షేమం ద్వారా ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని వాస్తవ పరిస్థితులు భిన్నంగా మారడంతో జగన్మోహనరెడ్డి పాలన నుండి విముక్తి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 8వ వార్డులో గత మూడు రోజులుగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రన్న మ్యానిపెస్టో వివరాలను ప్రచారం చేస్తూ ప్రస్తుత పాలకుల తీరును ఎండగడుతూ చేపట్టిన భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రంలో జరుగుతున్న జగన్మోహనరెడ్డి అరాచక పాలన తద్వారా ప్రజలు



ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమం వివరిస్తూ భవిష్యత్‌లో కూడా చంద్రన్న పాలనలో వనగూరే ప్రయోజనాలను ఇటీవల మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిపెస్టో అంశాలను వివరించారు. మహిళలకు కల్పించే అవకాశాలు, యువత ఉద్యోగ అవకాశాలు, రక్షిత మంచినీరు సంవత్సరానికి దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ బండలు, బస్సులో మహిళలో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి అంశాలను నెరవేర్చేందుకు చంద్రబాబు సంపదను సృష్టించి సంక్షేమాన్ని చేపడతారని, జగన్మోహనరెడ్డి పాలనగా అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించే విధానం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు, జెట్టి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సౌరీ కుమార్ ట్రస్టు ద్వారా విద్యా అవసరాలకు ఆర్థిక సహాయం

**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :**

మండలంలోని కొలకలూర గ్రామంలో ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థిని ముల్పూరు బ్యూల విద్యా అవసరాల నిమిత్తం సౌరీకుమారి ట్రస్టు ద్వారా శనివారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌరీకుమార్ జ్యోతిరావుపూలే దంపతులను



ఆదర్శంగా తీసుకుని విద్యా అవసరాల నిమిత్తం విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ వైజ్ఞానిక సంస్థ వ్యవస్థాపకులు నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో ఎంతో మందికి పేదరికం కారణంగా విద్య అందడం లేదని, బానిస సంకెళ్ళ నుండి అణిచివేత నుండి చదువు ద్వారానే విముక్తి లభిస్తుందని, చదువు ఒక ఆయుధం అని సమాజంలో ఎంతో మందికి చదువుకునే అవకాశం లభించడం లేదని స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక సహాయం అందించడం ద్వారా లభించే తోడ్పాటుతో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. ట్రస్టు నిర్వాహకులు నాగరాజును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎరుకుల ప్రజా సంక్షేమం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గరిక శ్రీనివాసరావు, కట్టా అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# మహిళ ప్రయోజనం కోసమే చంద్రబాబు మినీ మ్యానిపెస్టో ప్రకటించారు

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, జులై 29, ప్రభాత వార్త :** రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభం బాట పట్టిస్తున్న జగన్మోహనరెడ్డి పాలనకు చరమగీతం పాడి చంద్రన్న పాలనను తెచ్చుకోవడం ద్వారా అన్ని సామాజిక వర్గాలకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని ఇందులో భాగంగానే చంద్రబాబునాయుడు మినీ మ్యానిపెస్టో ద్వారా మహిళల ప్రయోజనాలకు ఎన్నో అవకాశాలు పొందుపరిచారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.



మండలంలోని చక్రాయపాలెం గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ, చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని గ్రామస్తులకు వాస్తవ పరిస్థితులను వివరించారు. జగనన్న పాలనలో ఎదురవుతున్న సమస్యలు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు, మరెన్నో సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన జగన్మోహనరెడ్డి పాలన నుండి విముక్తి పొందేందుకు చంద్రన్న పాలనను తెచ్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రామంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, మండల పార్టీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద చేనేత వృద్ధ దంపతులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**మంగళగిరి, జూలై 29, ప్రభాతవార్త :**

నిరుపేద చేనేత వృద్ధ దంపతులకు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి నిత్యావసర సరుకులను అందజేశారు. నగరంలోని వీవర్స్ కాలనీకి చెందిన మాచర్ల పూర్ణచంద్రరావు అనే వృద్ధ చేనేత కార్మికుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చేనేత వృత్తి పని చేయలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన కుటుంబానికి నిత్యావసర సరుకులను



అందజేయాలని ఇటీవల స్థానిక వైసీపీ నాయకుల ద్వారా ఎమ్మెల్యే ఆర్కేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శనివారం స్థానిక వైసీపీ నాయకుల చేతుల మీదుగా నిరుపేద చేనేత వృద్ధ దంపతులకు రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ జేసిఎస్ కన్వీనర్ ఎండి ఫిరోజ్, ఆకురాతి రాజేష్, మహిళా నేతలు మల్లవరపు సుధారాణి, సంకే సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

**పొన్నూరు, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని దాహెరా మసీదు వద్ద జరుగుతున్న మొహరం వేడుకల్లో భాగంగా 11వ రోజు షమదాత్‌ను పురస్కరించుకొని చిన్న షరగతులు, పెద్ద షరగతులు తీసుకొని అసుర్ ఖాన నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు పాత పొన్నూరు పాల కేం ద్రం వద్ద గల కార్బల వద్దకు చేరింది. అక్కడ ఫాతిహా ఖాని చేసి



అక్కడ నుంచి బయలుదేరి స్వామివారి పేరు మీద ఆల్విదా పఠిస్తూ తిరిగి అషుర్‌ఖాన వద్దకు చేరుకొన్నారు. స్వామివారి భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మొల్లా పెద్దలు హైదర్, గబ్బర్ బాషా, కరీమ్, జలీల్, నజుముద్దీన్, బి.నజీర్, బాషు, నసీర్, మౌలాలి, బాషా, ఖాజా, బాజి, సంధాని, అమానుల్లా, ఇమ్రాన్ తదితరులు ఏర్పాట్లు చేశారు.

# శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

**పొన్నూరు, జూలై 29, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ, మారణహోమం, మహిళలపై దాడులు ఆపాలని కోరుతూ ఈ నెల 30వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు జరిగే భారీ శాంతి ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వివిధ సంఘాల



నాయకులు కోరారు. స్థానిక అంజుమన్ కమిటి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.

కుల, మతాలకు అతీతంగా జీవిస్తున్న ప్రజల్లో అశాంతిని, అలజడులను సృష్టిస్తూ మారణహోం సృష్టిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. శాంతి ర్యాలీలో పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని మానవత్వాన్ని చాటాలని వారు కోరారు. సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, జిల్లా నాయకుడు అక్కిదాసు జోసఫ్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), ముస్లిం యునైటెడ్ నాయకులు మెమన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వెంపటి చినసత్యం వర్ధంతి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, జూలై 29, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక పై పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం 11వ వర్ధంతి సందర్భంగా శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, సంస్థ కార్యదర్శి డాక్టర్ కాజ వేంకట సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి, అకాడమీ విద్యార్థులు పరమ గురువు వెంపటి చినసత్యం కు నివాళులర్పించారు. డాక్టర్ వెంపటి చినసత్యం నృత్యీకరించిన వివిధ అంశాలను ధరణి, సుప్రియ, జోషిత, రేణుశ్రీ, మహిత, కుసుమాంజలి, హర్షిణి, భవిష్య, సిహెచ్ అనన్య, జి.అనన్య, అర్చన, పూజిత, షన్విత, తేజస్వి, సిరిచంద్రిక, తన్మయి, జాస్మితలు ప్రదర్శించారు. పలువురు వక్తలు కూచిపూడి నాట్యానికి డాక్టర్ వెంపటి చినసత్యం అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమాన్ని కాజా శ్యామ్‌సుందర్ పర్యవేక్షించారు.

# భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మొహర్రం పండుగ

**యడ్లపాడు, జులై 29, ప్రభాతవార్త :**

మండలంలోని పలుగ్రామాలలో మొహరం పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యడ్లపాడు, వంకాయలపాడు, కారుచోల, తిమ్మాపురం, బోయపాలెం, కొండవీడు గ్రామాలలోని పీర్లచావడులలో పీర్లను ఉంచి రోజువారీ ప్రత్యేకకార్యక్రమాలను ముజావర్లు నిర్వహించారు. 11రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే పండుగను 10వరోజు అగ్ని గుండమును ఏర్పాటుచేసి పీర్లను చేతబూని తిరిగారు. భక్తులు అధికంగా పాల్గొని ఎవరికివారు తోచినట్లుగా నిప్పుల గుండముకు కట్టెలను సమకూర్చారు. చివరి రోజు గ్రామాలలో భారీ ఊరేగింపులు నిర్వహించారు.

## జగనన్న ఇళ్లను, టిడ్కో ఇళ్లను సందర్శించిన జనసేన నాయకులు

**సత్తెనపల్లి, జూలై 29 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని జగనన్న ఇళ్ళను, టిడ్కో ఇళ్ళను శనివారం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు సందర్శించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీల పరిస్థితిపై డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కాలనీలలో జరుగుతున్నటువంటి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న ఇల్లు అనేది నాయకుల జోబులు నింపుకోవడానికి మాత్రమే ఉపయోగపడిందని, ఇల్లు లేని పేదవాడి కల కలగానే మిగిలిపోయిందన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు లేని ప్రదేశాల్లో లబ్దిదారులకు ఇల్లు కేటాయించారని, వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఇప్పటికైనా సకాలంలో పేదలకు ఇల్లు అందించి వారి కలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపిటిసి సిరిగిరి రామారావు, పట్టణ నాయకులు రాడ్ల శ్రీనివాసరావు, నకరికల్లు ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనేష్, అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హుస్సేన్ నగరంలో శివశక్తి కార్యక్రమం

**పెదకూరపాడు, జూలై 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుస్సేన్‌నగరం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోని ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మహిళా నాయకులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, ఐదు మండలాల అధ్యక్షురాలు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. మహాశక్తి తల్లికి వందనం దీపం పథకం, ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీరు పథకం, అన్నదాత పథకం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు, పేదలను సంపన్నులుగా చేయడం తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. ప్రతి ఒక్క మహిళను చైతన్యవంతులు చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చల్ల అనుపకళ, అచ్చంపేట మండల మహిళా అధ్యక్షురాలు ఊరే సరోజిని, నియోజకవర్గ కార్యదర్శి పద్మలత తదితరులు పాల్గొన్నారు.



## యువత ఆర్థికంగా ఎదగాలి : మేనేజర్ శ్రీకాంత్

**పెదకూరపాడు, జూలై 29 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా మండలంలో 60 మంది యువతకు లోన్ సదుపాయం కల్పించామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ జి.శ్రీకాంత్ తెలిపారు. శనివారం పెదకూరపాడు ప్రభు కాంప్లెక్స్‌లో ముద్ర యోజన పథకం కింద ఏర్పాటు చేసిన ఆయుర్వేదం షాప్‌ను శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్‌లో అతి తక్కువ ధరకే గోల్డ్ లోన్ సదుపాయం రైతులకు క్రాప్‌లోను, వాహనాల సదుపాయం, హౌస్ లోను ఉందని మేనేజర్ తెలిపారు. మండలంలోని యువత ఆర్థికంగా స్థిరపడేందుకు చిరు వ్యాపారులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా తక్కువ వడ్డీకే ఎలాంటి షూరిటీ లేకుండా రూ.2లక్షల వరకు లోన్ మంజూరు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తేళ్ళ రాజు, గల్లా సుధాకర్‌రావు, భూక్యానాయక్, దేవిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

**సత్తెనపల్లి, జూలై 29 ప్రభాతవార్త :** పట్టణంలోని 23వ వార్డులో శనివారం తొలి విడత మేనిఫెస్టో - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రైతులకు నష్ట పరిహారం అందజేత

**పెదకూరపాడు, జూలై 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సన్న, చిన్నకారు రైతులు మిర్చి సాగుకు నారుమళ్ళు సిద్ధం చేశారు. గత రెండు రోజుల క్రితం గడ్డి మందు ప్రయోగం జరిగి మొక్కలు ఎండిపోయిన రైతులను మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించి, తన సొంత నిధులు రూ.1.50 లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు సంబంధించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అగ్రికల్చర్ ద్వారా రైతులకు విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నారుమడులను పరిశీలించారు. ఇలాంటి సంఘటన పెదకూరపాడు నియోజకవర్గంలో ఎన్నడూ లేదని, చిన్నచిన్న గొడవలు రైతుల మధ్య ఉన్నప్పటికీ నారుమడులలో గడ్డి మందు వేసే అంత దౌర్భాగ్యస్థితి ఉన్నవారు మరెన్నడూ అని అలాంటి వెధవలపై పోలీసులు గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతు కంటి కన్నీరు మంచిది కాదన్నారు. నష్టపోయిన 13 మంది రైతులకు రూ.1.50 లక్షలను తక్షణసాయంగా అందించారు. నష్టపోయిన రైతులకు రైతు భరోసాల ద్వారా ఉచితంగా మిరప విత్తనాలు పంపిణీ చేసే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, రైతు నాయకులు భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రాంగోపాలరావు, అజుముల్లా, మస్తాన్‌షరీఫ్, మిలటరీ మౌలాలి, నియోజకవర్గ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాలకు ఫర్నీచర్ అందజేత

**సత్తెనపల్లి, జూలై 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో రూ.20 వేల ఖరీదు చేసే ఫర్నీచర్‌ను అందజేశారు. పెదకూరపాడులోని నీలిమ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి సహకారంతో హాస్పటల్‌కి అవసరమైన ఫర్నీచర్‌ను, శానిటరీ వస్తువులను అందజేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ హాస్పటల్‌కి ఎప్పటికప్పుడు కావాల్సిన మౌలిక వసతులను రామకృష్ణ సహకారంతో అందిస్తున్నారని తెలిపారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ హాస్పటల్‌కు అవసరమైన ఫర్నీచర్ లేకపోవడంతో వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని అసోసియేషన్ అధ్యక్షులు మల్లి తనను సంప్రదించడం జరిగిందన్నారు. తాను అడిగిన వెంటనే డాక్టర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి సహకారం అందించారన్నారు. దాత డాక్టర్ జ్ఞానేశ్వరరెడ్డిని వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## అమరుల త్యాగానికి ప్రతీక మొహర్రం

**పెదకూరపాడు, జూలై 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుస్సేన్‌నగరం గ్రామంలో మొహరం పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వట్టికుంట శేషగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మత పెద్దలతో కలిసి 1ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హజరత్ ఇమామ్ హుస్సేన్ స్ఫూర్తితో మొహరం పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## విశాఖలో ఈనార్బిట్‌మాల్ పనుల పరిశీలన

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** రహేజా గ్రూప్ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పోర్టు హస్పటల్ సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఈనార్బిట్ మాల్‌కు ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి ఆగస్టు 1వతేదీన శంకుస్థాపన చేయనున్నారు. కాగా ఈ కార్యక్రమ పనులను శనివారం విశాఖ ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, నగరమేయర్ హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జివిఎంసి కమీషనర్ సాయికాంత్ వర్మ తదితరులు పరిశీలించారు.



## షేక్ అబ్దుల్ హకీం భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలో 14వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ హకీం శుక్రవారం రాత్రి పురుషోత్తమపట్నం అడ్డరోడ్ సెంటర్ వద్ద సైకిల్‌పై రోడ్డు క్రాస్ చేస్తుండగా ఒంగోలు వైపునుంచి గుంటూరు వెళ్లు లారీ వేగంగా వచ్చి అబ్దుల్ హకీం సైకిల్‌ని ఢీ కొట్టడంతో తీవ్రగాయాలై అక్కడే మృతిచెందారు. కాగా శనివారం 14వ వార్డులోని వారి నివాసానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి అబ్దుల్‌హకీం భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు, ఆపరేషనల్ డైరెక్టర్ జాష్టి కృష్ణ హరీష్, అసిస్ట్ బృందం, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, కందిమళ్ల రఘురామారావు, తేళ్ల సుబ్బారావు, కరిముల్లా, ఇబ్రహీం, సాయి, బాజీ, షబ్బీర్, రఫీలు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పనుల పరిశీలన

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలో చీరాలరోడ్‌లో ఉన్న ప్రభుత్వ ఏరియా అసుపత్రి ఆగస్టు3వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించనున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ ఏర్పాట్ల పనులను శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, వైద్య శాఖాదికారులు, వైసిపి నాయకులు, విడదల గోపి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ఆర్థిక సంఘం సభ్యుడు కోటానాయక్, నకిరికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొని పరిశీలించారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** మండంలోని పసుమర్రు గ్రామంలో ఇటీవల టిడిపి నాయకుడు కోట వెంకటేశ్వర్లు మరణించారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కోట వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం పార్టీ నాయకుడు గద్దె చౌదరి, గ్రామపార్టీ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందచేవారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదలకు ఉచిత భోజనం

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు, కార్మికులకు, యాచకులకు రెండు అన్న మొబైల్ క్యాంటిన్ల ద్వారా గత 56 రోజులుగా ఉచిత భోజనాన్ని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో పార్టీ నాయకులు అందిస్తున్నారు. కాగా గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ల వద్ద రెండు అన్న క్యాంటిన్లద్వారా శనివారం 970మందికి ఉచిత భోజనవసతి కల్పించారు. ఈ క్యాంటిన్లలో పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్, పార్టీ కార్యకర్తలు తమ సేవలను అందించారు.



## గొరిజవోలులో అగ్నిబాధిత కుటుంబానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక సాయం

**నాదెండ్ల. జూలై 29, ప్రభాతవార్త:** మండంలోని గొరిజవోలు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇంటిలో నివాసం ఉంటున్న కొండెబోయిన కోటేశ్వరరావు గృహం దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా శనివారం గొరిజవోలు గ్రామం వెళ్లి భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి, వైఎస్ఆర్‌సిపి మాజీ మండల అధ్యక్షులు గొంటు శ్రీనివాసరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, నార్నె హనుమంతురావు, కొక్కిరి చినబాబు, పట్నం కరిముల్లా పాల్గొన్నారు.



## గణపవరంలో 1,2,3,4,5 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం

**నాదెండ్ల, జూలై 29, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం 1,2,3,4,5 వార్డులలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సురక్ష కార్యక్రమం ద్వారా ఆయా సచివాలయాల పరిధిలో వివిధ ధ్రువపత్రాల కొరకు అర్జీచేసుకున్న ధరఖాస్తుదారులకు ఉచితంగా సర్టిఫికెట్లును ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, నాదెండ్ల మండల తహసిల్దార్ ఎవి రమణ, సొసైటి చైర్మన్ వెంకటరెడ్డి, గణపవరం ఈఓ అరవపల్లి శేఖర్, మాజీ సొసైటీ చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, 5వ వార్డు కౌన్సిలర్ ఆదామ్‌వలి, ఆయా వార్డు ఇన్‌చార్జిలు, కన్వీనర్లు మరియు వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.



## మార్కెట్ సెంటర్ వద్ద మురుగుకాలువ పూడికతీత పనుల పరిశీలన

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని కళామందిర్ సెంటర్, మార్కెట్ సెంటర్‌వద్దగల ప్రధాన మురుగుకాలువలలో పేరుకుపోయిన తీసివేసే పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, పారిశుధ్య అధికారి శ్రీనివాసరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రదాన మురుగుకాలువలలో పూడిక తీసివేసే పనులను కొనసాగిస్తామని తెలిపారు.



## జగనన్న కాలనీలో వసతులు కల్పించాలి

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో వసతులు కల్పించాలని జనసేన నాయకులు అన్నారు. శనివారం పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, గుప్తా శ్రీకాంత్, మిరియాల సోము, ఈశ్వర్, అద్దేపల్లి ఆనంద్, సాంబశివరావు, కొండా తదితరులు జగనన్న కాలనీలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలో మౌలిక వసతులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని ప్రకటించారన్నారు. అయితే జగనన్న కాలనీలో వసతులు మాత్రం లేవన్నారు. ప్రధానంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. కాలువలు కూడా లేవన్నారు. విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. ఆర్భాటంగా ఇళ్ళు ఇచ్చారని ప్రకటనలు చేయడం మినహా లబ్ధిదారులకు వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ సందర్భంగా జనసేన నాయకులు అన్నారు.



## జాతీయస్థాయిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బ్రోచర్ ఆవిష్కరణ

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించారు. ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఆగస్టు 7 నుండి 11వతేదీ వరకు శిక్షణ ఉంటుందన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులు నిర్వహించే ఐదు రోజుల కార్యక్రమానికి యాజమాన్యం సహకరిస్తుందని తెలియజేశారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య, సుధీర్, శ్రీనివాససాయి, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో మహాశ్రామిక గర్జన సభ

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** విజయవాడలో మహాశ్రామిక గర్జన సభ జరుగుతుందని సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆగస్టు 9న జరిగే సభను జయప్రదం చేయాలని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సభను నిర్వహించారు. ఏఐటియుసి, సిఐటియు జిల్లా స్థాయి సదస్సును నిర్వహించి నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, కాసా రాంబాబు, ఆంజనేయులు, వైదన వెంకట్, కొండలు, ఉప్పలపాటి రంగయ్య, నాగేశ్వరరావు, కామినేని రామారావు, జగన్, సాంబయ్య, జేఏసి నాయకులు ఎస్.కె.జిలానీమాలిక్ తదితరులు మాట్లాడారు. క్విట్ మోడీ - సేవ్ ఇండియా అనే నినాదంతో కార్మిక సంఘాల జిల్లా సదస్సు జరుగుతుందన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ అవలంభిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ వంటి వారికి అప్పనంగా అప్పజెప్తున్నారన్నారు. ఆగస్టు 7న నియోజకవర్గాలలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



## ఘనంగా పట్టణంలో మొహర్రం పర్వదిన వేడుకలు

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** మొహరం వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా ఆయన పర్వదిన శుభాకాంక్షలను తెలిపారు. డిజే సాంగ్స్‌తో పూల వర్షంతో మొహరం పర్వదిన వేడుకలను నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు డాక్టర్ అరవింద్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. హజరతే ఇమామ్ హుస్సేన్ శిష్యుల త్యాగానికి ప్రతీక మొహరం అని తెలిపారు. అదే విధంగా హిందూ ముస్లింల మతసామరస్యానికి ఈ పండుగ పెద్దపీత వేస్తుందన్నారు. మత పెద్దలు ఈ కార్యక్రమంలో తనకు అవకాశం కల్పించారని తెలిపారు. పీర్ల చావిడిలోని పీర్లను సందర్శించి ఫతేహాల్ సమర్పించారు. కుల, మతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషమని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్ స్థాయిలో టిడిపి పార్టీ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా సవరణపై పోలింగ్‌బూత్ స్థాయిలో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు కుట్ర జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాలంటీర్లు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారి వివరాలను అధికారులకు తక్షణమే తెలియజేయాలన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్, పార్టీ కార్యాలయం ఎన్నికల సంఘానికి సమాచారం ఇవ్వాలన్నారు. పార్టీ ఇచ్చిన వాట్సాప్ నెంబర్‌కు ఫోటోలను పంపాలన్నారు. తప్పనిసరిగా పార్టీ ప్రతి ఒక్కరి సేవలను పరిగణలోకి తీసుకుంటుందన్నారు. అదే విధంగా పార్టీ అధికారంలోకి రాగానే వారికి సముచిత స్థానం కల్పిస్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గూడూరు శేఖర్, కొట్టా కిరణ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మొహరం పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక మొహరం పండుగ అని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈ పండుగను జరుపుకుంటారని ఆయన శనివారం తెలిపారు. ధర్మపరిరక్షణకు సైతం పండుగను భావిస్తారని తెలిపారు. మహ్మద్ ప్రవక్త మనుమడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలి దానానికి ప్రతీకగా ఈ పండుగ జరుగుతుందన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లలో మొదటి నెల కూడా మొహరం అని చెప్పారన్నారు. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సమైక్యతకు ప్రతిబింభంగా నిలుస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## జాతీయస్థాయి క్విజ్ పోటీలు

**నరసరావుపేట, జూలై 29 ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలను జరుపుతున్నారు. వివరాలను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏపి మధుకుమార్ శనివారం తెలియజేశారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.లక్ష బహుమతి, సర్టిఫికెట్ అందిస్తారన్నారు. ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.50 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.25 వేలు అందించడం జరుగుతుందన్నారు. 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొనవచ్చున్నారు. ఒక పాఠశాల నుండి నాలుగు టీములు పాల్గొనే అవకాశం ఉందన్నారు. పల్నాడు జిల్లా నుండి జూనియర్ కళాశాలలు, పాఠశాలలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. భారతదేశపు సాధారణ అవగాహనతో పాటు స్పోర్ట్స్, బిజినెస్, టెక్నాలజీ, ఫైనాన్స్ తదితర అంశాలలో జరిగే క్విజ్ పోటీలు ఆగస్టు 29న విజయవాడ మేరీస్టెల్లా కాలేజీలో జరుగుతాయని జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏపి మధుకుమార్ తెలియజేశారు.

## పట్టణంలో మంచినీటి చెరువుకు వస్తున్న సాగర్ జలాల పరిశీలన

**చిలకలూరిపేట, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని మంచినీటి చెరువుకు సాగర్‌నుంచి వస్తున్న జలాలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ పట్టణంలో మంచినీటికి ప్రజలు ఎవరికి ఇబ్బంది లేదని, త్వరలో సాగర్‌జలాలతో మంచినీటి చెరువు నిండి ప్రజలకు అందుబాటులో మంచినీరు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, ఈఈ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ డిఈ తోట వెంకట రమణ, ఎఈ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మాచర్లలో మాఫియా

**మొదటి పేజీ తరువాయి**

దస్కం పెట్టినా ససేమిరా అంటాడు.

**కలెక్షన్ ఏజెంట్లు కూడానూ..**

అప్పు వసూలుకు ఈ పైశాచికుడు సరికొత్త ప్లాన్ అమలు చేస్తాడు. ఇందుకోసం ఏజెంట్లను నియమించుకుంటాడు. వీరిలో బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులు ఉండేలా ఎంచుకుంటాడు. వీరికి ఉదయం టీ, టిఫిన్ ఖర్చుల నుంచి అప్పు రికవరీ చేసిన సొమ్మును బట్టి రాత్రివేళకు మందు, విందు ఏర్పాటు చేస్తాడు. ఈ ఏజెంట్లు తెల్లారగానే అప్పు తీసుకున్న వ్యక్తి ఇంటి ముందు వాలిపోతారు. మా సార్ వద్ద అప్పు తీసుకున్నారంట కదా.. త్వరగా ఇచ్చేస్తే వెళ్లిపోతాం.. లేదంటే ఇక్కడి నుంచి కదలము అంటూ భీష్మిస్తారు. అప్పు తీసుకున్న వ్యక్తి ఎంత బతిమాలినా ససేమిరా అంటారు. మా సామాజిక వర్గం జోలికి వస్తే చట్టంలో ఎంతటి బయంకరమైన కేసులు ఉన్నాయో తెలుసు కదా అంటూ హెచ్చరికలు చేస్తారు. ఈ క్రమంలో సదరు రుణ గ్రహీత మరో ఫైనాన్స్ పైశాచికుడినే ఆశ్రయించే పరిస్థితి. ఎందుకంటే వీరికి బ్యాంకు రుణాలు పొందేటంతటి అవగాహన ఉండదు.. అంతటి ఆస్తిపాస్తులు ఉండవు.. ఒకవేళ ఉన్నప్పటికీ రుణాలు పొందాలంటే ఎన్ని నెలలు పడుతుందో అనే ఆలోచనతో పాటు రుణం పొందే మార్గం తోచదు.

**మచ్చుకు కొన్ని సంఘటనలు..**

పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ఓ వ్యక్తి తన కుటుంబ అవసరాల కోసం ఓ ఫైనాన్స్ పైశాచికుడు వద్ద రూ. 25 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకోసం తన మట్టిమిద్దెను షూరిటీగా పెట్టాడు. అయితే కాలం కలిసిరాక అప్పు తీర్చలేకపోయాడు. తన తల్లి అనారోగ్యం పాలవడం, కుమార్తె మంచాన పడడం వంటి సమస్యలు వేధించాయి. రుణ దాత కాళ్ల మీద పడ్డా కనికరించలేదు. యేడాదికి రూ. 70 వేలు అప్పు చూపించాడు. ఇల్లు షూరిటీగా పెట్టాడంటూ రుణ గ్రహీత ఇంట్లో లేని సమయంలో కొందరు ఏజెంట్లను వెంటపెట్టుకెళ్లి ఇంట్లోని మహిళలను బయటకు నెట్టి, సామాన్లు బయటపడేసి ఆక్రమణకు దిగాడు. అయితే పైశాచికుడికి కింది స్థాయి రక్షక బటులు అండగా నిలవడం గమనార్హం. పట్టణంలోని మరో వార్డుకు చెందిన ఓ ఒంటరి మహిళ కుటుంబ అవసరాలకు తన ఇంటిని తాకట్టు పెట్టి రూ. 50 వేలు అప్పు తీసుకుంది. అప్పు తీర్చేందుకు ఆరు నెలలు సమయం పెట్టింది. ఈలోపు నెలకు రూ. 3 వేల చొప్పున వడ్డీ చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. అయితే ఆరు నెలలపాటు వడ్డీ రూపేణా రూ. 18 వేలు కట్టినప్పటికీ అసలు చెల్లించలేకపోయింది. మరో రెండు నెలల గడువు కోరింది. అయితే పైశాచికులు ససేమిరా అంటూ ఇంటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నమూ చేశారు. సమస్య పరిష్కారం కోసం ఈ మధ్య తరగతి వ్యక్తులు పోలీస్‌స్టేషన్ మెట్లు తొక్కలేకపోతున్నారు. కుటుంబ పరువు బజారుకెక్కుతుందని, పోలీస్‌స్టేషన్లో న్యాయం జరుగుతుందో లేదోనని, కిందిస్థాయి సిబ్బంది పైశాచికులకు అండగా ఉన్నారనే పలు కారణాలతో వీరు న్యాయం పోరాటం చేయలేకపోతున్నారు.

**పరిష్కారం దొరికేనా..?**

ఇటీవల స్మార్ట్ ఫోన్లలో రుణ యాప్‌ల ద్వారా రుణం పొంది ఎంతోమంది దంపతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మన కళ్లెదురుగా మెదులుతూనే ఉన్నాయి. రుణమిచ్చిన యాప్‌ల ఏజెంట్లు నిత్యం టార్చర్ చేస్తూ, రుణం పొందిన వ్యక్తుల వివరాలను బంధువులు, కుటుంబసభ్యులకు తెలుపుతూ, అశ్లీల ఫోటోలను పోస్టు చేస్తూ నరకమే చూపించారు. ఇది భరించలేని రుణ గ్రహీతలు కుటుంబంతో సహా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో జరిగాయి. వీటికి సంబంధించి కొన్ని రుణయాప్‌లను కేంద్ర ప్రభుత్వం నిషేదించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే సమాజంలో తిరుగుతూ పైన పేర్కొన్న నరకయాతనే రుణ గ్రహీతలకు చూపుతున్న ఫైనాన్స్ పైశాచికులపై మాత్రం కేసులు నమోదైనట్లు మనకెక్కడ కనిపించదు. ఈ విషయాలు అధికారులకు తెలియడం లేదా.. తెలిసినా గమ్మునుంటున్నారా.. లేదంటే పైశాచికులు మభ్యపెడుతున్నారా అన్నది జవాబు దొరకని ప్రశ్న.. పైశాచికుల్లో అధికంగా సంఘ సేవ, సామాజిక సేవ, సమాజ సేవ అంటూ పేరున్న రంగాల్లో అధికంగా ఉండడం వల్ల చర్యలు తీసుకోవడం లేదా అనేది కొసమెరుపు. ప్రభుత్వమో, ఉన్నతస్థాయి యంత్రాగమో దీనిపై దృష్టి సారిస్తే బాగుంటుందని పైచాచికుల కబంధ హస్తాల్లో చిక్కుకొని నిత్యం నరకయాతన పడుతూ భయపడుతూ బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న మధ్య తరగతి, సామాన్య వ్యక్తి నమస్కరించి ఎదురుచూస్తున్నాడు...

# మణిపూర్ మంటలకు ఆ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలే కారణం

**గుంటూరు కల్చరల్, జూలై 29, ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరుగుతున్న అత్యాచారాలకు హింసాత్మక సంఘటనలకు ఆ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలే కారణమని,నోర్లు విప్పకుండా నిర్లిప్తంగా ఘోరాలు జరగడానికి సహకరించిన ఆ ప్రభుత్వాలే అసలు దోషులని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగించిన ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు,పాలొ ్గన ్న మేధావులు, విశ్లేషకులు ఆరోపించారు.మణిపూర్ అత్యాచారాలు, హింసాకాండను ఖండిస్తూ జరిగిన సభకు ఏపి లీగల్ ఫోరం కన్వీనర్ అవధానుల హరి అధ్యక్షత వహించారు.సభలో ఎమ్మెల్సీ కె.ఎస్.ల క్ష్మణరావు



మాట్లాడుతూ మణిపూర్ హింసప్రమాదవశాత్తు జరిగింది కాదని ప్రభుత్వ ప్రోద్భలంతోనే,ఆశీస్సు లతోనే కుమ్మక్కుతోనే ఆధిపత్యవర ్గం బలహీనులపైన చేస్తున ్న దాడిగానే చెప్పాలన్నారు.మణిపూర్ జనాభాలో 54శాతానికి పైగా ఉన్న మైతీకులస్థులకు,కుకీ,నాగ,గిరి జన తెగలకు మధ్య అక్కడి రాష్ట్రప్రభుత్వం తన రాజకీయ లబ్దికోసం చిచ్చుపెట్టడమే ఈ మంటలకు కారణమన్నారు.సభలో న్యాయకోవిదులు ప్రొఫెసర్ ఎన్.రంగయ్య,ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు,అంతర్జాతీయ విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# మణిపూర్ విధ్వంసకర సంఘటన కారకులపై చర్యలు తీసుకోవాలి

**-రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ డిమాండ్**

**గుంటూరు కల్చరల్, జూలై 29, ప్రభాతవార్త :**

మణిపూర్ రాష్ట్రంలో మానవత్వం మరిచి క్రైస్తవులపై విధ ్వంసకర దాడులు చేస్తూ అభం శుభం తెలియని అమాయక ప్రజల ప్రాణాలు మానాలతో ఆటలు ఆడుకుంటూ అల్లర్లకు కారణమైన సంఘ విద్రోహ శక్తులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ నాయకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.మణిపూర్ సంఘటనకు నిరసనగా శనివారం లాడ్జిసెంటర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద అనేకమంది క్రైస్తవ నాయకులు విశ్వాసులతో నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ అల్లర్లకు అక్కడ అధికార పార్టీ రాజకీయ అవకాశవాదమే కారణమని,వీరి అవకాశవాద రాజకీయం వలనే అక్కడి ప్రజలు భారీగా నష్టపోయారని ఇప్పటికైనా కేంద్ర,రా ష్ట్ర ప్రభుతా ్వలు పారదర ్శకంగా చర్యలు తీసుకొని అల్లర్లను అదుపులోనికి తీసుకురావాలని కోరారు.ముఖ్యంగా క్రైస్తవ మందిరాలపై క్రైస్తవులపై విచక్షణ రహితంగా దాడులు చేయడానికి రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ముఖ్యంగా భారతదేశంలో క్రైస్తవ మిషనరీలు,క్రైస్తవ సంస్థలు భారతదేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయని ఎప్పుడు శాంతిని మాత్రమే కోరుకునే క్రైస్తవ మందిరాలు,క్రైస్తవులపై ఈ విధంగా దాడులు చేయడం చాలా అవమానకర సంఘటనగా భావిస్తున్నట్లు తెలిపారు.భారత రాజ్యాంగం భారత దేశంలోని ప్రజలందరికీ మత స్వేచ్ఛ నిచ్చిందని,ఒకరిని ఒకరు చంపుకోమని ఏ మతం చెప్పదని,బిజెపి అవకాశవాద విధానాలను సరైన పద్ధతిలో ఎదుర్కోవాలన్నారు.దేశంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మతాలకు,కులాలకు అతీతంగా పెద్దఎత్తున ప్రజలు వ్యతిరేకించాలన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూర్ అల్లర్లపై స్పందించి దానికి కారకులైన వారిపై చర ్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్రీయ క్రైస్తవ సమితి నేషనల్ కమిటీ మెంబర్,చవ్వాకుల రమేష్,గుంటూరు జిల్లా అధ్యక్షులు కన్నయ్య,రాష్ట్ర మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ నిర్మల,మోషే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన..లో డాక్టర్ కలాం కు ఘన నివాళి

**గుంటూరు కల్చరల్, జూలై 29, ప్రభాతవార్త :**భారతరత్న,మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం కు అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో రెండురోజులపాటు జరిగిన అబ్దుల్ కలాం ను స్మరించుకుందాం రండి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ దేశ అణుపితామహుడిగా,మానవతావాదిగా మాజీరాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం దేశానికి విలువైన సేవలు అందించారని భావి భారతపౌరులుగా ఉన్న యువతపై,విద్యార్థులపై ఆయన అపారమైన ప్రేమకనపరిచారన్నారు.విద్యావేత్త సింగరయ్య మాట్లాడుతూ రక్షణరంగంలో అబ్దుల్ కలాం కృషిమరువలేదని రాష్ ్టపతిగా భావితరాలు ఉజ్వల పథంలో పయనించేలా ఎన్నో స్ఫూర్తి సందేశాలను ఆయన అందించారన్నారు.కళాసౌధ,విశ్లేషకులు బి.వేదయ్య మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో జన్మించి పేదరికాన్ని జయించి తన స్వయంశక్తితో మేధాశక్తితో రాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు.కార్యక్రమంలో జయకుమార్,మల్లేశ్వరరావు,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా మొహర్రం పండుగ

**కారంపూడి, జూలై 29 ప్రభాతవార్తః** కుల, మతాలకు అతీతంగా మొహర్రం పండుగను మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కారంపూడిలోని చిన పీర్లచావిడి, పెద పీర్ల చావిడిలో గత 9 రోజుల నుంచి ఐదో రోజు, ఏడో రోజు, తొమ్మిది రోజు పీర్లకు పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి మహ్మద్ హుస్సేన్ పీర్లకు పట్టణంలో ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో ముస్లింలు, ఇతర మతాలకు చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పీర్లను నాగులేటిలో స్నానం చేయించారు. పీర్ల చావిడి ఎదురుగా ఏర్పాటు చేసిన అగ్ని గుండాన్ని పూడ్చి వేశారు. పెదకొదమగుండ్ల, ఒప్పిచర్ల, కాచవరం, పేటసన్నిగండ్ల గ్రామాల్లో మొహర్రం పండుగను జరుపుకున్నారు. మొహర్రం పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# సిలబం ఛాంపియన్ పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు స్పోర్ట్స్, జూలై 29, ప్రభాతవార్త :** ఏపి సిలంబం అసోసియేషన్ ఈనెల 23న అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో నిర్వహించిన స్టేట్ లెవల్ సిలబం ఛాంపియన్ షిప్‌పోటీల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలో 9వ తరగతికి చెందిన బి.నిశాంత్,8వ తరగతికి చెందిన డి.గని,6వ తరగతికి చెందిన బి.సంజన



పాల్గొని బంగారు పతకాలు సాధించి స్టెమ్ పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.పాఠశాల్లో ఏర్పాటుచేసిన అభినందన కార ్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ స్టెమ్ పాఠశాల చదువులోనే కాదు ఆటల్లోకూడా ముందుంటుందని కొనియాడి విద్యార్థులను అభినందించి కోచ్ కాశీనాథ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# పేరేచర్లలో మోడీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం

**మేడికొండూరు, జూలై 29, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజసా ్థన్‌లోని శిఖర్ జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని స్థానిక కృషి సమృద్ధి కేంద్రంలో నిర్వహించారు. ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాని ్న వీక్షించేందుకు అతిధులుగా రాష్ట్ర నేతలు కొక్కెర శ్రీనివాస్‌యాదవ్,యడ్లపాటి స్వరూపారాణి,సుబ్బారావు,మాజీ జెడ్పిటీసీ సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.మోడీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానంతరం కొక్కెర శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దేశ వ్యవసాయ చరిత్రలో ఈరోజు సువర్ణాక్షరాలతో లిఖించాలి ్సన రోజని రైతులకు గతంలో యూరియా కావాలంటే ఎరువుల దుకాణాల దగ్గర వరుసలో నిలబడి సొమ్మసిల్లి పడిపోయిన రోజులు 60సంవత్సరాల కాం గ్రెస్ ప్రభుత్వంలో చూశామని వచ్చిన యూరియాను బ్లాక్ మార్కెట్‌లో దళారులు దొడ్డిదారిన



అమ్ముకోవడం వలన యూరియా కొరత తీవ్రంగా ఉండేదన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోనికి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల యూరియా సమస్యకు శాశ ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ వేపపూత పూసిన యూరియా తీసుకురావడం జరిగిందని,దీంతోపాటు యూరియా 50కేజీల బస్తా వాస్తవ ఖరీదు రూ.2270లు ఉటే దీనిపై కేంద్ర ప్రభుత్వం రూ.2003లు సబ్సిడీ ఇస్తూ కేవలం రైతులకు రూ.266లకు యూరియా అందిస్తుందని తెలిపారు.అదేస్థాయిలో డిఎపి 50కేజీల బస్తాపై రూ.3771లు ఖరీదు ఉండగా కేంద్ర ప్రభుత్వం రూ.2421లు చెల్లిస్తూ కేవలం రైతులకు రూ.1350లకు ఇవ్వడం హర్ ్షించదగ్గ విషయమని అన్నారు.గుంటుపల్లి సాంబశివరావు మాట్లాడుతూ రైతులకు నరేంద్ర మోడీ ప్రభుత్వ వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ రాని సంస్కరణలు వచ్చాయన్నారు.వాటిలో భూసార పరీక్షలు రైతులకు చాలా మేలు జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాదినేని శ్రీనివాసరావు,జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు చిలకా బాలకోటయ్య గౌడ్,రాష్ట్ర మజ్దూర్ సెల్ పూర్వ కార్యదర్శి తిరుమలశెట్టి వెంకట రమణ నాయుడు,సీనియర్ నాయకుడు ఇండ్ల శ్రీధర్ బాబు,జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ పి.ప్రసాద్,స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి, గరుత్మంతుడు విగ్రహాల ప్రతిష్టకు భూమిపూజ

**గురజాల, జూలై 29 ప్రభాతవార్తః** పల్నాటి యాదాద్రిగా పిలవబడే గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో 36 అడుగుల ఆంజనేయస్వామి, గరుత్మంతుడు విగ్రహాల ప్రతిష్టకు శనివారం భూమిపూజ జరిగింది. ఈ విగ్రహాల ఏర్పాటుకు చింతలపూడి



బ్రదర్స్ రూ. 15 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, చింతలపూడి శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్‌లు కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఆలయ కమిటి సభ్యులు వీరికి శ్రీలక్ష్మీనరసింహస్వామి జ్ఞాపికను అందించారు.

# జగనన్న కాలనీలతో వైసీపీ నేతలకు లబ్ధి

**జనసేన జిల్లా కార్యదర్శి అంకారావు**

**గురజాల, జూలై 29 ప్రభాతవార్తః** జగనన్న కాలనీలతో కేవలం వైసీపీ నేతలు మాత్రమే లబ్ధిపొందారని జనసేన జిల్లా కార్యదర్శి కటికం అంకారావు అన్నారు. శనివారం మండలంలోని గంగవరం గ్రామంలో గల జగనన్న కాలనీలో ఆయన పర్యటించి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నేతలు పట్టా భూములను రూ. 15 లక్షలకు కొనుగోలు చేసి ప్రభుత్వం నుంచి రూ. 25 లక్షలకు బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి



రాగానే అర్హులందరికీ గృహాలు నిర్మించి ఇస్తామని మాయమాటలు చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక హామీని తుంగలో తొక్కారన్నారు. నాలుగేళ్లలో పూర్తిచేయని గృహ నిర్మాణాలను ఎనిమిది నెలల్లో ఎలా పూర్తి చేస్తారన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టీడీపీ హయాంలో పూర్తయిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఎందుకు అందించలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల కల్యాణ్, పసుమర్తి మణి, బీమా వెంకటేష్, కడియం వీరాస్వామి, నవీన్, వెంకటనారాయణ, నాగేంద్రబాబు, చిన్ని, హరి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ల స్థలాల్లో ఇసుకవాగు పూడిక మట్టి

**చోద్యం చూస్తున్న అధికారులు - తొలగించాలని జనసేన పార్టీ నేతలు**

**కారంపూడి, జూలై 29 ప్రభాతవార్తః** జగనన్న ఇళ్ల స్థలాలలో అధికార పార్టీ నేతలు గ్రామంలోని ఇసుక వాగు పూడికమట్టిని వేస్తే అది తొలగించాలని జనసేన పార్టీ నేతలు కోరడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలకు జననన్న ఇళ్ల స్థలాలపై ఎంత ప్రేమ ఉందనేది అర్థమవుతుంది. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీరు, చెత్తాచెదారం గ్రామం నడిబొడ్డున ఉన్న ఇసుక వాగుకు చేరుతుంది. అధికార పార్టీ నేతలు పూడిక తీయించి చెత్తాచెదారాన్ని ప్రభుత్వం



పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ట్రాక్టర్లతో వేయించారు. జగనన్న ఇళ్ల స్థలాలు డంపింగ్ యార్డుగా మారాయని జనసేన పార్టీ నేత కేశానుపల్లి కృష్ణబాబు అన్నారు. శనివారం పార్టీ నేతలతో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఇసుకవాగు పూడిక మట్టి జగనన్న కాలనీలో వేసినా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వంపై అధికారులకు, పార్టీ నేతలకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. చెట్లు పెరిగి అధ్వాన్నంగా ఇళ్ల స్థలాలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. తక్షణమే చెత్తాచెదారం తొలగించి జగనన్న ఇళ్ల స్థలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు నిర్మించాలని జనసేన పార్టీ నేతలు కోరుతున్నారు.

# ఘనంగా ముస్లీం సోదరుల మొహర్రం వేడుకలు

**వీరులపాడు, జూలై 29, ప్రభాత'వార్త' :**

మండలంలోని పలు గ్రామాల్లో మొహరం పండుగను ముస్లీం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.ముఖ్యంగా జుజ్జూరు గ్రామంలో పండుగను పురస్కరించుకొని పీర్లను అత్యంత వైభవంగా గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మొహరం అంటే త్యాగాలకు ప్రతీకగా ముస్లీంలు భావిస్తూ ఉంటారని నిర్వాహకులు తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో హిందూ ముస్లీం అంతా ఒకటేనని ఈ యొక్క పండుగను ముస్లీంలతో కలిసి హిందువులూ కూడా ఈ పండుగలో పాల్గొనడం విశేషం. తమ పూర్వీకులను పీర్ల రూపంలో కొలుస్తూ గ్రామస్తులు పెద్ద మొత్తంలో ఊరేగింపులు నిర్వహించారు.

# వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**దుర్గి, జులై 29, ప్రభాతవార్త :**

దుర్గి జెయంజె వృద్ధా ్శమంలో నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. శనివారం మాచర్ల మదర్‌థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో ఆశ్రమ నిర్వాహకులకు బియ్యం, కందిపప్పు అందచేశారు. వృద్దులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. తమ్మామ(రెడ్డి జన్మదినాన్ని



పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర ్భంగా సేవాసమితి అధ్యక్షులు కసిరెడ్డి శాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మాతగా గుర్తింపు పొందిన మదర్‌థెరిస్సా జీవితం ప్రపంచ మానవాళికి గొప్ప ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రార్ధించే పెదవులకంటే సహాయం చేసే చేతులు మిన్న అన్న మదర్‌థెరిస్సా మాటలను మదిలో నింపుకొని సేవాసమితి పల్నాడు ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు గాదె కిరిటిరెడ్డి, యం.పాపిరెడ్డి, జె.సత్యనారాయణరెడ్డి, ఆంతోనమ్మ, చిన్నప్పరెడ్డి, జెయంజె నిర్వాహకులు సిస్టర్ లిటిషా, సీమా, మేరి శశి, శౌరీలు, ఎల్లబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి ఎస్సైగా శివ నియామకం

**దుర్గి, జులై 29, ప్రభాతవార్త :** దుర్గి ఎస్సైగా మానిపాటి శివ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన అమరావతి పోలీసు స్టేషన్ నుండి కోటప్పకొండ అవుట్‌పోస్టులో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడ వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన కె.సతీష్ జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై శివ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షణ చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.



సమస్యలు ఎమైనా తలెత్తితే తమ దృష్టికి తీసుకొస్తే శాంతియుతంగా పరిష్కరిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాలపాల సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పులుల దినోత్సవం

**విజయపురిసౌత్, జూలై 29 ప్రభాతవార్త :**

విజయపురిసౌత్ అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జె.వెంకట్రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పులుల దినోత్సవం అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఏకం చేస్తుందని గత దశాబ్దంలో 97 శాతం పులులు



అదృశ్యమైయ్యాయని వాటిలో 3 వేలు మాత్రమే మిగిలి ఉన్నాయని శాస్త్రవేత్తలు కనుగొన్నబడిన తర్వాత 2010 నుండి అంతర్జాతీయ పులుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పులుల సంఖ్య అంతరించకుండా చూడడమే మన లక్ష్యమన్నారు. అడవులను నరకడం వల్ల వాటి ఆవాసాలు లేక పులులు చాలా తగ్గిపోతున్నాయని వాటి సంఖ్య పెరగడానికి అడవులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అబ్దుల్లా, అనీల్‌కుమార్, విజయనిర్మల, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం తక్షణం ఏర్పాటు చేయాలి

**: బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్**

**విజయవాడ(గవర్నర్‌పేట),జులై 29,ప్రభాతవార్త**

న్యాయవాదులకు రక్షణ చట్టం తక్షణం ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ సభ్యులు,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష ్ట అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) అధ్వర్యంలో విజయవాడ,గవర్నర్‌పేట లోని బాలోత్సవ్ భవనంలో దివంగత న్యాయవాది పరిమి మల్లిఖార్జునరావు సభా ప్రాంగణంలో ఐలు 12వ ఉమ్మడి కృష్ణాజిల్లా విజయవాడ నగర మహానగర సభ నిర్వహించారు. ఈ సభలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు సాధ్యాసాధ్యాలు అనే అంశంపై ఐలు జిల్లా అధ్యక్షులు వేము కోటేశ్వరరావు అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి న్యాయవాదులందరూ సమిష్టి పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకతను సభాముఖంగా వివరించారు.ఈ మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు ఎక్కువైపోయాయని, వాటిని నివారించాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి,దానిని తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అవసరముందని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం ఐలు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు కార్యదర్శి నివేదికను మహాసభలో ప్రవేశపెట్టగా ప్రతినిథులు చర్యలు జరిపి తీర్మానాలను ఆమోదించారు. వీటిలో ముఖ్యంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి చట్ట సభల్లో ఆమోదించాలనే డిమాండ్,జూనియర్ న్యాయవాదులకు నెలకు పది వేల రూపాయల స్టైఫండ్‌ను క్రమం తప్పకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు పది లక్షల రూపాయాలను ఏక మొత్తంగా వెల్ఫేర్ ఫండ్ రూపంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సి,ఎస్‌టి మైనార్టీ న్యాయవాదులకు అందించే స్టైఫండ్‌ను ప్రతి జిల్లాకు కేవలం ఐదుగురికి మాత్రమే ఇవ్వడం సరికాదని,అర్హులైన సభ్యులందరికి నెలకు ఎనిమిదివేల రూపాయల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయస్థానాల్లో ఖాళీగాఉన్న న్యాయమూర్తుల,న్యాయ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలో డెట్ రికవరీ ట్రిబ్యునల్,టాక్స్ ట్రిబ్యునల్ బెంచిలను వెంటనే ఏర్పాటు చేసి కక్షిదారులకు వ్యయ ప్రయాసలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు పై అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి లక్ష్మణరావు,ఐలు సభ్యులు,న్యాయవాదులు సప్పా రమేష్,బొమ్మసాని రవి,క్రాంతి,కాళహస్తి పద్మజ,చిలువేరు మార్కండేయ,రాంప్రసాద్,సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మిని మేనిఫెస్టో పేద ప్రజలకు మహిళలకు వరం

**ఎ కొండూరు, జులై 29, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అనంతరం ఎన్నికల ముందు మరో మెగా మేనిఫెస్టోను విడుదల చేస్తారని తద్వారా ప్రజలకు మహిళలకు యువతకు బిసి మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంకా ఈ మినీ మేనిఫెస్టో కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య, తిరువూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్, ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి, తిరువూరు ఎఎంపి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ వనపర్ల డేవిడ్ రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ శంకర్ మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, బెజవాడ ఆదిశేషు, జోగి రమేష్, గుర్రాల నాగార్జున, అన్నే వెంకట రవికుమార్ చౌదరి, షేక్ కరీముల్లా, ఎస్‌కె ఆదాం షరీఫ్, ఎస్‌కె బాజి, ఎస్‌కె సుభాని, తిరువూరు నియోజకవర్గ టిడిపి మహిల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ (దొరగారు) సూరిశెట్టి సుబ్బారావు, మరీదు చలపతిరావు, పాదాల ఆంజనేయులు (అంజి), జంగా కిషోర్ కుమార్ తదితర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో మినీ మేనిఫెస్టో ద్వారా ప్రజల్లో జోష్ నింపారు.

# జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించండి

**నందిగామ, జులై 29, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామం వద్ద వరద వచ్చే ప్రాంతంలో జాతీయ రహదారిపై నిర్మించాలని నందిగామ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం న్యాయవాదుల బృందం ఐతవరం వద్ద ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ జాతీయ రహదారి డిజైన్ లోపం వల్లే ఈ ప్రాంతంలో వరదలు వచ్చి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. నేషనల్ హైవే ఆథారిటీ లోపం వల్లే ఫ్లైఓవర్ నిర్మాణం జరగలేదన్నారు. ఈ విషయమై త్వరలో కోర్టుల పిల్ వేస్తామని న్యాయవాదులు తెలిపారు. వరదల్లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చేసిన అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జనార్ధన నాయుడుకు న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు మన్యం నారాయణరావు, పిపి రంగారావు, పింగళి నరసింహారావు, మట్ట ప్రసాద్, భాస్కర్‌రావు, బొందలపాటి రామకృష్ణ, ఆశాలత, విద్యాసాగర్, జిల్లేపల్లి రంగారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు



## సొంత పార్టీ ఎమ్మెల్యేల షాక్‌తో దిగివచ్చిన సిఎం
## ఒకేసారి 146 మంది తహశీల్దార్ల బదిలీ

**బెంగళూరు, జూలై 29:** కర్ణాటకలో మెజారిటీ కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు సిద్దరామయ్య ప్రభుత్వంలో ఉన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటు అయి మూడునెలలు కూడా పూర్తికాకముందే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వంలోని మంత్రుల తీరుపై బహిరంగంగా అసహనం వ్యక్తం చేయడం కలకలం రేపింది.సిఎం సిద్దరామయ్య ప్రభుత్వం అసమ్మతి శాసనసభ్యులను బుజ్జగించేందుకు ముందుకు వచ్చింది. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం శుక్రవారం ఒక్కరోజే రాత్రికి రాత్రే ఒకేసారి 146 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు పూర్తి కాకముందే అనేక మందిఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో ప్రభుత్వం మీద మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తిని చల్లార్చేందుకు కర్ణాటకలోని సిద్దరామయ్య ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే శుక్రవారం జరిగిన సిఎల్పి సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసి మంత్రుల మీద మండిపడ్డారని తెలిసింది. ఎమ్మెల్యేలను బుజ్జగించడానికి ఎమ్మెల్యేలు కోరుకున్న తహసీల్దార్లకే ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. తహశీల్దార్ల బదిలీలకు సంబంధించి ఒకరోజు మూడు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. 84 మందిని ఒకసారి 46 మందిని ఒకసారి. 16 మందిని తహశీల్దార్లను ఒకసారి బదిలీ చేస్తూ వేర్వేరుగా సిద్దరామయ్య ప్రభుత్వం ఒకేరోజు ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 12 మంది తహసీల్దార్లను ప్రస్తుత స్థానంలో కొనసాగించారు. ఇది బదిలీ ఆదేశాల్లో తెలిపింది. మొత్తం 146 మంది గ్రేడ్-1, గ్రేడ్-2 తహసీల్దార్లను మూడు విడతలుగా బదిలీ చేస్తూ ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆమోదం తెలిపిన నేపథ్యంలో శనివారం నుంచే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం
## రెండు బస్సులు ఢీ..ఆరుగురి మృతి

**ముంబై, జూలై 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. రెండు ప్రైవేటు బస్సులు ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుల్డానా జిల్లాలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, అమర్‌నాథ్ యాత్రకు వెళ్లి హింగోలి జిల్లాకు తిరిగి వస్తున్న బస్సు, నాసిక్ వైపుగా వెళుతున్న మరో బస్సును ఢీకొట్టింది. ముందు వెళుతున్న ట్రక్కును అధిగమించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మల్కాపూర్ ప్రాంతంలోని నందూర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 20 మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 32 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జులై ఒకటో బుల్డానా జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన రోజుల వ్యవధిలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

## నడిసంద్రంలో 36 మంది... 30 గంటలు శ్రమించి కాపాడిన నేవీ



**చెన్నై, జూలై 29:** చేపలవేటకు వెళ్లి నడిసముద్రంలో రెండు రోజుల పాటు చిక్కుకున్న 36మంది మత్స్యకారులను భారత నౌకాదళ సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఐఎన్ఎస్ ఖంజర్‌సాయంతో 30 గంటల పాటు శ్రమించి మత్స్యకారుల పడవలను ఒడ్డుకు లాక్కొచ్చారు. తమిళనాడులోని నాగపట్టణం తీరం నుంచి 36 మంది మత్స్యకారులు మూడు పడవల్లో ఇటీవల చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడంతోపాటు ఇంధనం లేకపోవడం, ఇంజిన్ సమస్య తలెత్తడంతో వీరి పడవలు నిలిచిపోయాయి. అలా రెండురోజుల పాటు వారు బంగాళాఖాతంలో చిక్కుకున్నారు. మత్స్యకారులు చిక్కుకున్నట్లు సమాచారం రాగానే నౌకాదళం అప్రమత్తమైంది. బంగాళాఖాతంలో విధుల్లో ఉన్న ఐఎన్ఎస్ ఖంజర్‌ను చర్యలకు పంపింది. వీరు మత్స్యకారుల కోసం గాలింపు చేపట్టగా తమిళనాడు తీరానికి దాదాపు 130 నాటికల్ మైళ్ల దూరంలో మూడు పడవలు కనిపించాయి. వెంటనే నౌకాదళ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. ఆ మూడు బోట్లకు తాళ్లు కట్టి 30గంటలకుపైగా లాక్కుంటూ చెన్నై హార్బర్‌కి తీసుకొచ్చారు. మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని నేవీ అధికార ప్రతినిధి కమాండర్ వివేక్ మండ్వాల్ వెల్లడించారు.



## కోలుకున్న లాలూ ప్రసాద్ యాదవ్

**పాట్నా, జూలై 29:** ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్ అనారోగ్యం నుంచి కోలుకున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ మేరకు లాలూ యాదవ్ నవ్వుతూ బ్యాడ్మింటన్ ఆడుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తేజస్వీ మండిపడ్డారు. ప్రతిపక్షమంటే ఉండేందుకే తన తండ్రిపై మోదీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతోందని ఆరోపించారు. 'ఆయనకు భయం అంటే ఏంటో తెలియదు. జైలుకు ఏ మాత్రం భయపడరు. ఆయన పోరాటం చేస్తారు. ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. చివరికి విజయం సాధిస్తారు' అని పోస్టుచేశారు. పశుగ్రాసం కుంభకోణానికి సంబంధించిన కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న లాలూప్రసాద్ యాదవ్ అనారోగ్య సమస్య కారణంగా బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స కోసం సింగపూర్ వెళ్లారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేశారు. గతేడాది డిసెంబరులో శస్త్ర చికిత్స అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

## మణిపూర్‌ను సందర్శించిన ఇండియా కూటమి ఎంపీల బృందం



**ఇంఫాల్, జులై29:** కల్లోలిత మణిపూర్‌లో ప్రతిపక్షాల కూటమి ఇండియాకు చెందిన ఎంపిలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మైతేయి, కుకీ వర్గాలకు చెందిన ప్రజ లతో మాట్లాడనున్నారు. శాంతి యుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి అన్నారు. 21 మంది సభ్యులతో కూడిన ఆ బృందం ఢిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్ చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్‌లో చురాచాంద్‌పుర్‌కు వెళ్లారు. ఒకటే హెలికా ప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృందాలుగా ఏర్పడి అక్కడకు చేరు కోనున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపుర్ జిల్లాలోని మైతేయిలున్న పునారావాస కేంద్రా నికి రోడ్డుమార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవా ల్సిన చర్యలను ఆమెతో చర్చించనున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పుర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవ ర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంతమయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపో యారు. వారిని దగ్గరకి తీసుకుని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. విపక్ష ఎంపిల మణిపుర్ పర్యటన నేపథ్యంలో బిజెపి విమర్శలు గుప్పించింది. అలాగే రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో మహిళలపై నేరాల గురించి మరోసారి ప్రశ్నిం చింది. ఇండియా కూటమి సభ్యులు మణిపుర్ నుంచి తిరిగివచ్చాక కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిని ఒక ప్రశ్న అడగాలనుకుం టున్నాను. ఆయన సొంతరాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతోన్న నేరాలకు ఆయన మద్దతిస్తారా? అని తెలుసుకో వాలనుకుంటున్నా. ఈ 20మంది ఎంపిలు రాజస్థాన్, బెంగాల్‌లోని పరిస్థితులపై నివేదికలు ఇస్తారా? అని అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. మణిపుర్ ఘర్షణలు, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో కేసును కేంద్రం సిబిఐకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

### మణిపూర్ ఘటనను నిరసిస్తూ లండన్‌లో భారత సంతతి మహిళా బృందం మౌన ప్రదర్శన



**లండన్, జులై 29:** మణిపుర్‌లో హింసను నిరసిస్తూ బ్రిటన్‌లో భారత సంతతి మహిళా బృందం ఆధ్వర్యంలో మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనకార్యక్రమాన్ని ద ఉమన్ ఆఫ్‌నార్త్ ఈస్ట్ ఇండియా సపోర్ట్ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు మహిళలు, పురుషులు చేపట్టారు. ఫేస్ మాస్కులు, ప్లకార్డులు ధరించి భారత రాయబార కార్యాలయం బయట వారు మౌనంగా ర్యాలీగా సాగారు. ఆపై పార్లమెంటు స్క్వేర్ నుంచి హౌస్ ఆఫ్ పార్లమెంటు కాంప్లెక్స్‌వద్ద గాంధీ విగ్రహం వరకూ నిరసనగా వెళ్లి అక్కడ తమ ఆందోళనను విరమించారు.

## త్వరలో భారత్ జోడో యాత్ర 2.0: కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!



న్యూఢిల్లీ, జులై 29: అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమార్ నుంచి కాశ్మీర్‌కు పాదయాత్ర చేసిన ఆయన ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర 2.0 మొదలుకానుందని కాంగ్రెస్ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భారత్ జోడో యాత్ర నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ హెడ్ దిగ్విజయ్ సింగ్ రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. గత వారం నుంచి పలువురు పార్టీ కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు. చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని యాత్ర 2 ప్రారంభతేదీ, రూట్‌మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఎఐసిసి మెంబర్ ఒకరు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌తో ముగిసింది. యాత్రను ప్రారంభించడానికి ముందు అహ్మదాబాద్‌లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. దీంతో గాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్‌బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా అగర్తలాతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది.

## సుప్రీం సిజెపై చేసిన వ్యాఖ్యలతో విశ్లేషకుడు శేషాద్రి అరెస్టు



**చెన్నై, జులై 29:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రచురణ కర్త బద్రి శేషాద్రిని తమిళనాడు పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. మణిపూర్ హింసాకాండ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆయన చేసిన వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. అరెస్టుకు కారణం తెలియనప్పటికీ సెక్షన్ 153, 153, 505 లాంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు పేర్కొన్నారు. కాగా బద్రి శేషాద్రి గత వారం జులై 22న ఆధాన్ తమిళ యూట్యూబ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మణిపూర్ హింసాకాండ, కుకీలు, మెయితీస్, నాగా జాతుల గురించి మాట్లాడారు. మణిపూర్ హింసలో అధికార బిజెపి ప్రభుత్వం పాత్ర గురించి వస్తున్న విమర్శలపై అలాగే భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గురించి చేసిన వ్యాఖ్యలపై పెరంబలూరు జిల్లా కున్నం నివాసి, న్యాయవాది కవియరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. ఇంటర్వ్యూలో బద్రి భారత ప్రధాన న్యాయమూర్తి గురించి మాట్లాడిన తీరు తనను కలవరపరిచిందని కవియరసు ఫిర్యాదులో పేర్కొన్నారు. మణిపూర్ హైకోర్టు మెయితేయి కమ్యూనిటీకి షెడ్యూల్డ్ తెగ హోదాపై ఇచ్చిన నిర్ణయం వల్ల మణిపూర్‌లో సమస్యలు ప్రారంభమయ్యాయని పేర్కొంటూనే ఈ విషయంలో సుప్రీంకోర్టు వైఖరిని ఆయన విమర్శించారు. సిజెఐ చేతిలో తుపాకీని ఉంచ వచ్చు. అతను శాంతి భద్రతలను కాపాడగలరా? అని ప్రశ్నించారు. బద్రీ సిజెఐ పదవిని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని, సుప్రీంకోర్టు గౌరవాన్ని, దేశ న్యాయవ్యవస్థను కూడా దిగజా ర్చారని కవియరసు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బద్రి శేషాద్రి అరెస్టును భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె అన్నామలై ఖండించారు.

సామాన్య ప్రజల అభిప్రాయాలను ఎదుర్కోవడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పాల్పడు తోందని పేర్కొన్నారు. ద్రావిడ మున్నేట్ర కజగం ప్రభుత్వం ప్రతీకారం కోసం, భవితవ్యం కోసం అవినీతిని అమలు చేయడం మాత్రమే తమిళనాడు పోలీసు అధికారుల పనా? అంటూ అన్నామలై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆవిష్కరణలకు ప్రయోగశాల మన విద్యావిధానం




**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

**న్యూఢిల్లీ, జులై 29:** భారత్ ఆవిష్కరణలకు ప్రయోగశాలగా మారిందని ప్రపంచదేశాలు గుర్తించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారతీయ శిక్షా సమాగమం కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత ప్రతిభను కాకుండా వారి భాషను బట్టి అంచనా వేయడం సరికాదని అన్నారు. భారత్‌లో తమ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయటానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. తమ దేశాల్లో కూడా ఐఐటి క్యాంపస్‌లను ప్రారంభించమని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి క్యాంపస్‌లను అబుదాబి, టాంజానియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణలకు హబ్‌గా మార్చడమే జాతీయ విద్యా విధాన లక్ష్యమని తెలిపారు. మన విద్యావిధానం సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థకు, భవిష్యత్తు సాంకేతికతకు సమాన ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు విపత్తు ప్రతిస్పందన, వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీలపై అవగాహన కల్పించాలని మోడీ కోరారు.

ఈ సందర్భంగా 12 భాషల్లోకి అనువదించిన పాఠ్యాంశ పుస్తకాలతో పాటు పిఎంశ్రీ తొలి విడత నిధులను విడుదల చేశారు. సమగ్ర, వినూత్న బోధన, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం, అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు సమాన, నాణ్యమైన విద్య అందిస్తూ వారిలో సంపూర్ణ పరివర్తన తీసుకురావాలన్న లక్ష్యంతో పిఎం శ్రీ పాఠశాలల ఏర్పాటుకు గతేడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## ఆసుపత్రిలో బుద్ధదేవ్ భట్టాచార్య: వెంటిలేటర్‌పై చికిత్స



**కోల్‌కతా, జులై 29:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. శ్వాససంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో కుటుంబసభ్యులు ఆయన్ను ఆలీపోర్‌లోని ఉడ్‌ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. 79 యేళ్ల భట్టాచార్య గత కొన్నేళ్లుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ఊపిరి ఆడాలంటే నెబ్యులైజర్ సపోర్ట్ తప్పనిసరి. అయితే గత కొన్ని రోజులుగా నెబ్యులైజర్ ఉపయోగించినా ఊపిరి ఆడటం చాలా కష్టంగా మారినట్లు సమాచారం. భట్టాచార్య రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అనూహ్యంగా పడిపోయినట్లు తెలుస్తోంది. రక్తపోటు కూడా నియంత్రణలో లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం ఆయన ఇంటి వద్ద పరీక్షించిన వైద్యులు నెబ్యులైజర్‌తో ఉపశమనం పొందటం కష్టంగా ఉందని గుర్తించి ఆలస్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు ఉడ్‌లాండ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారని కొన్ని గంటలు గడిచే వరకు ఎలాంటి ప్రకటన చేయలేమని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరోవైపు భట్టాచార్య ఆరోగ్యంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ ఆనంద్‌బోస్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి భట్టాచార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు, ఆరుగురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జులై 29:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు సంభవించాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారన్నారు. కానీ ఇప్పటి వరకు మృతదేహాలు లభ్యం కాలేదన్నారు. చింతగుఫా, కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటేకేద్వాల్ గ్రామ సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. డివిజనల్ కమిటీ మెంబర్, కిష్టారం ఏరియా కమిటీ ఇంచార్జి రాజుతోపాటు 30నుంచి 35మంది మావోయిస్టులు సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య గంటపాటు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురి నుంచి ఆరుగురు మావోయిస్టులు మృతి చెంది ఉండవచ్చు. లేదా గాయపడి ఉండవచ్చు అని పోలీసులు పేర్కొన్నారు. అయితే వారిని మావోయిస్టులు అడవుల్లోకి లాక్కెళ్లి ఉండొచ్చని, ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.



## తాలిబన్ సంచలన నిర్ణయం..
## పురుషుల నెక్‌టైలపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 29:** 2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు, ఆ దేశ ప్రజలపై పలు ఆంక్షలు విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో మహిళలపై అనేక ఆంక్షలు విధించారు. అందులో బహిరంగ ప్రదేశాల్లో మహిళలు హిజాబ్ ధరించడాన్ని తప్పనిసరి, యూనివర్సిటీ విద్యను అభ్యసించడాన్ని నిషేధించడంతో పాటు పాఠశాల విద్యపైనా అనేక ఆంక్షలు విధించారు. చివరికి మహిళలు బ్యూటీ పార్లర్లను నిషేధించారు. తాజాగా పురుషుల దుస్తులపై కూడా నిషేధాన్ని విధించేందుకు సిద్ధమయ్యారు తాలిబన్లు. వివరాల్లోకి వెళితే పురుషులు ధరించే నెక్‌టైలపై నిషేధం విధించేందుకు తాలిబన్లు సిద్ధమయ్యారు. నెక్‌టైలు క్రైస్తవ శిలువను పోలి ఉండడమే ఇందుకు కారణంగా చెప్పారు. ఈ విషయాన్ని 'ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్' డైరెక్టర్ మొహమ్మద్ హాషిమ్ షాహీద్ వ్రార్ వెల్లడించారు. అఫ్గాన్‌లో మతపరమైన విధానాలను నిర్ణయించే స్వతంత్ర సంస్థ ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్. ఆయన దీనిపై మాట్లాడుతూ కొన్ని సార్లు, నేను ఆసుపత్రులకు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, ఆఫ్గన్ ముస్లిం ఇంజినీర్ లేదా డాక్టర్ నెక్‌టైని ఉపయోగించడం చూశాను. నెక్‌టైకి మూలం ఏంటి, క్రిస్టియన్ శిలువను పోలి ఉందని, వీటిని నిషేధించాల్సి ఉందని అని పేర్కొన్నాడు. నెక్‌టైలపై నిషేధం విధించినట్లయితే, తాలిబన్ అధికారులు పురుషుల దుస్తువులపై ఆంక్షలు విధించడం ఇదే మొదటి సారి అవుతుంది.



## ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన జపాన్ విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ, జులై 29:** దేశ రాజధానిలో జరిగిన ఇండియా-జపాన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు వచ్చిన జపాన్ విదేశాంగ మంత్రి యోషిమస హయషి ఢిల్లీ మెట్రోలో ప్రయణించారు. ఆయనతో పాటు ప్రయాణించిన వారిలో జపాన్ రాయబారి హిరోషి సుజుకీ, డిఎంఆర్‌సి డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్, హయషి వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ నుంచి ఎల్లో లైన్‌లోని చావ్రీ జజార్, పటేల్ చౌక్ వరకు ఆయన మెట్రోలో ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను డిఎంఆర్‌సి ట్విట్టర్‌లో పంచుకుంది. భారత్-జపాన్ బంధం చాలాబలమైంది. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు జపాన్ మొదటి నుంచి నిధులు సమకూర్చింది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తోంది అని డిఎంఆర్‌సి డైరెక్టర్ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనకు జపాన్ విదేశాంగమంత్రి గురువారం ఇండియాకు వచ్చిన విషయం విదితమే. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు విడదీయలేని భాగస్వామి అని అన్నారు.





## కోచిలో ఆరేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

**కోచి ,జులై 29:** కిడ్నాప్‌కు గురైన ఆరేళ్ల బాలిక అలువా మార్కెట్ సమీపంలో శనివారం తీవ్రగాయాలతోకూడిన మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతురాలు బీహార్ నుంచి వలసవచ్చిన దంపతుల కూతురని, ఆమె తన ఇంటి బయట ఉన్నప్పుడు శుక్రవారం అపహరణకు గురైంది. కిడ్నాప్, హత్య కేసుకు సంబంధించి బీహార్‌కు చెందిన నిందితుడు అస్ఫాక్ ఆలమ్‌ను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేశారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఈ దంపతులు చూర్నిక్కర అనే ప్రాంతంలో నివసిస్తున్నారని, నిందితుడు ఆ బాలికకు స్వీట్లు కొనిస్తానని ఆశచూపి ఆ బాలిక ఇంటి వద్దనే కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు అస్ఫాక్‌ను పోలీసులు శుక్రవారం రాత్రే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించగా శనివారం ఉదయం నిందితుడు నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితమే నిందితుడు అస్ఫాక్ చూర్నిక్కర ప్రాంతంలో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. బాలిక మృతదేహం కనుగొన్న ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పోలీసులు పరిశీలించగా నిందితుడు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సదరు బాలికను తీసుకువెళుతున్న దృశ్యాలు కనిపించాయని, మళ్లీ సాయంత్రం 5 గంటలకు బాలిక లేకుండా నిందితుడు ఒక్కడే ఆ ప్రాంతం నుంచి వస్తున్నట్లు గుర్తించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత గానీ నేరానికి గల కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165 మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,123కి చేరగా,80,21,502 మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,100కి చేరింది.అందులో 68,34,142 మంది కోలుకున్నారు.71,945 మంది మరణించారు.

## కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లిన కారు



**తిరువనంతపురం, జులై 29:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్ లోకి ఓ కారు దూసుకెళ్లింది. నోయిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఢిల్లీ వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ కారు గవర్నర్ కాన్వాయ్‌లోకి దూసుకెళ్లడంతో ఇద్దరువ్యక్తులను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు మద్యం మత్తులో ఉన్నారని ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భద్రత విషయంలో కూడా ఉల్లంఘన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సిఎం ఇంటిపక్కనే ఉన్న ఓ వ్యక్తి ఆయన కాన్వాయ్‌కి అడ్డుగా తన వాహనాన్ని ఉంచారు.దాన్ని పక్కకు తీయాలని భద్రతా సిబ్బందికి చెప్పినా వినలేదు. చివరకు ముఖ్యమంత్రి అతడిని పిలిచి మాట్లాడారు.



# పవన్ వెర్రి ఆనందం

### బ్రో లో తనను పోలిన పాత్రపై అంబటి మండిపాటు

**విజయవాడ,జూలై29, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన తాజా సినిమాలో బ్రోలో ఓ సీను డిటో తనను పోలిన పాత్రను నటింపచేసి వెర్రి ఆనందం పొందుతున్నారని జలవన రుల మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ట్విటరు వేదికగాను, మీడియాతోను అంబటి పవన్ కళ్యాణ్‌పై పలు ఆరోపణలు చేసారు. పవన్‌కల్యాణ్ నైతిక విలువలు లేని వ్యక్తిత్వానికి నిదర్శనం, గౌరవ నీయమైన టీటీడీ అనుబంధ మీడియా పదవిని ఇస్తే ఉద్యోగినులను లైంగికంగా వేధించిన పృధ్వీని చేరదీయడం అన్నారు. బ్రో తాను చూడలేదని, ఈ సినిమాలో శ్యాంబాబు అనే పాత్ర పృధ్వీతో వేయించి తనపై సెటైరికగా విమర్శలు చేసాడన్నారు. దీనిబట్టి చూస్తే పవన్‌కు విలువలు ఎక్కడివన్నారు. తాను గెలిచిన ఆనందంతో సంక్రాంతికి డ్యాన్సులు వేశానన్నారు. మళ్లీ డ్యాన్సులు వేస్తానన్నారు. పవన్ కళ్యాణ్ చీటికి డ్యాన్సులు వేస్తున్నాడన్నారు. గెలిచినేడే డ్యాన్స్ సంక్రాంతి, ఓడినేడే డ్యాన్స్ కాళరాత్రి అంటూ విమర్శించారు. ఇక అప్పట్లో సంక్రాంతి పండుగ వేడుకల్లో అంబటి డ్యాన్స్ వేసారు. బ్రో సినిమాలో శ్యాంబాబు అనే పాత్రలో పృధ్వీ అంబటి తరహాలోనే అచ్చం అదే మాదిరిగానే ఆహార్యంతో డ్యాన్సులు వేసారు. ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం,జూలై 29, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం గౌతమీ గోదావరి నది వరద ఉధృతి పెరుగుతుండటంతో దానిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని ప్రజలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. శనివారం ఆయన వరద తీవ్రతను పరిపాలన అధికారి మునిస్వామి తదితర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా రాజీవ్ బీచ్ వెంబడి ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం యానం- ఎదుర్లంక బాలయోగి వారధి క్రింద కనకాలపేట పరిధిలోని గోదావరి వరదకు కోతకు గురవుతున్న ప్రాంతాలను సైతం ఆయన పరిశీలించారు. గతంలో ఎప్పుడూ కొద్దిపాటికి వరద నీటికే ఓల్డ్ రాజీవ్‌నగర్, బాలయోగి కాలనీ తదితర ప్రాంతాలు మునిగిపోయేవని కాని తాను శాసనసభ్యుడిగా గెలిచిన తర్వాత ఓల్డ్ రాజీవ్‌నగర్ వద్ద ఉన్న అవుట్‌ఫాల్ నిర్మాణం పిడబ్ల్యుడి శాఖ అధికారులను అప్రమత్తం చేసి త్వరితగతిన పూర్తి చేయించడం వెనువెంటనే లాకుకు గేట్లు ఏర్పాటు చేయించడం తదితర తక్షణ చర్యలు చేపట్టడంతో ఈ వరదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయిందని పేర్కొన్నారు. వరదనీరు నిల్వ లేకుండా చేసిన దీనికి సహకరించిన పిడబ్ల్యుడి అధికారులను ఆయన అభినందించారు. ఆయన వెంట ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈ కాళ్ళ నాగరాజు, జెఈ భగవాన్, బొద్దు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో లోక్‌సభ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నా

### రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు సిటీ, జూలై 29, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు లోక్‌సభ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. నెల్లూరు రూరల్ ఎంపీ రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటించారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవంతో పరిపాలన పట్ల అవగాహనతో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి రూరల్ ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికల్లో పోటీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని ఆకాంక్షించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతున్నాయని, సంక్షేమ పథకాల పట్ల అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ ఛైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్వర్ణ వెంకయ్య, స్థానిక నేతలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన జొన్నవాడ కామాక్షితాయి సన్నిధి

**బుచ్చి(నెల్లూరు) జూలై 29 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో కోటి కుంకుమార్చన మహాయజ్ఞం అత్యంతభక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 19 నుండి ప్రారంభం అయిన కోటికుంకుమార్చన 29 వ తేదీతో ముగిసింది. ఉదయం గోపూజ, వృషభార్చన, లక్ష్మీగణపతి పూజ, స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి నవావరణ పూజ, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు గోపుర మండపం ముందు భాగాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండం నందు శ్రీలలితా సహస్రనామ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా రాష్ట్రశాసనసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, కొలన్‌రాజారెడ్డి, పూజితశ్యామ్, తమ్మినేని మల్లికార్జునరావు దంపతులు, వల్లూరు రవీంద్రరెడ్డి దంపతులు, పిడూరు శంకర్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. ఆలయ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతు కోటికుంకుమార్చనకు 4 టన్నులు కుంకుమ వినియోగించినట్లు తెలిపారు. కంచికామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతిస్వామి ఆశీస్సులతో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించారని ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.



### వర్గ, జాతుల మధ్య వైషమ్యాలు రూపుమాపితేనే

# యూనిఫాం సివిల్ కోడ్ సాధ్యం : ఎంఎల్‌సి లక్ష్మణరావు

### న్యాయవాదుల సమస్యల కోసం సమష్టి పోరాటాలు చేయాలన్న సుంకర

### సభలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించాలని తీర్మానం

**విజయవాడ(గవర్నర్‌పేట),జూలై 29,ప్రభాతవార్త:** ముందుగా ప్రభుత్వాలు సమాజంలోని వివిధ వర్గాలు జాతుల మధ్య ఉన్న వైరుధ్యాలను రూపి మాపిన తర్వాతే యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం కోసం తొందరపడటం సరైన చర్య కాదని గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ శాసన మండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) అధ్వర్యంలో విజయవాడ, గవర్నర్‌పేట లోని బాలోత్సవ్ భవనంలో దివంగత న్యాయవాది పరిమి మల్లిఖార్జునరావు సభా ప్రాంగణంలో ఐలు 12వ ఉమ్మడి కృష్ణాజిల్లా విజయవాడ నగర మహానగర సభ నిర్వహించారు. ఈ సభలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు సాధ్యాసాధ్యాలు అనే అంశంపై ఐలు జిల్లా అధ్యక్షులు వేము కోటేశ్వరరావు అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ యూనిఫాం కోడ్‌కు సంబంధించి వర్తమాన సామాజిక రాజకీయ అంశాలను, భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల సారాన్ని విశదీకరించారు. ఐలు రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి న్యాయవాదులందరూ సమి ష్టి పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకతను సభాముఖంగా వివరించారు. అనంతరం ఐలు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు కార్యదర్శి నివేదికను మహాసభలో ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్యలు జరిపి తీర్మానాలను ఆమోదించారు. వీటిలో ముఖ్యంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి చట్ట సభల్లో ఆమోదించాలనే డిమాండ్, జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల స్టైఫండ్‌ను క్రమం తప్పకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు పది లక్షల రూపాయాలను ఏక మొత్తంగా వెల్ఫేర్ ఫండ్ రూపంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీ న్యాయవాదులకు అందించే స్టైఫండ్‌ను ప్రతి జిల్లాకు కేవలం ఐదుగురికి మాత్రమే ఇవ్వడం సరికాదని, అర్హులైన సభ్యులందరికి నెలకు ఎనిమిదివేల రూపాయల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయస్థానాల్లో ఖాళీగాఉన్న న్యాయమూర్తుల,న్యాయ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలో డెట్ రికవరీ ట్రిబ్యునల్, టాక్స్ ట్రిబ్యునల్ బెంచిలను వెంటనే ఏర్పాటు చేసి కక్షిదారులకు వ్యయ ప్రయాసలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పై అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో ఐలు సభ్యులు, న్యాయవాదులు సప్పా రమేష్, బొమ్మసాని రవి, క్రాంతి, కాళహస్తి పద్మజ, చిలువేరు మార్కండేయ, రాం ప్రసాద్, సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



ఐలు 12వ మహాసభలో ప్రసంగిస్తున్న శాసనమండలి సభ్యులు లక్ష్మణరావు

# రూ.50 లక్షల గంజాయి పట్టివేత: 19 మంది ముద్దాయిల అరెస్ట్, ఇద్దరు పరార్

**కావలి (నెల్లూరు), జూలై 29 ప్రభాతవార్త:** గంజాయి అక్రమరవాణా, విక్రయదారుల ఆటకట్టించి కావలి పోలీసులు 50 లక్షల రూపాయల విలువ చేసే వంద కేజిల గంజాయిని పట్టుకొని 19 మందిని అరెస్ట్ చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని కావలి డిఎస్పీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో డిఎస్పీ వెంకట రమణ పట్టుకున్న గంజాయిని చూపిస్తూ వివరాలు వెల్లడించారు. గంజాయి రహిత నెల్లూరు జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిఘా బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేసి గంజాయి ముఠా ఆటకట్టిస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ డి.హిమవతి పర్యవేక్షణలో కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సిఐ యం.రాజేష్, రూరల్ ఎస్ఐ సుమన్, పోలీస్ బృందంతో శనివారం ఈ ముఠాను చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఒక కారులో 50 లక్షల రూపాయల విలువ కల్గిన వంద కేజిల గంజాయిని 50 ప్యాకెట్లలో తరలిస్తుండగా ముసునూరు టోల్‌ప్లాజా వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రా,ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల నుండి బెంగుళూరు సిటీకి గంజాయి ప్యాకెట్లు కారులో అక్రమంగా తరలిస్తుండగా ఆకస్మిక దాడులు చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. గంజాయి తాగినా, అమ్మినా, రవాణా చేసినా, సాగు చేసినా కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరికలు చేశారు. గంజాయి కేసులలో శిక్షలు కఠినతరమన్నారు. పట్టుబడితే జీవితాలు సర్వనాశనమన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల పట్ల అప్రమత్తంగా వుంటూ నిఘా పెంచుకోవాలన్నారు. కళాశాలలకు వెళ్తున్న తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని మంచి మార్గంలో పెట్టాలని తల్లిదండ్రులకు డిఎస్పీ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా 'యువత మేలుకో-భవితను మలుచుకో-డ్రగ్స్‌ను వదులుకో' అనే నినాదంతో టోల్‌ఫ్రీ నెంబరు 14500ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**గంజాయి ముఠా అరెస్ట్:** బెంగుళూరుకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న, విక్రయిస్తున్న ముఠాలకు సంబంధించి 19 మందిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కేరళ రాష్ట్రం కన్నూరు తలసేరికి చెందిన అబ్దుల్ సాజిద్, పరాతాయిల్ అమర్‌నాథ్, కావలి పట్టణ శాంతినగర్‌కు చెందిన కొప్పోలు సుమంత్‌కృష్ణ వేణు, కావలి పట్టణ వాయునందన ప్రెస్ వీధికి చెందిన కోక్కు సాయి సునీల్, కావలి పట్టణ బాపూజీనగర్‌కు చెందిన కేతిరెడ్డి యుగణేష్, కావలి పట్టణ వెంగళరావునగర్‌కు చెందిన బీమ సుమన్, నెల్లూరు పట్టణం కుద్దూస్‌నగర్‌కు చెందిన షేక్ షమీర్, ఇందుపూరుపేట కోడూరుపాడు గ్రామానికి చెందిన అరవ ఓంరేష్, నెల్లూరు సిటీ కపాడిపాళెంకు చెందిన ఎస్.కె. సత్తార్, ఎస్.కె.పషూర్, నెల్లూరు సిటీ వెంగళరావునగర్‌కు చెందిన సాతూరి తిరుమల, నెల్లూరు సిటీ శ్రీముఖనగర్‌కు చెందిన ఇరకం రాజా, నెల్లూరు సిటీ జాకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన ఎస్.కె.బబ్లూ, నెల్లూరు ఓల్డ్ చెక్‌పోస్టు శెట్టిగుంట రోడ్డుకు చెందిన కయ్యరపు సతీష్, నెల్లూరు సిటీ ఆమదానగర్‌కు చెందిన నాగల పోలయ్య, కలిగిరికి చెందిన ఈస జయరాములు, బోగోలు మండలం అల్లిమడుగు సంఘంకు చెందిన గోగుల శ్రావణి, పోకూరు గ్రామానికి చెందిన నల్లగట్ల అరుణమ్మ, కందుకూరు రాంనగర్‌కు చెందిన నల్లగట్ల నాగరాజులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చినట్లు డిఎస్పీ తెలిపారు. కేరళ రాష్ట్రానికి చెందిన నజీల్, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బబ్లూలు పరారులో వున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, రూరల్ ఎస్ఐ సుమన్‌లు పాల్గొన్నారు. ఈ కేసును ఛేదించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



శనివారం మీడియా సమావేశంలో గంజాయి వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకట రమణ

# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి నిర్లక్ష్యం జబ్బు!

### యేళ్లుగా సాగుతూనే ఉన్న అభివృద్ధి పనులు

### జిల్లా అసుపత్రిగా స్థాయి పెంపు

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం జనాభా రోజు రోజుకు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడి ప్రభుత్వ స్థాయి కూడా పెరుగుతుంది. గతంలో వంద పడకల ఏరియా ఆసుపత్రిగా ఉన్నది నేడు జిల్లా అసుపత్రిగా స్థాయి పెంచారు. గతంలో వంద పడకలున్న ఆసుపత్రి రాబోవు రోజుల్లో 150 పడకలకు పెరి గింది. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు రూ.8కోట్లతో అదనపు భవనాల నిర్మాణం రెండేళ్ళుగా సాగుతూనే ఉంది. దాంతో రోగులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అయితే నిత్యం అభివృద్ధి గురించి వల్లించే పాలకులకు ఆసుపత్రి దుస్థితి తెలియదా? అనేది చర్చనీయాంశంగా మారింది. చనిపోతే సరైన మార్చురి లేదు. నిత్యం కేసులు తిరుపతికి రెఫర్‌తో బాధితులు తల్లడిల్లుతున్నారు.

**అసుపత్రి అభివృద్ధి ఎలా జరిగిందంటే :** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి ఎలా జరిగిందంటే 1999కి పూర్వం ఆసుపత్రి ప్రస్తుతం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌గా కొనసాగుతున్న ప్రాంతంలో 30పడకల ఆసుపత్రిగా ఉండేది. అప్పుడు నిత్యం ఓపి 150 నుంచి 400 ఉండేది. అప్పటి పాలకులు ఇక్కడ పని చేసిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎం రెడ్డి చొరవతో వందపడకల ఆసుపత్రిగా స్థాయి పెరిగింది. ఆసుపత్రిని అయ్యలనాడు చెరువులో వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచారు. రూ.5కోట్లు ప్రపంచ బ్యాంకు నిధులతో వందపడకల ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా పెంచారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. 12 ఎకరాల స్థలంలో ఆసుపత్రి సిబ్బంది క్వార్టర్స్‌ను నిర్మించారు.

**అభివృద్ధికి చొరవ ఎక్కడ?:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో గత ప్రభుత్వం పర్యవేక్షించుటకు 'ప్రత్యేక పాలనా కమిటిని' నియమించే వారు. నిర్దేశకులుగా స్థానిక శాసనసభ్యుడు ఉండేవారు. కమిటి సమస్యలను సమావేశంలో చర్చించేవారు. నెలకో ఒరెండు నెలలకో సమావేశాలుజరిపే వారు. పేదలకుఆ సుపత్రి సేవలు ఉపయోగపడేటట్లు పర్యవేక్షించే వారు. ప్రస్తుతపాలక ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సంప్రదాయానికి స్వస్తి చెప్పారు. అంతేకాక ఆసుపత్రిలో సమస్యలపై చర్చే లేదు. ఆసుపత్రికి వెళుతున్న నిరుపేదలను గురించి ఇక్కడ పని చేసే సిబ్బంది మొక్కుబడిగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా గైనకాలజీ విభాగం ఎంతో జవాబుదారి తనంతో వ్యవహారించాల్సి ఉంది. అలాంటిది ఇక్కడ కాన్పు అయ్యే కేసుల్ని కూడా తిరుపతికి రెఫర్‌చేస్తున్న దుస్థితి చోటు చేసుకుంది.



ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్

**నెలరోజులుగా ఆపరేషన్ థియేటర్ బంద్:** శ్రీకాళహస్తి ఆసుపత్రిలో రూ.8కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. గత నవంబర్ నాటికే పనులు పూర్తి కావాలి. కానీ పూర్తి కాలేదు. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. దాంతో ఆపరేషన్ థియేటర్‌లో నీళ్ళు దిగటంతో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఇన్‌ఫెక్షన్ వస్తుంది. ఈ సమస్యను గుర్తించిన డాక్టర్లు నెల రోజులుగా ఆపరేషన్లు ఆపివేసినారు. ఏ కేసు వచ్చినా తిరుపతికి రెఫర్ అంటున్నారు. దాంతో నిరుపేదలు అంబులెన్స్‌ల కోసం తిప్పలు పడుతున్నారు. పెట్టుబడులు పెట్టుకోలేక తల్లడిల్లుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి చొరవ తీసుకొని 15రోజులుగా ఆపరేషన్లు ప్రారంభించారు. సీజర్లు, జనరల్ సర్జరీలు నిర్వహిస్తున్నారు.

**ఆపరేషన్ థియేటర్ సిద్ధం:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ల సమస్యకు సంబంధించి ప్రభాతవార్త ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని వివరణ కోరగా ఆపరేషన్ థియేటర్ వల్ల ఇబ్బంది కల్గిందన్నారు. అయితే నిర్మాణానికి సంబంధించి తాను బాధ్యతలు తీసుకొని పది రోజులే అయ్యిందని వారితో చర్చిస్తామన్నారు. ఆపరేషన్లు ప్రారంభిస్తే ట్యూబెక్టమీలు రోజూ 15 నుంచి 20వరకు చేస్తామని విజయలక్ష్మి వివరణ ఇచ్చారు. రాబోవు రోజుల్లో 'రేఫర్లు' ఉండవని వివరణ ఇచ్చారు.

# ఏటిగట్టుకు చిన్నపాటి గండి: పూడ్చేందుకు పాట్లు

**అమలాపురం రూరల్,జూలై 29 ప్రభాతవార్త:** భారీ వర్షాల కారణంగా ఉగ్ర గోదావరి కన్నెరజేయడంతో అమలాపురం రూరల్ మండలం మీదుగా వెళ్ళిన అప్పర్ కౌశిక్ డ్రైన్‌కు బండారులంక గ్రామ పరిధి వల్లూరి వారి కాలనీ సమీపంలో ఏటిగట్టుకు గండిపడే సూచనలు కనిపించాయి. దాంతో స్థానిక ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు అధికారులు స్పందించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఆ గండిని పూడ్చేందుకు పాట్లు పడుతున్నారు. ఊరు శివారు పోలాల సమీపంలో ఏటిగట్టుకు చిన్నపాటి గండి పడటంతో ఇసుక బస్తాలు తీసుకువెళ్లేందుకు కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డీఓ బి.వసంత రాయుడు ఆదేశాల మేరకు అమలాపురం తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి ఆధ్వర్యంలో గండిని పూడ్చే పని చేపట్టారు. ఆ ప్రాంతానికి వాహనాలు వెళ్లే మార్గం లేక కూలీలు చేత ఇసుక బస్తాలను గండి వద్దకు తరలిస్తున్నారు. ఆ ఇసుక బస్తాలతో ఆ గండిని పూడ్చుతున్నారు. ఆ పనులను తహసీల్దార్ శ్రీ పల్లవితో పాటు స్థానిక నాయకులు అంకం పెదరాజు, జానా గణేష్, వీఆర్వో రాఘువులు శనివారం పరిశీలించారు. అయితే ఆ గండి పడిన సమీపంలో ఏటిగట్టు పల్లంగా ఉండటమే కాకుండా బలహీనంగా కనిపిస్తుంది. దాంతో ఇప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తోందనన్న భయంతో బండారు లంక వాసులు హడలెత్తిపోతున్నారు.



అలాగే ఇందుపల్లి గరువురును కూడా వరద తాకింది. శుక్రవారంతో పోలిస్తే శనివారం నాటికి వరద ఉధృతి మరింత పెరిగి ఇళ్ల చుట్టూ నీరు చేరింది. అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రం వరద నీటిలో చిక్కుకుంది. ఇక సాకుర్రు, గున్నేపల్లి అగ్రహారం, ఈదరపల్లి గ్రామాల్లోని పోలాలు పూర్తిగా వరద ముంపులో ఉన్నాయి. కూరపాదులు వరద నీటిలో కుళ్ళిపోతున్నాయి.

## ఎపి భారతీయ జనతపార్టీ ఇంచార్జ్ సునీల్ దేవధర్‌కి ఉద్వాసన

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ భారతీయ జనతపార్టీ సహ ఇంచార్జ్ సునీల్ దేవధర్‌కి ఆ పార్టీ ఉద్యావస పలికింది. జాతీయ కార్యవర్గం నుంచి సునీల్ దేవధక్‌రె తొలగించింది. ఇప్పటి వరకు జాతీయ కార్యదర్శిగా ఉన్న ఆయన పని తీరుపై జాతీయ నాయకత్వం అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. సునీల్ దేవధర్‌ను తొలిగించింది. ఆయన పలు మార్లు రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు కేంద్ర,రాష్ట్ర సంబంధాలను దెబ్బతీసే రీతిలో సాగాయనే ఆరోపణలు ఉన్నాయి. విశాఖ సభలో అమిత్‌షా ప్రసంగానికి దేవకర్ ఫీడ్ బ్యాక్ చేసారంటున్నారు. ఈ క్రమంలో భీజెపి జాతీయ కమిటీని అధిష్టానం శనివారం ప్రకటించింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌ను, ఏపీ నుంచి బీజేపీ నుంచి జాతీయ కార్యదర్శిగా కొనసాగింపుకు అవకాశం కల్పించింది. సత్యకుమార్‌కు జాతీయ కార్యవర్గంలో స్థానర లభించే విషయంలో పలు అనుమానాలు వ్యక్తమైన చివరి ఆయనకు ఆ అవకాశం లభించింది.



## ఎటుచూసినా భక్త జన సందోహమే

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి. ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల, పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోడషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోడషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి అభిషేక దృశ్యం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## చంద్రబాబు..దయచేసి మా జిల్లాకు రావొద్దు..!

### రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో :** చంద్రబాబు దయచేసి మా జిల్లాకు రావొద్దని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనంతపురం జిల్లాలో వర్షపాతం నమోదవుతూ భూగర్భజలాలు పెరగడంతో పాటు పంటల సాగు విస్తీర్ణం పెరిగిన తీరును గమనించాలని లోకేష్ పాదయాత్ర తరువాత వర్షాలు పడని వైనాన్ని కూడా గమనించాలన్నారు. అనంతపురం జిల్లాకు మీరు రావద్దండి బాబు, మీరు వస్తే క్షామం తప్ప క్షేమం వుండదన్నారు. ఆగస్టు 3న చంద్రబాబు అనంతపురం జిల్లాకు వస్తున్నారని జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సాగునీటి ప్రాజెక్టుల పనులు ముందుకు సాగడంలేదంటూ వాటిని పరిశీలించేందుకు చంద్రబాబు వస్తున్నట్లు చెబుతున్నారని, వ్యవసాయం దండగ అన్న వ్యక్తి హంద్రీనీవాను సాగునీటి ప్రాజెక్ట్ నుండి తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చిన వ్యక్తి ఈ రోజు సాగునీటి ప్రాజెక్ట్‌ల గురించి మాట్లాడుతున్నారన్నారు. నాలుగేళ్ల మా జిల్లాలో వర్షాలు బాగా కురిశాయని మీ కొడుకు వచ్చిన వెంటనే ఆగిపోయాయన్నారు. ఇప్పుడిప్పుడే మళ్లీ వర్షాలు పడుతున్నాయని ఈ సమయంలో నువ్వు వస్తున్నావు మీ పరిపాలనలో వున్న కరువును పిలుచుకరావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుల కోసం మీరు ఖర్చు చేశామని చెబుతున్న 60 వేల కోట్ల రూపాయలను నిజంగా అవసరమైన మేరకు పద్ధతి ప్రకారం ఖర్చు చేసి వుంటే రాయలసీమను సస్యశ్యామలం చేసి వుండవచ్చున్నారు. హంద్రీనీవా ఒకటో దశ, రెండవ దశ, వెలిగొండ ప్రాజెక్ట్, గాలేరు - నగరి పూర్తి చేసి వండవచ్చున్నారు. మీ చిత్తశుద్ధిలో లోపం వుంది కాబట్టే నీళ్లు పారిద్దామనే ప్రయత్నం చేయలేదని, నిధులు మాత్రమే పారించారన్నారు. పోలవరంను ఎటిఎంలా వాడుకున్నారంటూ ప్రధాని మోడి మొట్టికాయలు వేసింది మీకేనని, ఉత్పాదక రంగంలో పెట్టుబడులు పెట్టకపోవడం వల్ల రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు

## బిసి వ్యక్తి ప్రధానిగా ఉన్నా..ఒరిగిందేమీ లేదు

### జనగణనలో కులగణన చేయడానికి ఎందుకీ జాప్యం?

### ఆగస్టు 7న తిరుపతిలో జాతీయ ఓబిసి మహాసభ

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 29 ప్రభాతవార్త:** దేశానికి గత తొమ్మిదేళ్లుగా బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి మోడీ ప్రధానిగా ఉండి కూడా బిసిలకు ఒరిగిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు వాపోయారు.శనివారం తిరుపతి నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి బిసిల మద్దతు కోరే రాజకీయ పార్టీలు..వారి గెలుపు అనంతరం బిసిలను గాలికొదిలేయడం అనాదిగా వస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ ఒళకబోస్తోందని మండిపడ్డారు.పదేళ్లకు ఓసారి దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన జరపాలని బిసి సామాజికవర్గం వారు గొంతెండిపోయేలా అరుస్తున్నా..దానిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి వస్తే 2021లో జరిగే జనాభా లెక్కల సేకరణలో కులగణన చేపడతామని బిజెపి ప్రతిపక్ష హోదాలో పార్లమెంట్ సాక్షిగా వాగ్దానం చేసింది.అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లకు పైగా అవుతున్నా,నాయకులు ఆ దిశగా అడుగులు వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తంచేశారు.గత కొన్నేళ్లుగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓబిసి నాయకులు అనేక పర్యాయాలు నిరసన ర్యాలీలు,మహాధర్నాలతో పాటు పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాలు చేపట్టినా,గతంలో తాము ఇచ్చిన హామీని విస్మరించడం బిసిలను మోసం చేయడమేనని దుయ్యబట్టారు.స్వాతంత్ర్యం అనంతరం ఏడు దశాబ్దాల తరువాత ఒక బిసి వ్యక్తి ప్రధానిగా అయ్యారు. ఇకమీదట బిసి సామాజికవర్గానికి అంతా మేలే జరుగుతుందని సంబరపడ్డాము. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్,కేంద్రంలో ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు,మండల్ కమిషన్ నివేదికను వెలికితీసి అందులోని మిగిలిన అంశాలను పూర్తిగా అమలు చేస్తారనుకుంటే, తమకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు.బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఆగస్టు 7వ తేదీ మండల్ డే సందర్భంగా తిరుపతిలో జాతీయ ఓబిసి మహాసభ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.ఈ మహాసభలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు,జాతీయ బిసి నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు.



సమావేశంలో వేదికపై మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్

## ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా దళితులు ఎదగాలి

### దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్త:** ప్రత్యమ్నాయ రాజకీయ శక్తిగా దళితులు ఎదగాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పార్టీ ఏపి రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను ప్రొఫెసర్ డాక్టర్ విఎల్ రాజు ప్రారంభించారు. మొదటగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆ క్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడి కులాలు పాలనలో దళితులకు రక్షణ లేక అన్యాయం జరుగుతోందన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసుకోవాలంటే దళిత బహుజన జాతులకు పొలిటికల్ పవర్ సాధనలో సిఎం పదవిని దక్కించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం పదవిని దళితజాతి దక్కించుకోకపోతే భవిష్యత్ లేదని, జాతికి బానిసత్వంలోనే కొనసాగుతారన్నారు. మూడు ప్రధాన అగ్ర కులాల దోపిడి రాజకీయాలని ఓడించడానికి, ఈ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అంబేద్కర్ వాదులను చట్టసభలకు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వారధి యాకోబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుమ్మడి మహాలక్ష్మి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నెలబాలుడు పాల్గొన్నారు.

# తరుణ వ్యాధుల నియంత్రణకు కీలక కార్యాచరణ

## వరదలు,భారీ వానలను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యసేవలు మెరుగుపర్చాలి: సీఎం జగన్

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** వాతావరణ పరిస్థితుల్లో మార్పులు,వరదల కారణంగా అనేక తరుణ వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యశాఖతో పాటుగా, ప్రజారోగ్య విభాగాలు తగిన కార్యచరణ అమలు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఆస్పత్రుల్లో మందుల కొరత ఉందనే విమర్శ తలెత్తకూడదన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.దాదాపు అన్ని ఆస్పత్రుల్లో నిర్దేశిత వ్యవధిలో కేటాయించిన మందుల బడ్జెట్‌ను అందజేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.విలేజీక్లినికు ల్లో అత్యవసరంగా అందించే మందులు 26కు తగ్గకుండా ఉండాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకంగా ఆదేశించారు.వీటితో పాటుగా ప్రతి 104 సంచార వైద్యశాలల్లోను మందులను అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.రోగులకు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.వీటిలో నాసిరకం మ ందులు లేకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి తేడా రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విలేజీ క్లినిక్కుల స్థాయి నుంచి



డెంగ్యూ,మలేరియా గుర్తింపు కిట్లు ఉండాలన్నారు.ఇప్పటికే ఆ దిశలో ఏర్పాటు జరిగినందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఫీవర్ సర్వే జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత ఆరోగ్య సిబ్బంది తరుణ వ్యాధుల అంశంపై దృష్టి పెట్టాలన్నారు.కీలకంగా సీజన్ మారినందున పిల్లల ఆరోగ్య పరిస్థితిపై శ్రద్ధ పెట్టాలన్నారు.పాఠశాలలు,హస్టళ్ళలో ఆరోగ్య కార్యకర్తలు పర్యటించి పిల్లల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించాలన్నారు.నియంత్రణకు అవసరమైన మందులను ఏర్పాటు చేసింది.తరుణవ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టి,అందుకు అనుగుణంగా మందులను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.దాదాపు 600 రకాల మందులను వివిధ రకాల రుగ్మతల నివారణ దిశలో మందులను ప్రభుతా వ్సప్రత్రుల ఫార్మసీలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది.విలేజీ క్లినిక్‌లనుంచి బోధనాస్పత్రుల వరకు పూర్తిస్థాయిలోమందులను వినియోగంలో ఉంచింది. ప్రభుత్వాస్పత్రుల్లో నాణ్యమైన మందులు అంది ంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది.మందుల నాణ్యతపై తరచు నివేదికలను తీసుకుంటుంది.క్షేత్రస్థాయి ఆస్పత్రి నుంచి ప్రాణాంతక,సంక్లిష్ట పరిస్థితుల్లో అత్యావసరంగా ఇచ్చే మందులను అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ప్రభుత్వ ఆస్పత్రులంటే ఎటువంటి స్థితిలోనైనా వైద్యం అందుబాటులో ఉంటుందనే నమ్మకం కల్పించాలన్న సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంది..ప్రభుత్వ ఆస్పత్రులంటే అక్కడ వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీవుండదనే నమ్మకం ప్రజల్లో కలుగాలన్నారు.ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత,నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా జిఎంపి ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కోసం నిరంతర తనిఖీలు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు,రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక, సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.

# నాయకులు వస్తూ, పోతూ ఉంటారు.. కార్యకర్తలే శాశ్వతం

### రాబోయే తొమ్మిది నెలలే కీలకం

### నిత్యం ప్రజల్లో ఉండి అరాచక పాలనపై చైతన్యం తీసుకురండి

### పర్చూరు నియోజకవర్గ సమావేశంలో యువనేత లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఎండా, వానకు తట్టుకుని 2200 కి.మీ పాదయాత్ర పూర్తి చేశాను. 5 కోట్ల మంది ప్రజల ఆశీస్సులు, టీడీపీ కుటుంబ సభ్యులు ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపిస్తోందని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ప్రకాశం జిల్లా గుండ్లాపల్లి క్యాంప్ సైట్‌లో పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు ఇబ్బంది వస్తే నేరుగా పార్టీనే స్పందిస్తోందని, ఏ పార్టీ చేయనివిధంగా కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు భీమా కల్పించాం, జిల్లాలో పెద్దాయన అని చెప్పుకుని తిరిగిన వ్యక్తి పార్టీ మారారు. కానీ కార్యకర్తలు మారలేదు. నాయకులు వస్తూ పోతుంటారు.. కార్యకర్తలే శాశ్వతం. గత నాలుగేళ్లలో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అక్రమ కేసులు



లోకేష్‌ను సన్మానిస్తున్న నేతలు

ఎదుర్కొం టున్నారు. రాష్ట్రం సరైన దారిలో లేదు. రాబోయే తరాలు బాగుండాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలి. మొదట టీడీపీ శ్రేణులపై దాడులు చేశారు. తర్వాత ఎస్సీ,ఎస్టీ, బీసీలపై దాడులు చేశారు. ఇప్పుడు ఏకంగా పోలీసులపై కూడా దౌర్జన్యాలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకుఇంకా తొమ్మిది నెలల సమయం ఉంది. అందరూ కలసి పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, పని చేసేవాళ్లను ప్రోత్సహిస్తూ మన బూత్, మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా అందరూ ప్రతి బూత్ వారీగా పార్టీకి మెజార్టీ తీసుకురండి, మీ భవిష్యత్ నేను చూసుకుంటా అని భరోసానిచ్చారు.

**పర్చూరులో మళ్లీ పసుపుజెండా ఎగరాలి:** పర్చూరులో మళ్లీ టీడీపీ జెండా ఎగరాలి. ఏలూరిసాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలి. ప్రభుత్వ ఎదురుదాడులను పర్చూరు ప్రజలు ఎదుర్కొన్నారని అన్నారు. పర్చూరు ప్రజలు చాలా తెలివైన వాళ్లు అని, ఈసారి మనం గెలుపుపై కాదు, మెజార్టీపై దృష్టి సారించాలని చెప్పారు. క్లస్టర్, బూత్, యూనిట్, మండల అధ్యక్షులు కలిసి పనిచేయాలని అన్నారు. వారానికి ఐదు రోజులు, రోజుకు రెండు గంటలు కష్టపడండని తెలిపారు. విద్యుత్‌ఛార్జీలు, ఆర్టీసీఛార్జీలు, పెట్రోల్, గ్యాస్,ఛార్జీలు విపరీతంగా పెరిగాయని, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతి గడప తలుపుతట్టండి:** మనం మహాశక్తి కార్యక్రమం తీసుకొచ్చాం. అధికారంలోకి వచ్చిన యేడాదిలో అమలు చేస్తామని, ప్రతి ఇంటి తలుపు తట్టండి, చివరి ఓటు పడే వరకు కాపలా కాయాలని చెప్పారు. నేను పాదయాత్ర ప్రారంబించినప్పుడు అడ్డుకుంటామని అన్నారు. కానీ కార్యకర్తలు వైసీపీ వాళ్లకు బుద్ధి చెప్పారని, పలానా వ్యక్తి ఓటే వేయరు అని అనుకోవద్దు, ఒకటికి పది సార్లు తిరగండి, మంగళగిరిలో ఓడిపోయానని నేను వదిలి వెళ్లలేదని, ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నానని, మిమ్మల్ని అక్రమంగా ఇబ్బంది పెట్టిన వారిని నేను వదిలి పెట్టనని, మీకు ఏలూరి సాంబశివరావు అండగా ఉంటాడని, ఈ తొమ్మిది నెలల సమయం చాలా కీలకం అని, జగన్ పనైపోయిందన్న భావనలో వైసీపీ కార్యకర్తలున్నారని, జగన్ తీరు నచ్చక టీడీపీకి ఓటేయడానికి వైసీపీ కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి జగన్ అరాచకపాలనపై చైతన్యం తీసుకురావాలని తెలిపారు.

# ఫారెస్ట్ కాలేజీలో ఘనంగా ప్రపంచ పెద్దపులి దినోత్సవం

**ములుగు, జులై 29, ప్రభాతవార్త:** పర్యావరణ రక్షణకు పెద్ద పులుల పాత్ర అత్యంత కీలకమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్‌ఎం.డోబ్రియాల్ అన్నారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం శనివారం ములుగు ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం.డోబ్రియాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మారిన వాతావరణ పరిస్థితులు పర్యావరణ రక్షణకు ముప్పుగా మారాయని, ఉన్న అడవుల సంరక్షణ మాత్రమే దీనికి అనువైన పరిష్కారమని ఆయన అన్నారు. పులలను మనం కాపాడితే అవి అడవిని తద్వారా ప్రజలను కాపాడుతాయని తెలిపారు. ఈ విషయం ప్రతీ ఒక్కరు గ్రహించి ఇతరులను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పులుల సంఖ్య పెరిగేందుకు దోహదపడ్డాయని, ప్రస్తుతం దేశంలో 3,167 పులులు ఉన్నాయని తెలిపారు. అడవికి రాజులా పులి వ్యవహార శైలి, ప్రవర్తన గురించి ఆసక్తికరమైన విషయాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అటవీ ప్రభావిత గ్రామాల పరిసరాల్లో జంతువులు, మనుషుల మధ్య సంఘర్షణ నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పులుల ఆవాసాల్లో అలజడిని తగ్గించేందుకు కోర్ ఏరియాల్లో ఉన్న గ్రామాల తరలింపు ప్రక్రియను చేపట్టామని తెలిపారు. రాష్ట్ర స్థాయి అటవీ అధికారులు, ఉద్యోగులు ఫారెస్ట్ కాలేజీ, ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి నుంచి ట్రైనీలు మొత్తం 400 మంది టైగర్ డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. టైగర్ థీమ్‌గా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులు, ఉద్యోగులకు బహుమతులను అందించారు. అనంతరం అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల అభివృద్ధి, పురోగతిపై ఫీల్డ్ డైరెక్టర్లు వినోద్‌కుమార్, క్షితిజలు ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పులుల రక్షణ కోసం అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలపై



ములుగు అటవీ కళాశాలలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కాలేజ్ డీన్ ప్రియాంక వర్గీస్ వారికి చూపిస్తూ వివరించారు. ఫారెస్ట్ కాలేజీలో కొత్తగా ప్రారంభిస్తున్న ఎంఎస్సీ (వైల్డ్ లైఫ్) బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ (విజిలెన్స్) ఏలుసింగ్ మేరు, అడిషనల్ పిసిసిఎఫ్ (ఐటీ) వినయ్‌కుమార్, సిసిఎఫ్ రామలింగం, హైద్రాబాద్ సిసిఎఫ్ సైదులు, ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఆశ, ఫారెస్ట్ కేలేజీ అధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత గొప్ప 'ఈవెంట్ మేనేజర్'

### ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త:** ఈవెంట్ మేనేజ్మెంట్‌లో టిడిపి అధినేతను మించిన వారెవ్వరూ ఉండరని, చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ఏదో ఒకో ఆకర్షణ' జగచేసి జనాన్ని సమీకరించడం ఆయనకు మొదటి నుంచి అలవాటేనని రాజ్యసభ సభ్యులు, కాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శనివారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. బాబు చేపట్టిన వగళం యాత్రకు స్పందన కరువవ్వడంతో యాత్రకు గ్లామర్ అద్దేందుకు టివి యాంకర్‌ను హైదరాబాద్ నుంచి రప్పించారని, ఇక నుంచి యాత్రలో సినీ నటులు సందడి మొదలవ్వబోతోందని అర్థమవుతుందని ఆయన అన్నారు.' ఫ్లెక్సీలు హడావిడి మాని రాష్ట్ర ప్రయోజనాలకు పనిచేయాలి' బిజెపి నూతన అధ్యక్షురాలు ఫెక్సీలతో లేనిపోని హడావిడి చేసే బదులు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పాలనో, రైల్వేజోన్, ఇండస్ట్రియల్ కారిడార్ త్వరగా ఏర్పాటు చేయాలనో పోరాటం చేస్తే కాస్తయినా ప్రజలకు ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఒక పార్టీలో ఉంటూ వేరే పార్టీకి పనిచేయడం ఎందుకని ప్రశ్నించారు.' ఉదారంగా వరద సాయం' అధికార యంత్రాంగం మానవీయ కోణంలో వ్యవహరించి వరద భాధితులకు దారంగా సహాయం అందించాలని వరదలు, సహాయ పునరావాస చర్యలపై కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మో హన్‌రెడ్డి ఆదేశించారని విజయసాయిరెడ్డి తెలిపారు. శిబిరాల నుంచి తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2000, వ్యక్తులైతే రూ.1000 అందించా లని అలాగే దెబ్బతిన్న కచ్చా గృహాలకు తక్షణ సహాయంగా రూ.10,000 అందించాలని సిఎం ఆదేశించారని అన్నారు. సచివాలయ సిబ్బంది , వలంటీర్ల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.' విపక్షాలు కేంద్రానికి మద్దతుగా కలిసి రావాలి'దేశ సరిహద్దులో ఉన్న మణిపూర్‌లోని వివాదాస్పద అంశంపై సరిహద్దు దేశాల కుట్రల దృష్ట్యా అందరూ సమిష్టిగా ఉండాల్సిన అవసరం ఉందని, విపక్షాలు కేంద్రానికి మద్దతుగా కలిసి రావాలని విజయసాయిరెడ్డి కోరారు.

## ఎంపి సోయం బాబురావును బిజెపి నుంచి సస్పెండ్ చేయాలి : ఆయన వాఖ్యలపై లోక్‌సభ స్పీకర్, హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : మాజీ ఎమ్మెల్సీ రాములు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితానుంచి తొలగించాలని లేదంటే మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని అదిలాబాద్ బిజెపి ఎంపి సోయం బాబురావు వాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన్ను వెంటనే బిజెపి పార్టీనుంచి సస్పెండ్ చేయాలని ట్రైబర్ రిజర్వేషన్ పోరాట సమితి (టిఆర్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మణిపూర్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ గిరిజనుల మీద దాడులు చేస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసి ఎంపి సోయం బాబురావు ప్రకటనను ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి దాదాపు 33 గిరిజన సంఘాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఎంపి సోయంబాబురావును బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అలాగే బంజారాల పట్ల బిజెపి రాష్ట్ర అద్యక్షులు కిషన్‌రెడ్డి తన విధివిధానాలను ప్రకటిం చాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తన రాజకీయ స్వలాభం కోసం బాబురావు ప్రశాంతంగా ఉన్న రెండువర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈయన్ను బిజెపి పార్టీ సస్పెండ్ చేయని పక్షంలో తాండాల్లో ఆపార్టీ నాయకులను తిరగనియ్యబోమని హెచ్చరించారు.

# దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్ వ్యవస్థ



గజ్వేల్‌లో ఎసిపి కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు మహమూద్‌అలీ, హరీశ్‌రావు తదితరులు

- శాంతిభద్రతల పటిష్టతతోనే రాష్ట్రం అభివృద్ధి
- పోలీసుల సంక్షేమానికి రూ.9,500 కోట్లు

గజ్వేల్, జులై 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నుండి శాంతి భద్రతలకు పెద్దపీట వేశామని హోం, జైలు, అగ్నిమాపక శాఖల మంత్రి మహమూద్‌అలీ పేర్కొన్నారు.

శనివారం గజ్వేల్ ఎసిపి కార్యాలయం, నియోజకవర్గ పరిధిలోని ములుగు, గౌరారం, గౌరారం రూరల్, కుకునూర్‌పల్లి నూతన పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ దేశంలోనే బెస్ట్ పోలీస్‌గా పేరుగాంచిందని కొనియాడారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఎన్నో రివార్డులు, అవార్డులు వచ్చాయన్నారు.

శాంతిభద్రతల విషయంలో, నేరస్థుల విషయంలో తెలంగాణ పోలీసులు ఎన్నో విజయాలు సాధించారని, శాంతిభద్రతలు సవ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సిఎం కెసిఆర్ పోలీస్ వ్యవస్థను ఆధునీకరించి వనరులు సమకూర్చి అధునాతనమైన వాహనాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి గ్రామంలో, పట్టణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 శాతం సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

సిఎం కెసిఆర్ పోలీసుల సంక్షేమం కోసం రూ.9,500 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణలో ఏ సమస్య ఉన్నా 24 గంటల్లో పోలీసులు పరిష్కరిస్తున్నారన్నారు.. ములుగు, గౌరారం, కుకునూర్‌పల్లి పోలీస్‌స్టేషన్లను 7వేల ఎస్‌ఎఫ్‌టి చదరపు అడుగుల్లో, గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయం 2వేల ఎస్‌ఎఫ్‌టి, గజ్వేల్ ఎసిపి కార్యాలయం 5,500 ఎస్‌ఎఫ్‌టి చదరపు అడుగుల్లో నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, శాసనమండలి సభ్యులు డాక్టర్ వి.యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట సిపి ఎన్.శ్వేతరెడ్డి, ఏసిపి రమేష్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోహిత్, కోహ్లీ లేకుండానే రెండో వన్డే బరిలోకి భారత్

**న్యూఢిల్లీ:** తొలి వన్డే నెగ్గి మాంచి ఊపుమీదున్న టీమిండియా నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తలపడుతోంది. తొలి మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చిన బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్ మైదానమే నేటి మ్యాచ్‌కు కూడా వేదికగా నిలుస్తోంది. ఈ పోరులో టాస్ గెలిచిన వెస్టిండీస్ భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది. తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసి ఓటమిపాలైన నేపథ్యంలో ఆతిథ్య విండీస్ ఛేజింగ్‌కు మొగ్గు చూపినట్లు అర్థమవుతోంది. కాగా ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో పలు మార్పులు జరిగాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియాకుహార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు విశ్రాంతి కల్పించారు. వారి స్థానంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చార. ఇక విండీస్ జట్టులో పావెల్, డ్రేక్స్‌కు ఉద్వాసన పలికారు. అల్జారీ జోసెఫ్, కీసీ కార్టీలకు జట్టులో చోటు కల్పించారు.



అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన హిమతేజను సన్మానిస్తున్న పోలీసులు

## అండర్ 20 ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో
# కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ కుమారుడు

**తిరుపతి క్రైం, జులై 29, ప్రభాతవార్త** జూన్ 4 నుండి 7వ తేదీ వరకు సౌత్ కొరియాలో జరిగిన ఆసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత దేశం తరపున పాల్గొని 4/100 రిలే ఈవెంట్లో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించిన చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ వెంకటేశ్వర్లు కుమారుడు హిమ తేజను తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, తనక కార్యాలయం నందు దుశాలవతో తన తండ్రి సమక్షంలో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన కొడుకు హిమతేజ యొక్క ఇష్టాన్ని నిశితంగా గమనించి, ఎంతో కఠిన శిక్షణను ఇప్పించి, అటువైపుగా ప్రోత్సహించారు. ఫలితంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ జూన్ నెలలో సౌతు కొరియాలో జరిగిన ఏసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 400(4/100) రిలే ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచిన జట్టు సభ్యులలో ఒకరుగా ఉండి భారతదేశానికి బ్రాంజ్ మెడల్‌ను అందించారన్నారు. ఒక వైపు తనకిష్టమైన అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూనే మరో వైపు ఇంటర్ రెండవ సంవత్సరం చదువుకుంటూ అథ్లెట్ హిమతేజ మన దేశ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసారు. భవిష్యత్తులో ఇతను ఇంకా ఎన్నో పతకాలు సాధించి భారతదేశ గౌరవాన్ని శిఖరాగ్రాన నిలపాలని కోరారు. భవిష్యత్తులో అథ్లెట్ హిమ తేజకు పోలీస్ శాఖ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాన్ని అందించి ప్రోత్సహిస్తామని జిల్లా పి. పరమేశ్వర రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకటరావు పరిపాలన,విమల కుమారి నెరవిభాగం, మునిరామయ్య, రాజేంద్ర సెబ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రా ధరించిన బాబర్ ఆజామ్..
## నెట్టింట పేలుతున్న మీమ్స్!

**కొలంబో:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ వరుస షాక్‌లు ఇస్తున్నాడు. ఇటీవలే బోడి గుండుతో దర్శనమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచిన బాబర్ ఆజామ్ తాజాగా బ్రాతో కనిపించాడు. బ్రాలో బాబర్ ఆజామ్‌ను చూసి షాకయిన అభిమానులు సోషల్ మీడియా వేదికగా జోకులు పేల్చుతున్నారు. సాధారణం



గ పురుషులు బనియన్స్ ధరిస్తుంటారు. కానీ బాబర్ ఆజామ్ బ్రా వేసుకోవడంఅందరికి నవ్వులు తెప్పించింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు 2,0తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. రెండో టెస్ట్ విజయానంతరం ఓ చిన్నారి బాబర్ ఆజామ్ జెర్సీ కావాలని కోరాడు. దాంతో తాను ధరించిన జెర్సీని అక్కడే విప్పి ఇచ్చిన బాబర్ ఆజామ్ బ్రాలో ఉన్న తనను చూసుకుని డ్రెస్సింగ్ రూమ్‌లోకి పరుగెత్తాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే బాబర్ ఆజామ్ ధరించిన స్పోర్ట్స్ బ్రా చాలా మంది వాడుతారని క్రీడావర్గాలు పేర్కొన్నాయి.అది అమ్మాయిలు వేసుకునే బ్రాలానే ఉన్నా ఇది విభిన్నమైనదని చెబుతున్నారు. దీన్ని కంప్రెషన్ వెస్ట్ అని పిలుస్తారని భుజాల మధ్య వెనుక భాగాన్ని ఫిట్‌గా ఉంచేందుకు ఉపయోగపడుతుందని నిపుణులు వివరించారు. ఇదిచాలా తేలికగా ఉంటుందని, వేసుకున్నట్లు కూడా అనిపించదని, ఇందులో ప్రత్యేకంగా అమర్చిన జిపిఎస్ ట్రాకర్ ఉంటుందని చెబుతున్నారు. ఇది ఇచ్చే డేటాబేస్‌ను అనలిస్ట్‌లు పరిశీలించి ప్లేయర్ ఫిట్‌నస్‌ను అంచనా వేస్తారంట. భారత ఆటగాళ్లు కూడా ఈ తరహాలో బ్రాలను వాడరని, 2018లో అప్పటి కండిషనింగ్ కోచ్ శంకర్ బసు టీమిండియా ఆటగాళ్లకు ఇచ్చాడని జాతీయ మీడియా పేర్కొంది.

## కావ్య పాపను అలా చూడలేకపోతున్నా..
# సన్‌రైజర్స్‌ను బలోపేతం చేయండి

**-తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్**

**చెన్నై:** సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనపై తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందించారు. పేలవ ప్రదర్శన నేపథ్యంలో టీమ్ ఓనర్ కావ్య మారన్ పడే బాధను తాను చూడలేకపోతున్నానని తెలిపారు. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా జట్టును బలోపేతం చేయాలని కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్‌కు సూచించారు. గత నాలుగు సీజన్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణంగా విఫలమవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో అయితే ఎన్నడూ లేని విధంగా పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. కెప్టెన్ మార్చినా కోట్లు కుమ్మరించి స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసినా సన్‌రైజర్స్ హైదరాబాద్ రాత మారలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు హాజరయ్యే కావ్యమారన్ టీమ్ ఓటమిని తట్టుకోలేక ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ నెట్టింట వైరల్ అయ్యేవి. చాలా మంది ఫ్యాన్స్ ఆమె బాధను చూసి తల్లడిల్లిపోయేవారు. ఈ క్రమంలోనే జట్టు కంటే ఆమె చాలా ఫేమస్ అయ్యారు. రజనీకాంత్ అప్‌కమింగ్ మూవీ జైలర్‌ను కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్ నిర్మించారు. ఈ మూవీ ఆడియో లాంచ్ కార్యక్రమంలో తలైవా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ వైఫల్యాన్ని ప్రస్తావించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఓడినప్పుడు స్టేడియంలో కావ్య మారన్ నిరాశగా ఉండటం చూడలేకపోతున్నా. ఆమె బాధ పడటం చూసి తట్టుకోలేక చాలా సందర్భాల్లో టివి ఛానెల్ మార్చేసాను. కళానిధి మారన్‌ను నేను కోరేది ఒక్కటే. జట్టులోకి మంచి ఆటగాళ్లను తీసుకుని బలోపేతం చేయండి. వేలంలో మెరుగైన ఆటగాళ్లపై డబ్బులు ఖర్చు చేయండి. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా కావ్య మారన్ ఎగిరి గంతేయడం మేం చూడాలి అని రజనీకాంత్ కళానిధి మారన్‌ను కోరారు.



ప్రస్తుతం రజనీకాంత్ వ్యాఖ్యలు నెట్టింట వైర్‌గా మారాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు కూడా రజనీ కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నారు. తాము కూడా కావ్య పాప బాధపడటం తట్టుకోలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు. రూ.13.25 కోట్లు, రూ.8.75 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన హ్యారీ బ్రూక్, మయాంక్ అగర్వాల్ దారుణంగా విఫలమయ్యారు. హెడ్ కోచ్ బ్రియాన్ లారా కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. అతని అనాలోచిత నిర్ణయాలు టీమ్ ఓటమిని శాసించాయి. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ ప్రక్షాళనకు దిగినట్లు తెలుస్తోంది. అప్‌కమింగ్ సీజన్‌లో కోచ్‌తో పాటు కీలక ఆటగాళ్లను మార్చనున్నట్లు తెలుస్తోంది.

# వారిలా బ్యాటింగ్ ఉండదు, అయినా కోహ్లి ప్రత్యేకత అదే: ఆంబ్రోస్

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ప్రత్యర్థులు సైతం అతడి బ్యాటింగ్‌ను ప్రశంసిస్తారు. ప్రస్తుతం విండీస్ పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లి రెండో వన్డే కోసం సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లిపై విండీస్ మాజీ దిగ్గజం ఆంబ్రోస్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లి ఆటను అలాగే చూస్తూనే ఉండాలనిపిస్తుందని, మరే ఇతర బ్యాటర్ కూడా ఇలా ఆడలేడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి మధ్య చాలా వ్యత్యాసముందని వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లి ఆటను చూస్తుంటే హాయిగా ఉంటుంది. పరుగులువేగంగా చేస్తుంటాడు. కానీ మిగతావారిలా దూకుడుగా లేకుండానే స్కోర్‌బోర్డు పరిగెడుతుంది. ప్రతి బంతిని సిక్స్‌గా తరలించాలని భావించే బ్యాటర్ కాదు. అలా ఎట్టిపరిస్థితుల్లోనై కోహ్లి అలా ఆడడు. మీరంతా సిక్స్ హిట్టర్స్‌గా పిలిచే బ్యాటర్ల కంటే వేగంగా పరుగులు రాబడతాడు. అందుకే విరాట్ గొప్ప బ్యాటర్‌గా ఎదిగాడు అని ఆంబ్రోస్ తెలిపాడు. విరాట్ కోహ్లి అరుదైన ఘనతకు చేరువగా ఉన్నాడు. వన్డేల్లో 13వేల మార్క్‌ను తాకిన అయిదో ఆటగాడిగా రికార్డు సృష్టించే అవకాశం విరాట్ ముందుంది. ప్రస్తుతం 275 మ్యాచుల్లో 12,898 పరుగులతో ఉన్నాడు. మరో 102 పరుగులు చేస్తే 13 వేల మైలురాయిని అందుకుంటాడు. భారత్ తరుపున రెండో ఆటగాడిగా అవతరిస్తాడు. అంతర్జాతీయంగా సచిన్ అగ్రస్థానంలో ఉండగా సంగక్కర, రికిపాంటింగ్, సనత్‌జయసూర్య ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్‌తో తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగని విరాట్ కోహ్లి రెండో మ్యాచ్‌లోనైనా క్రీజ్‌లోకి వస్తే సెంచరీ సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# వరల్డ్‌కప్: భారత్‌లో వన్డే వరల్డ్ కప్ టికెట్ల విక్రయాలకు ముహూర్తం ఖరారు!



**న్యూఢిల్లీ:** నాలుగేళ్లకోసారి జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వరల్డ్ కప్ నవంబరు 19న ముగియనుంది. అయితే ఈ మెగా ఈవెంట్‌కు టికెట్ల అమ్మకాలపై బిసిసిఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 10 నుంచి వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయాలు జరపాలని బోర్డు భావిస్తోంది. బిసిసిఐ కార్యదర్శి జై షా వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరిగే రాష్ట్రాల క్రికెట్ సంఘాలతో సమావేశం జరిపారు. ఈసారి ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు జరపరాదని ఈ సమావేశంలో నిర్ణయించారు. అభిమానులు తప్పనిసరిగా టికెట్ కౌంటర్లకు వచ్చి టికెట్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అందుకోసం ఏడెనిమిది టికెట్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే టికెట్ల ధరలపై ప్రకటన ఉంటుందని షా వెల్లడించారు.

# పశుగ్రాసంపై భారత్ నిషేధం

**న్యూఢిల్లీ, జులై 29:** భారతదేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకు పైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. గత కొన్ని నెలలుగా, భారతదేశంలో పాల ధరలలో విపరీతంగా పెరిగింది. జంతువుల గడ్డి ధరలు విపరీతంగా పెరగడమే దీనికి ప్రధాన కారణం. దీంతో పశుగ్రాసం ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం నూనె తీసిన వరి ఊక ఎగుమతిపై నిషేధం విధించింది. ఆవులు, గేదెలకు మేత కాకుండా, కోళ్లు, చేపల పంపకం పరిశ్రమలలో వరి ఊకను కూడా ఉపయోగిస్తారు. ఇది జంతువుల ఆహారంలో 25 శాతం వరకు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దాని ప్రభావం పాల ధరలపై కూడా కనిపించేలా దాని ఎగుమతిని నిషేధించడం ద్వారా ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జులై 20న బాస్మతీయేతర బియ్యం విషయంలో ప్రభుత్వం పెద్ద నిర్ణయం తీసుకుని వాటి ఎగుమతిని నిషేధించింది. దేశంలోఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మార్గాల ద్వారా బియ్యం ఎగుమతి చేయడాన్ని ప్రభుత్వం నిషేధించకపోవడం విశేషం. భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న బియ్యంలో 25శాతం తెలుపు బాస్మతీయేతర బియ్యం ఉన్నాయి. భారత దేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకుపైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.



# భారీగా పెరిగిన పసుపు ధరలు

**ముంబై, జులై 29:** టమాట, పచ్చిమిర్చి, అల్లం తర్వాత ఇప్పుడు పసుపు ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లో ప్రధాన భారతీయ మసాలా ధర రెట్టింపు అయ్యింది. ఏప్రిల్-మే హార్వెస్టింగ్ నెలల్లో అన్‌సోనల్ వర్షాలు, ఇవి అవుట్ నుంచి ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. రుతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల విత్తనాలు ఆలస్యం అవుతున్నాయి. ధరలు గణనీయంగా పెరిగాయి. మండి ధరలు ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడుల్లో పసుపు క్వింటాల్ రూ.14వేలు పలుకుతోంది. ఇది ఏప్రిల్‌లో రూ.7 వేలుగా ఉంది. కమోడిటీ బోర్స్ ఎన్‌సిడిఎక్స్‌లో పసుపు స్పాట్ ధరలు క్వింటాల్‌కు రూ.12,904 వద్ద ఉంది. ఏప్రిల్-మేలో వర్షాలు పంటలో తేమకు దారితీశాయని, ఆరబెట్టటానికి సమయం లేకుండా పోయింది. మహారాష్ట్రలో దాదాపు 7-8లక్షల సంచులు లేదా 35వేల నుంచి 40వేల టన్నుల పసుపు తేమతో దెబ్బతిన్నది. పసుపు రైతులు ఇతర పంటలు సాగు చేయడంతో పంట తక్కువగా వస్తుందని ఒక వ్యాపారి చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వ్యాపారులు ఈ సంవత్సరం 10-15శాతం తక్కువ ఉత్పత్తిని అంచనా వేస్తున్నారు. స్పైస్ బోర్డు ఆఫ్ ఇండియా 2022-23 పంట




సంవత్సరంలో 1.16 మిలియన్ టన్నుల పసుపు ఉత్పత్తిని అంచనావేసింది. ఇది 2021-22తో పోలిస్తే 5శాతం క్షీణతను నమోదు చేసింది. ప్రస్తుత సంవత్సరంలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పసుపు విత్తనాల విస్తీర్ణంలో 10-20 శాతం క్షీణతను బోర్డు అంచనా వేసింది. అధిక ఎగుమతులు, పెరుగుతున్న దేశీయ వినియోగం కూడా దేశీయ సామాగ్రిని ప్రభావితం చేశాయని అధికారులు తెలిపారు. 2023లో పసుపు ఎగుమతి పరిమాణం. పసుపు ఉత్పత్తి చేసే ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ప్రపంచంలో పసుపు ఉత్పత్తిదారులో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. పసుపు ఉత్పత్తిలో భారతదేశం సుమారు 80శాతం వాటాను కలిగి ఉంది. తర్వాత చైనా 8శాతం, మయన్మార్ 4శాతం, నైజీరియా 3శాతం, బంగ్లాదేశ్ 3శాతంగా ఉంది.

# వాణిజ్యం

# 25 లక్షల మైలురాయికి రెనాల్ట్ నిస్సాన్

**చెన్నై, జులై 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ దేశీయ మార్కెట్లో కీలక మైలురాయిని చేరుకుంది. చెన్నైలోని తయారీ ప్లాంట్‌లో తన 25 లక్షల యూనిట్ల ఉత్పత్తి మార్కును దాటినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన 13 సంవత్సరాల్లో ఈ ప్లాంటు నుంచి సుమారు 20 రెనాల్ట్, నిస్సాన్ కంపెనీల మోడళ్లు విడుదలయ్యాయి. దేశీయ డిమాండ్‌కు తగిన ఉత్పత్తితో పాటు మధ్యప్రాచ్య దేశాలు, యూరప్, లాటిన్ అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌత్-ఈస్ట్ ఏషియా సహా మొత్తం 108 కంటే ఎక్కువ ప్రాంతాలకు కంపెనీలు యేటా 10 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు వెల్లడించింది. 2010 నుంచి నిస్సాన్, రెనాల్ట్ కంపెనీలు సంయుక్తంగా చెన్నైలోని ప్లాంటులో కార్లను తయారు చేస్తున్న విషయం విదితమే. భవిష్యత్తులోనూ ఇరు కంపెనీలు కలిసి మరో ఆరు కొత్త మోడల్ కార్లను విడుదలచేసేందుకు సిద్ధమవుతున్నాయి. భారత్‌లో తయారయ్యే ఈ కార్లు వినియోగదారుల అంచనాలకు తగినట్లుగా ఉన్నాయని రెనాల్ట్ నిస్సాన్ ఇండియా ఎండి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# సీనియర్ మేనేజ్‌మెంట్‌లో టిసిఎస్ మార్పులు

**బెంగళూరు, జులై 29:** దేశీయ అతి పెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో (ఎస్‌ఎంపి) పలు మార్పులను చేసింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అనంత్ కృష్ణన్ అక్టోబర్‌లో పదవీ విరమణ నేపథ్యంలో జులై 31 తర్వాత ఆయన సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో ఒకరిగా కొనసాగరని కంపెనీ శనివారం తెలిపింది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలో ఫైలింగ్ చేసిన వివరాల ప్రకారం, టాటా గ్రూప్ కంపెనీ చీఫ్ సర్వీసెస్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ హారిక్ విన్ ఆగస్టు 1, 2023 నుంచి కొత్తగా ఎస్‌ఎంపిగా బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. ఈయన ఇంతకుముందు టిసిఎస్ డిజిటేట్‌కు నాయకత్వం వహించాడు. ఈయనతో పాటు కొత్త సభ్యులుగా శంకర్ నారాయణన్, వి రాజన్న, అశోక్ పాయ్, రఘురామన్ అయ్యస్వామి, శివ గణేశన్‌లు జులై 31 నుంచి కొత్తగా సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయి సభ్యులుగా నియామకం కానున్నారని కంపెనీ పేర్కొంది.




# చిక్కుల్లో మస్క్ 'ఎక్స్'

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 29:** ట్విట్టర్ త్వరలో ఓ సూపర్ యాప్‌గా రూపాంతరం చెందబోతోందని చెబుతూ, ఎలాన్ మస్క్ దాని పేరును 'ఎక్స్‌కామ్'గా మార్చారు. ఈ మార్పు చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. అయితే ఈ విషయంలో ఆయనకు చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ట్విట్టర్ కేంద్ర కార్యాలయంపై ఏర్పాటుచేసిన లోగో గురించి శాన్‌ఫ్రాన్సిస్కో యంత్రాంగం విచారణకు ఆదేశించింది. భవనాల తనిఖీల విభాగం అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక సంస్థ లోగో, గుర్తును మార్చాలనుకున్నప్పుడు ముందుగా అనుమతి తీసుకోవాలి. డిజైన్, భద్రతా కారణాల దృష్ట్యా ఈ అనుమతులు అవసరమని చెప్పారు. అపర కుబేరుడైన ఎలాన్ మస్క్ గత యేడాది ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. అప్పటి నుంచి దానిలో అనూహ్య మార్పులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల పిట్ట స్థానంలో ఎక్స్ వచ్చి చేరిన విషయం విదితమే. ఆ గుర్తుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ సోషల్ మీడియా సంస్థ నెలవారీ యాక్టివ్ యూజర్లు భారీగా పెరిగినట్లు మస్క్ వెల్లడించారు. ఆ సంఖ్య 540 మిలియన్లకు చేరిందని చెప్పారు. దానికి సంబంధించిన గ్రాఫ్‌ను షేర్ చేశారు.



# మరోసారి అమెజాన్‌లో లేఆఫ్స్..

**వాషింగ్టన్, జులై 29:** ఆర్థిక అనిశ్చితి, జాబ్ మార్కెట్ మందగమనం, ఏఐ వినియోగం వెరసి ఉద్యోగాలకు గ్యారంటీలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే భారీగా లేఆఫ్స్ ఇచ్చిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇంకొంత మంది సిబ్బందిని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని బట్టి రిక్రూట్‌మెంట్ ఇండస్ట్రీ ప్రస్తుతం స్థితిని అర్థం చేసకోవచ్చు. అమెజాన్ తాజాగా మరోరౌండ్ లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక నివేదిక తెలిపింది. కంపెనీ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా అమెజాన్ ఫ్రెష్ స్టోర్లలో కొంత మంది సిబ్బందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. యుఎస్‌లోని ఈ దుకాణాల్లో ఆయా డిపార్ట్‌మెంట్స్ పనితీరును పర్యవేక్షించే, కొత్త ఉద్యోగుల శిక్షణకు బాధ్యత వహించే దిగువ స్థాయి 'జోన్ లీడ్' పొజిషన్‌ను పూర్తిగా తొలగించింది. 'ఇతర స్టోర్ల మాదిరిగానే మా అవస రాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తాము. సిబ్బంది సామర్థ్యాన్ని సవరించుకుంటూ, కస్టమర్స్‌కు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సమయంలో నిర్ణయాలు తీసుకుంటాము. ఇప్పుడు మా ఇన్-స్టోర్ సిబ్బంది రోజువారీ కార్యకలాపాల్లో మార్పులు చేయాలని భావిస్తున్నాము' అని అమెజాన్ ప్రతినిధి జెస్సికా మార్టిన్ తెలిపారు. ది వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం, యుఎస్‌లోని 8 రాష్ట్రాల ఫ్రెష్ స్టోర్‌లలో మొత్తం 44 ఉద్యోగాల కోత విధించింది. బాధిత ఉద్యోగులు కంపెనీలోని ఇతర పొజిషన్స్‌కు అప్లై చేసుకోవచ్చు. సంస్థ నుంచి ఎపార్టింగ్ పేమెంట్ వారికి లభిస్తుంది. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఈ యేడాది ప్రారంభంలో కొన్ని ఫ్రెష్, గో స్టోర్లను కూడా మూసివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అయితే ఈ లేఆఫ్స్ ఇండియా వరకు వచ్చే అవకాశం లేకపోలేదు. గత యేడాదిగా 27 వేల ఉద్యోగుల కోతతో అమెజాన్ చరిత్ర సృష్టించింది. 2023 ప్రారంభంలో 18వేలు, తర్వాత 9వేల మంది సిబ్బందిని తొలగించింది. మేలో ఇండియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి ఉద్వాసన పలికింది.



# ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లదే హవా!

**ముంబై, జులై 29:** భారత్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తెలిపింది. జూన్ 2023 వరకు రూ.45వేల కంటే ఎక్కువ ధర కలిగిన ఫోల్డబుల్స్ అల్ట్రా-ప్రీమియం ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు 8శాతంగా ఉండగా, ఈ సంఖ్య 2025 చివరికి 35 శాతానికి పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ఒక నివేదికలో పేర్కొంది. భారత్‌లో మొత్తం మొబైల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వాటా కేవలం ఒక శాతం మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం కొత్త కొత్త ఫోల్డబుల్ ఫోన్లు సరికొత్త ఫీచర్స్‌తో అడుగుపెడుతుండడంతో ఈ విభాగంలో కొనుగోళ్లు భారీగా పెరుగుతున్నాయి. శాంసంగ్ కంపెనీ తాజాగా జెడ్ ఫోర్డ్ 5, ఫ్లిప్ 5 వంటి ఫోల్డబుల్ ఫోన్లను భారత విపణిలోకి ప్రవేశపెట్టడంతో మార్కెట్‌ను మరింత ఉత్తేజపరుస్తుందని మార్కెట్ పరిశోధన సంస్థ అంచనా వేసింది. ముఖ్యంగా చాలా వరకు కంపెనీలు భారత వినియోగదారులకు అనుగుణంగా స్థానికంగానే స్మార్ట్‌ఫోన్లను తయార చేస్తున్నాయని నివేదిక తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14